Vol. VI

Book 3

21st March, 1984
Wednesday
1 Chaitra, 1906 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS


| | | PAGES |
|---|---|---|
| 1. | Oral Answers To Questions ... ... ... ... | 217 |
| 2. | Short Notice Questions And Answers ... ... ... | 254 |
| 3. | Business of the House ... ... ... ... ... | 263 |
| 4. | Matters Under Rule 329 | |
| | Re : Cheating of People by Hyderabad Public Welfare Chit Fund. ... ... ... | 265 |
| | Re : Social Boycot of Rajaka Families in Pydurupadu Village and State-wide Dharna by Rajaka Sangham. ... ... ... | 283 |
| | Re : Strike By The Workers of the Ajamjahi Mills, Warangal. ... ... ... | 289 |


(Contd on 3rd Cover)

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at Navayugam Power Press for M/s The Nellore Printer's Association, Nellore.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

Speaker : ... Sri T. Satyanarayana

Deputy Speaker : ... Sri A. Bheem Reddy

Panel of Chairmen : ... 1. Sri D. Narayana Swamy

2. Sri P. Vasudeva Rao

3. Sri M. M. J. Thomas Chowdary

4. Kumari K. Prasuna

5. Sri Mandali Venkata Krishna Rao

6. Sri P. Ramachandra Reddy

Secretary : ... Sri E. Sadasiva Reddy

Deputy Secretaries : ... Sri M. Viswanadham.

Sri C. Venkatesan

Assistant Secretaries : ... 1. Sri N. Pattabhi Rama Rao

2. Sri P. Satyanarayana Sastry

3. Sri P.V.K.L.N.V. Raghava Sarma

4. Sri K. V. N. Appa Rao

5. Sri V. V. Subrahmanyam

6. Sri V. V. Bhaskara Rao

Chief Reporter : ... Smt. M. V. S. Jayalakshmi.

CONTENTS — (Contd)

PAGES

5. Calling Attention Matters

Re : Indiscriminate increase in price of Cement. ... ... ... ... ... 295

Re : Irregularities in submitting Annual Returns by the Management of Andhra Pradesh Carbides Limited. ... ... 299

Re : Non-reaching of Benefits of the Subsidy given under D. R. D. A. Loans to the Real Beneficiaries. ... ... ... 310

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

---

Twenty Third Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## WEDNESDAY THE 21st MARCH, 1984

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

### SEIZING OF HUGE QUANTITY OF GHANJA FROM A LORRY NEAR VARDANNAPETA

211—

* 4320-(H)-Q.-Sarvasri Macherla Jagannadham, (Wardhannapet) B. Sammaiah, (Parkal) and S. Santosh Reddy, (Armoor) Will the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact the Police have seized 'bhang (Ghanja)' in the large quantity from the lorry which fell down near Vardannapeta because way ; Warangal district in November 1983 ; and

(b) the total quantity of ghanja seized together with its value ; the places from which and to which it was being transported ; whether the persons who are involved in transporting this bhang have been arrested ?

ఆబ్కారీశాఖ మంత్రి శ్రీ టి. జీవన్‌రెడ్డి :

(ఎ) అవునండీ.

(బి) విశాఖపట్నం నుండి బొంబాయికి 1192 కిలోల గంజాయి అక్రమంగా రవాణా అవుతూ వుండగా దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ గంజాయి విలువ 59 వేల 600 రూపాయలు.. లారీ యజమానిని అరెస్టుచేయడం జరిగింది. ఆ లారీ డ్రైవరు, క్లీనరు పరారీలో వున్నారు.

యు. ఓ. నోటు నెం. 482/ఇ2/84-2, తేది : 19-3-84.

---

*An asterisk before the name indicates confirmation by the member.

శ్రీ ఎమ్. జగన్నాథం :- గంజాయి మన రాష్ట్రంలో ఎంత తయారవుతున్నది? దానిని విదేశాలకు ఎగుమతి చేస్తే ఎంత ఆదాయం వస్తుంది ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- మన రాష్ట్రంలో గంజాయి పెంచడానికి వీలులేదు. ఎవరైనా పెంచుతుంటే దొంగతనంగా పెంచుతున్నారు. అధికారుల దృష్టికి వస్తే వెంటనే పట్టుకుంటున్నారు.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ గంజాయి దొంగ రవాణాకు సంబంధం వున్నవారి పేర్లు ఏమిటి ? అరెస్ట్ చేసిన తరువాత ఏమి చర్యలు తీసుకున్నారు ? కోర్టులో కేసు ఫయిల్ చేశారా ? ఇప్పుడు ఏ స్టేజిలో వున్నది ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- లారీ ఓనర్ పేరు సయ్యద్ కుర్షిద్ అలీ. డ్రైవర్ పేరు ఖాజాఖాన్. క్లీనర్ పేరు తెలియదు. లారి ఓనర్‌ను అరెస్ట్ చేస్తే బెయిల్ మీద వచ్చారు. లారీ పోలీసుల స్వాధీనములో వుంది.

శ్రీ బి. సమ్మయ్య :- అసలు గంజాయి పంపిన వారి పేరు ఏమిటో తెలుసుకున్నారా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- లారీలో పట్టుకున్నారు. లారీ ఓనర్‌ను అరెస్టు చేశారు. డ్రైవరు, క్లీనరు దొరకలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :- గంజాయి ఎక్కడ నుండి ట్రాన్స్‌పోర్టు అయిందో, ఎక్కడ లోడ్ చేయబడిందో తెలుసుకున్నారా ? గంజాయిని మంత్రిగారు ఎప్పుడైనా వాడారా ? అది ఎట్లా వుంటుందో చెప్పగలరా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- జ్యూట్ బండిల్స్ లోడ్ చేయడానికి చిట్టివలస నుండి బొంబాయికి ట్రాన్స్‌పోర్టు చేయటానికి విశాఖపట్టణానికి చెందిన జుగుల్‌కిషోర్ బుక్ చేశారు. మధ్యలో లారి డ్రైవర్, క్లీనర్ చేసి వుంటారని భావించడం జరిగింది. వారు దొరికిన తరువాత సరుకు ఎవరిదో తెలుసుకోటానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- లారి డ్రైవర్, క్లీనర్ దొరకకుండానే జుగుల్ కిషోర్ పేరు మంత్రిగారికి ఎలా తెలిసింది ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- లారి బుక్ చేసినప్పుడు ఫలానా వస్తువు ట్రాన్స్‌పోర్ట్ చేస్తానని జుగుల్ కిషోర్ పేర అది బుక్ చేయబడింది. డి. ఐ. జి. క్రైమ్స్ విచారించినప్పుడు తెలిసింది. ఇందులో ఏదీ దాచవలసిన అవసరం నాకు లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాత్‌నగర్) :- గంజాయి సాగు కాకూడదన్నా సాగు అవుతూనే వుంది. బొంబాయి, హైదరాబాదులలో దొరుకుతునే వుంది. మన రాష్ట్రంలో సాగవుతున్న విషయం మంత్రిగారికి తెలుసా ? ప్రతి సంవత్సరం ఎంత పట్టుకుంటున్నారు ? పెద్ద పెద్ద వ్యాపారస్థులకు దీనితో సంబంధం వున్నదన్న విషయం కూడా మంత్రిగారికి తెలుసా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఫారెస్ట్ ఏరియాస్‌లో గంజాయి పెంచే అవకాశం వుంది. విజిలెన్సు వారు ఎప్పటికప్పుడు రెయిడ్ చేసి పట్టుకోవడం జరుగుతూ వుంటుంది.

శ్రీ ఎమ్. కిషన్‌రావు (సికింద్రాబాదు) :- గంజాయిని పెంచటానికి రూల్సు అండ్ రెగ్యులేషన్సు వున్నాయా? దీనిని లాభసాటి వ్యాపారంగా చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అటువంటి ఆలోచన, అటువంటి అవకాశం లేదు.

శ్రీ ఎమ్. కృష్ణారెడ్డి (జడ్చెర్ల) :- గంజాయి విలువ 60 వేల కంటే ఎక్కువ వుంటుంది. 60 వేల రూపాయలని ఏవిధంగా లెక్క కట్టారు? లారీలలో వెళ్లే సరుకు లక్షల విలువ వుంటుంది. 60 వేల రూపాయలని ఏవిధంగా తేల్చారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- కిలో 50 నుండి 60 రూపాయల వరకూ వుంటుంది. సరుకు 1192 కిలోలు సరుకు దొరికింది కనుక ఆ ప్రకారం లెక్క కట్టారు.

## PROGRESS OF VISAKHA STEEL PLANT

212—

*944-Q -Sarvasri V. Ramabhupal Chowdry, (Kurnool) and Vasantha Nageswara Rao, (Nandigama) : Will the Chief Minister be pleased to state ;

(a) whether it is a fact that the State Government are lagging behind in providing the infrastructure for Visakha Steel Plant ; and

(b) if not, the progress made in the execution of Yeleswaram Reservoir Scheme which supplies water to Visakha Steel Plant ?

ఆర్థిక మంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు) :

(ఎ) లేదండీ.

(బి) రోజుకు అంతిమంగా అవసరమై ఉండే 73 మిలియను గ్యాలన్ల నీటిని 1985, అక్టోబర్ నాటికి సరఫరా చేయవలసిందని విశాఖ ఉక్కు కర్మాగారం అధికారులు కోరారు, ప్రస్తుతం నిర్మాణం పనులకు మాత్రమే వారికి నీరు కావలసి ఉంది. నిర్మాణం పనులకు కావలసిన నీటిని రైవాడ లింకు కాలువ పథకం నుండి సరఫరా చేయడం జరుగుతున్నది. నిర్మాణం పనులకు నీటి కొరత ఏర్పడలేదు. ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు పని చురుకుగా జరుగుతున్నది. నిధుల లభ్యతను బట్టి ఆ ఉక్కు కర్మాగారం అధికారులు కోరిన విధంగా డాము పనిని కాలువ పనిని 1985 అక్టోబరు నాటికి పూర్తి చేయడానికి వీలుగా కార్యక్రమం రూపొందించడం జరిగింది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :- మంత్రిగారు విశాఖపట్టణం స్టీల్ ప్లాంటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్ర

ప్రభుత్వం చేయనందువల్ల మేము స్టీల్ ప్లాంటు చేపట్టలేక పోతున్నామని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ క్రియేట్ చేస్తున్నది ?

రెండవ ప్రశ్న. విశాఖ స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం తగిన నిధులను కేటాయిస్తున్నదా ? ఆ స్టీల్ ప్లాంటు అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఏ విధంగా సహకరిస్తున్నదో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- అది మనందరికి కావలసిన ఉక్కు ఫ్యాక్టరీ. దాని వ్యవహారంలో మన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడానికి ఎట్టి లోపం లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. దానికి కావలసిన స్థలం కొరకు గ్రామాలను కూడా లేపివేసి వారికి వేరేచోట ప్రొవైడ్ చేసి రెండువేల పైచిలుకు ఎకరాలను ఎక్వయిర్ చేసి స్టీల్ ఫ్యాక్టరీ వారికి యివ్వడం జరిగింది. ఇంకా కొద్దిగా కావాలంటే దానికి కూడ ఎక్విజిషను ప్రొసీడింగ్స్ కొరకు స్పెషల్ ఆఫీసరును వేసి వారి చేత పూర్తి చేయిస్తున్నాము. ఈమధ్యన, కాంపెన్సేషను పే చేయలేదంటే ఆ కార్యక్రమం కూడ తీసుకోవడం జరిగింది. ఏలేరు నీరు యీ ప్రాజెక్టు ద్వారా దానికి అందించవలసి వుంటుంది. 85 చివరకు నీరు అందించమని వారు కోరారు. అయితే వాస్తవంగా ఎంత స్పీడ్‌తో ఎక్స్‌పెక్టెడ్ ప్రోగ్రాం ప్రకారముగా నడువాలో అట్లా జరగడం లేదు. ఆ స్టీలు ఫ్యాక్టరీ - అది కేంద్రమువారి వల్లనే జరుగుతుంది తప్ప వేరే కాదు. అయితే వారిని దూషించడం కాదు. కాని వారు ఎలాట్ చేసిన నిధులు చాలా తక్కువగా వున్నవి. రు. 800 కోట్లు యీ సంవత్సరము ఎలాట్ చేస్తే తప్ప పూర్తి కాదనుకున్న దానికి రు. 200 కోట్లు మాత్రం ఎలాట్ చేశారని యీ మధ్యన నేను వెళ్లినప్పుడు కలక్టరు చెప్పారు. అది పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎట్టి జాప్యం లేకుండా ఎలాంటి లోపం లేకుండా అన్ని అందించడానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ఇటీవల కేంద్ర మంత్రి వెంకటసుబ్బయ్యగారు పార్లమెంటు సభ్యులు అప్పలనాయుడుగారు ఒక ప్రకటన చేశారు; రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సక్రమంగా సమకూర్చడం లేదని. వాస్తవంగా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన నీరు కోసం వల్ల ఆలస్యం అవుతున్నదా, లేకపోతే వారు నిధులు సక్రమంగా యివ్వకపోవడం వల్ల ఆలస్యం అవుతుందా ? ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అని అనేక త్యాగాలు చేసి తెచ్చుకున్న ఆ ప్రాజక్టు ఎన్ని సంవత్సరాలలో పూర్తి అవుతుంది ? మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏమైనా ఆలస్యం వుందా ? లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నదా ? దాని మీద రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపడుతున్నదో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- దానికి 26,710 ఎకరాల 65 సెంట్లు యిప్పటికి టోటల్ ఎక్స్‌టెంట్ కావాలని కోరుకోవడం జరిగింది. 19,146 ఎకరాల 54 సెంట్లు, పట్టా ల్యాండ్సు, విలేజ్ సైట్స్ ప్రభుత్వ భూములు అన్ని కలిపి యిప్పటికి ఎక్వయిర్

చేసి యివ్వడం జరిగింది. వారికి ట్రాన్స్‌ఫరు చేయడం జరిగింది. ఇకపోతే వారు అడిగిన దానిలో 7,564 ఎకరాల 11 సెంట్లు మాత్రం వుంది, అది వారు కాంపన్సేషను పే చేసి తీసుకుంటున్నారు. కాని దాని గురించి ఎలాంటి జాప్యం మన ప్రభుత్వం నుంచి లేదు. దానికి ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు క్రింద 3.4 మిలియన్ల టన్నుల స్టీలు తయారు కావలసి వుంది. తమకు తెలుసు. మొట్టమొదట 2,250 కోట్లు ఎస్టిమేట్ వేసు కుంటే ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ 500 కోట్లు వేసుకుంటే రివైజ్డు ఎస్టిమేట్సులో ఆ స్టీలు ఫ్యాక్టరీకి 3,897 కోట్ల 28 లక్షలు అవుతుందని ఎస్టిమెట్ వేశారు. 679 కోట్ల 51 లక్షల ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కావాలి. 6 సంవత్సరాలలో పూర్తి చేయాలి. 1988 నాటికి కమీషన్ చేయించాలి. ప్లాంట్ సర్వీస్ అంతా వారు పెట్టుకున్నారు. కాని అనుకున్న స్పీడులో అది జరగడం లేదు. అనుకున్న మోతాదులో నిధులను వారు సమకూర్చలేక పోతున్నారు. నత్త నడక నడుస్తున్నదని నేను గాని ముఖ్యమంత్రిగారు గాని దానికి సంబంధించిన శాఖ మంత్రిగారు గాని అక్కడకు వెళ్లినప్పుడు ఆఫీసర్లకు చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను. నీటి వ్యవహారానికి సంబంధించి మన సైడ్ నుంచి యీ సంవత్సరము రు. పది కోట్లు ఏలేరుకు తీసి ప్రక్కన పెట్టడం జరిగింది. నీటిని సమకూర్చే కార్యక్రమములో ఎలాంటి జాప్యం చేయవద్దని ఆఫీసర్లకు చెప్పడం జరిగింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- 1988 నాటికి ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి కావాలని మంత్రిగారు అన్నారు. మూడు వేల కోట్లు రివైజ్డు ఎస్టిమేట్స్ ప్రకారం అవుతుం దన్నారు. ఈ సంవత్సరం రెండు వందల కోట్లు కేటాయించారని తెలుస్తున్నది, ఇంత నిర్లక్ష్య వైఖరి ఆంధ్రప్రదేశ్ పట్ల జరుగుతూవుంటే మన ప్రభుత్వం ఏమి చేస్తున్నది ? ఈ ప్రభుత్వం పట్ల, యీ రాష్ట్రంపట్ల, ఆరున్నర కోట్ల ప్రజలపట్ల అనేక త్యాగాలు చేసి సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీ పట్ల నిర్లక్ష్యంగా వుంటె కేటాయింపులలో జాప్యం చేస్తూ వుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వెంటనే యిది పూర్తి చేయాలని ఉత్తరాలు వ్రాసి తెలుపుతున్నది. కాని మన పార్లమెంటు సభ్యులు టేకప్ చేసి ఎక్కువ నిధులు కేటాయించాలని చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- 85 అక్టోబరు వరకు నీరు యిస్తామన్నారు. ఏలేరు ప్రాజెక్టుకు సంబంధించి ఎంత పనిలో యిప్పటివరకు ఎంత పూర్తిఅయింది? మా ఇన్ఫర్మేషన్ ప్రకారం సగం కూడా పూర్తి కాలేదు. అలాంటప్పుడు 85 అక్టోబరు వరకు నీరు యిచ్చే ప్రసక్తి లేదు. నీరు ఇవ్వకపోతే ఆ ప్రాజెక్టు ముందుకు పోయే ప్రశక్తి లేదు. మంత్రిగారు దానిగురించి చెప్పాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఏలేరు ప్రాజక్టు ముందుగా పూర్తి అయినా కూడ అక్కడ ప్రాజక్టు పూర్తి కాకపోతే ఉపయోగం ఏమిటి ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- వారు కూడా అదే అంటున్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఫస్ట్ ఫేజ్ ఆఫ్ ది టోటల్ ఎస్టిమేటెడ్ కాస్ట్ యీజ్ 107 కోట్ల 35 లక్షలు. మన ప్రభుత్వం 107 కోట్ల 35 లక్షలు ఖర్చు చేస్తే ఫస్ట్ పేజ్ అవుతుంది. మన ప్రభుత్వం జి. ఎ. యం. ఎస్. నెం. 72, ది. 21-2-83 ద్వారా 87 కోట్లకు క్లియరెన్సు యివ్వడం జరిగింది. ఇప్పటికి 30 కోట్లు ఖర్చు పెట్టారు. నీరు 85 నాటికి యివ్వాలనే దానిలో మన నుండి ఎలాంటి జాప్యం జరగదు. ఇస్తే అందుకునే శక్తి వారికి వుందా అని అడుగుతున్నాను,

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- 87 కోట్లలో యిప్పటికి 30 కోట్లు ఖర్చు పెట్టారని చెబుతున్నారు. సగం కూడా పూర్తి కాలేదు.

(సమాధానం లేదు.)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
3వ సమావేశము

## KEEPING VALUABLE MACHINERY IDLE IN GOVT. PRINTING PRESS, HYDERABAD

213—

*2579—(F)—Q.—Sarvasri N. Raghava Reddy, (Nakrikal) M. Omkar, (Narsampet) and Smt. Mallu Swarajyam (Tungathurty) Will the Chief Minister be pleased to state ;

(a) whether it is a fact that valuable machinery worth lakhs of rupees imported from West Germany is lying idle at Government Printing Press in Hyderabad :

(b) if so, the reasons therefor : and

(c) the steps taken by the Government to put it to use ?

శ్రీ ఎన్. భాస్కరరావు :-

(ఎ. బి. సి.) పశ్చిమ జర్మని నుండి యంత్రాలేవీ కొనుగోలు చేయలేదు. కాని హైదరాబాదు, ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయం నిమిత్తం జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ నుండి రెండు యంత్రాలు కొనుగోలు చేయడమైనది. యాంత్రిక పరమైన ఇబ్బందుల మూలంగా ఈ రెండు యంత్రాలలో ఒకటి దాదాపు ఆరున్నర నెలలు అంటే 16-3-1981 నుండి 30-9-1981 వరకు పని చేయలేదు. సంస్థ మెకానిక్ అవసరమైన మరమ్మత్తులు చేసిన తరువాత 1981, అక్టోబర్ నుండి అది చక్కగా పనిచేస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, యిది ఎప్పుడో వేసిన ప్రశ్న. ఇది గాకుండా యింకా యితర మిషనరీ కూడా వుంది.

శ్రీ ఎన్. భాస్కరరావు:- ఇదేమైన పశ్చిమ జర్మనీ నుండి కొన్నారేమోనని వేశారనుకుంటాను. తూర్పు జర్మనీ నుండి అంటే కమ్యూనిస్టు దేశము నుండియే కొనడం జరిగిందని రాఘవరెడ్డిగారికి చెబుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- పశ్చిమ జర్మనీ గాని తూర్పు జర్మనీ గాని ఏ దేశము నుండి కొన్నప్పటికీ అది వృధాగా పడి వున్నదనే దాని మీద ప్రశ్న వేయడం జరిగింది. ఎక్కడ నుంచి కొన్నప్పటికి డబ్బు మాత్రము మనదే కదా. అది మరచిపోవద్దు ఇంకా కొంత మెషనరీ కూడ ఐడిల్‌గా పడి వున్నది. అట్లా ఎందుకు జరుగుతున్నది ? దానికి బాధ్యులు ఎవరు ? మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇందులో అటువంటిదేమీ లేదు. 6 మాసాలు ఆపడం జరిగింది. దీనికి టెక్నికల్‌గా లోపం వచ్చి....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అది ఒకటే కాకుండా యింకా కొన్ని మెషినరీస్ అట్లా పడి ఉన్నాయి.

SRI N. BHASKARA RAO : That is a general question. Unless a specific question is asked, I will not be in a position to answer the question.

శ్రీ ఎం. జగన్నాథం (వర్ధన్నపేట) :- ఇప్పుడు మన ప్రభుత్వానికి ముద్రణ అవసరాలను తీర్చే ముద్రణాలయంగా ఉన్నదా ? ఇక్కడ మన ప్రభుత్వానికి ముద్రించవలసిన ముద్రణలు యితర రాష్ట్రాల నుంచి కూడా ముద్రణ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రయివేటు కంట్రాక్టర్ల దగ్గర కూడా ముద్రణ అవుతున్నట్లు తెలుస్తున్నది. అందువల్లనే గతములో యీ ముద్రాణాలయాన్ని పూర్తి చేయాలని అనుకున్నాము. దీనిని గురించి చెప్పండి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఒక టెక్ట్స్ బుక్స్ తప్ప మిగిలినవి అన్ని మోస్ట్ ఆఫ్ ది వర్క్ వీరే చేస్తున్నారు. ఆ టెక్ట్స్ బుక్స్ వీరే చేసేటట్లుగా కొన్ని కార్యక్రమాలు చేయవలసి వుంది. ఇప్పుడు 4 సెంటర్స్‌లో మనకు ముద్రాణాలయాలు ఉన్నాయని చెప్పినారు. రీసెంట్‌గా విజయవాడలో కొత్తది పెట్టడం జరిగింది. కనుక ఆ లోపభూయిష్టం లేకుండా పూర్తి చేయాలని ఆఫీసర్స్ ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా అదే లక్ష్యంతో ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ వి. నాగేశ్వరరావు (పిఠాపురం) :- ఇప్పుడు విజయవాడలో ప్రాంతీయ ముద్రణాలయాన్ని ప్రారంభించిన మాట వాస్తవమా ? అయితే అక్కడ కావలసిన సాంకేతికపరమైన మెషనరీ యిక్కడ యేదైతే యెక్కువగా ఉందో దీనిని అక్కడకు తరలించి దీనికి కావలసిన సామాగ్రిని సమకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇది వేరే ప్రశ్న. అయినా రీసెంట్‌గా దీనిని అక్కడకు తరలించినాము. మరల అవసరం లేదు. అక్కడ అవసరం ఉంటే వాడుతాము. తప్పు లేదు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :- ఈ ముద్రణాలయాలలో ముద్రణ తెలుగులో చేస్తున్నారా? ఇంగ్లీషులో చేస్తున్నారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- మన రాష్ట్రంలో యెన్ని భాషలు ఉంటే అన్ని భాషలలో చేస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మన రాష్ట్రంలో ఉన్న ప్రధాన భాష యేది ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ప్రధాన భాష ఎ. లో వస్తుంది. రెండవ భాష బి. లో వస్తుంది. మూడవ భాష సి.లో వస్తుంది. ఏది కావాలంటే అది చేస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మన ప్రధాన భాష తెలుగు అనేది తెలుసు కదా కనుక తెలుగుకు ప్రాధాన్యం యిస్తున్నారా అని సభ్యులు అంటున్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు : ఈ సంవత్సరం 5000 టైప్ మెషిన్స్‌కు ఆర్డర్స్ యివ్వడం జరిగింది. ఎంతో డబ్బు యిచ్చినారు. ప్రింటింగు విషయం ప్రింటింగు డిమాండ్స్ చర్చకు వచ్చినప్పుడు అడిగితే మనవి చేస్తాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం : తెలుగులో ఉన్న వాటిని యెక్కువగా ముద్రించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా ? లేదా ?

శ్రీ ఎన్. భాస్కరరావు : తెలుగుకు ప్రాధాన్యం యివ్వడం జరుగుతుంది.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) : మన రాష్ట్రంలో తెలుగు ముద్రణాలయాలు యెన్ని ఉన్నాయి ?

శ్రీ ఎన్. భాస్కరరావు : మనకు ప్రింటింగు డిమాండు చర్చకు వచ్చినప్పుడు చెబుతాను.

## CLOSING DOWN THERMAL POWER STATION AT RAMAGUNDAM AND POWER STATION AT MINT COMPOUND, HYDERABAD.

214—

*4185—Q.—Sri N. Indrasena Reddy, (Malakpet) : Will the Minister for Finance and Power be pleased to state ;

(a) Whether there is any proposal to close down the Thermal Power Station at Ramagundam and Power Station at Mint Compound, Hyderabad;

(b) if so, the reasons therefor;

(c) whether the staff and officers working in the above two power statons will be absorbed somewhere; and

(d) if not, the alternative steps taken by the Government to provide jobs to them ?

(ఎ) అవునండీ.

(బి) రామగుండంలోని 'ఏ' స్టేషను, హైదరాబాదు మింట్ కాంపౌండ్‌లోని హుస్సేన్‌సాగర్ పవర్ స్టేషను అతిపురాతనమైన పవర్‌హౌసులు. వాటి లోని యంత్రాలు పాతబడి పోయినందువల్ల విద్యుదుత్పాదన సవ్యంగా గాను, లాభదాయకంగాను జరగడం లేదు.

(సి) అవునండీ.

(డి) (సి) ఖండానికి ఇచ్చిన సమాధానం దృష్ట్యా యీ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఈ రామగుండం ఏ. స్టేషను, అట్లాగే మింట్ కాంపౌండులోని పవర్ స్టేషను యీ రెండూ కూడ పాతవి అని, లాభదాయకంగా లేవని వీటిని మూసివేస్తున్నామన్నారు. మరల ప్రభుత్వం యేమి స్టేట్‌మెంటు యిస్తారంటే యిది అవసరం ఉంది కాబట్టి యివి బాగా నడుస్తున్నాయి. చాలా మంచి విద్యుత్ ఇస్తుందని ఆ మూసివేసినవి మరల తెరచిన తర్వాత యీ స్టేట్‌మెంటు యిచ్చినారు. ఈ రెండు స్టేట్‌మెంట్స్ కాంట్రాడిక్టరీ/కాంట్రవర్షియల్‌గా లేవా? అవి పాత మెషీన్స్ అయితే వాటిని మార్చి క్రొత్త మెషీన్స్ పెట్టుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. కానీ ఒక ప్రక్క లోఓల్టేజ్ అంటూ యింకొక ప్రక్క మూసివేయడం, లాభదాయకం కాదనడంలో అర్థం లేదు కనుక వీటిని మాడిఫై చేసి కొత్త యూనిట్స్‌గా చేసి అక్కడున్నటువంటి సిబ్బందిని నిరుద్యోగులుగా చేయకుండా యీ లోఓల్టేజ్ సమస్యను సాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎప్పుడు చేస్తారు?

శ్రీ ఎన్. భాస్కరరావు : ప్రభుత్వంనుంచి యెటువంటి కాంట్రవర్షియల్ స్టేట్‌మెంటు లేదు. ఈ హైదరాబాదు పట్టణానికి యీ హుస్సేన్‌సాగర్ - ది సెంటర్‌లో ఉంది దీని వల్ల కొంత పొల్యూషను ఉండడానికి అవకాశం ఉంది. పైగా నిపుణులు యేమంటున్నారంటే సెంటర్‌లో యిటువంటిది ఉండకూడదని నివేదికలు కూడా ఉన్నాయి. దీనిని 29-2-1984 నుంచి మూసివేయాలని ఒక నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమే. దీనిలో వర్కర్స్ 133 మంది పనిచేస్తున్నారు. వీరి ఉద్యోగాలు తీసివేయడం జరగదు. సాధ్యమైనంతవరకు యిక్కడనే అబ్జార్బ్ చేస్తారు. తప్ప మరొకటి కాదు. వారు నన్ను అప్రోచ్ అయినారు. అయితే యీనాడు దీనిలో ఒక మెగావాట్ ఎలక్ట్రిసిటీ వస్తోంది. దీనిని పన్నెండున్నర మెగావాట్స్‌కు డిజైన్ చేసినారు. ఇది 1923లో నైజాం నవాబ్ డిజైన్ చేసినారు. ఇది అతి పురాతనమైనది. దీనిని పెట్టుకోవడంవల్ల మెయిన్‌టెనెన్స్ ఖర్చులు, బాధ తప్ప మరొకటి లేదని అంటున్నారు. వారు యిచ్చిన నివేదికను ఆధారం చేసుకొని దీనిని తీసివేయాలంటున్నారు. కాని ఊరికే యేదో ఆషామాషీగా తీసివేయాలని కాదని మనవిచేస్తున్నాను. అట్లాగే రామగుండం ఎ. స్టేషను 1957లో పెట్టినారు. దీని డిజైన్ పెట్టినా కూడా యీ నాడు ఒక మెగావాట్ మాత్రమే టెంపరరీగా ఉత్పాదన చేస్తున్నారు. ఇది యెంతో బొగ్గు తింటున్నదని చెప్పినారు. ఇది కూడా ఉంచుకోవడం మంచిది కాదని

చెప్పినారు. పైగా రామగుండం లో మనకు ఎన్. టి. పి. సి వారిది యింకొక థర్మల్ స్టేషను ఉంది. దానికి దీనికి యిది మంచిది కాదని చెప్పిన కారణంగా ఆ నివేదికను ఆధారం చేసుకొని, వాటిని ఆపితే మంచిదని చెప్పినారు. కాని టెంపరరీగా only for a few days, they are running.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : దీనిని మాడిఫై చేయడానికి ప్రతిపాదన ఉందా? అయితే యిది ఎప్పటివరకు సాధ్యం అవుతుంది? ఇది సిటీలో ఉంది కాబట్టి ఎయిర్ పొల్యూషన్ అని అన్నారు. ఢిల్లీ, బొంబాయిలో చూస్తే అక్కడ కూడా సిటీలో థర్మల్ పవర్ స్టేషన్స్ ఉన్నాయి. అవి మనకంటే పెద్ద సిటీస్ అయినపుడు అక్కడ పొల్యూషను రావడం లేదా? ఎన్. టి. పి. సి. వచ్చిన తర్వాత అది యిది ప్రాబ్లమ్ అని అన్నారు. అది ఇది ప్రాబ్లెమ్ అయితే మన యూనిట్స్ నడుపకూడదని వారేమైనా రెస్ట్రిక్షన్స్ పెట్టినారా :

శ్రీ ఎన్. భాస్కరరావు :- సిటీ సెంటర్‌లో యిటువంటివి పెట్టకూడదు; ఎయిర్ పొల్యూషను వస్తుందని గౌరవ సభ్యులకు చెప్పినాను. ఇది 3, 4 ప్రధానమైన కారణాలవల్ల వాటిని తీసివేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అట్లాగే ఎన్, టి. పి. సి. యెందుకని అన్నారంటే ఎన్. టి. పి. సి. చాలా హెవీగా కొన్ని వేల టన్నులు బొగ్గు తీసుకొనే కర్మాగారం అక్కడ స్థాపించినారు. అట్లాగే కొన్ని వందల మెగావాట్స్ మనకు అక్కడ ఉత్పత్తి అవుతుంది. దీనిలో నుంచి మన రాష్ట్రం భాగం వస్తుంది. ఈ 5, 6 మెగావాట్స్ ప్రొడ్యూస్ చేసే దీనికి యింత సిబ్బందికి యింత డబ్బు ఖర్చు పెట్టడంకన్నా, దీనికి ఎకానమికల్‌గా వర్కౌట్ చేయాలి కదా? ఆ కారణంగా యిది చేస్తున్నారు. ఈ రెండింటిని మోడర్నైజేషన్ చేసే సమస్య లేదు.

శ్రీ ఎం. కిషన్‌రావు :- అధ్యక్షా, ప్రత్యేకంగా యీ హుసేన్‌సాగర్ పవర్ హవుస్ యేదైతే వుందో దీనిని గురించి గౌరవనీయులైన మంత్రిగారికి, నేను ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంటుగా ఒక డి. ఓ. లెటరు వ్రాయడం జరిగింది. దీనిని రివైజ్ చేయడం, క్లోజ్ చేసిన తరువాత మరల ఓపెన్ చేయడం కొద్ది రోజులకే జరిగిందని చెప్పడం జరిగింది. ఇది చాలా పురాతనమైంది. ఒక చక్కని మెషనరీతో వుండడం వాస్తవమేనా? నేను విజిట్ చేయడం జరిగింది. నేను విజిట్ చేసిన తర్వాత అక్కడున్నటువంటి నిపుణులందరితో మాట్లాడిన తర్వాత దీనికి కనీసం రూ. 10 లక్షలు ఖర్చు పెడితే 10 మెగావాట్స్ ఎలక్ట్రిసిటీ ప్రొడ్యూస్ అవుతుందనే విషయాన్ని వారు చెప్పారు. ఈనాడు మంజీరా నుంచి వాటర్ సికింద్రాబాద్‌కు రావాలంటే యీ 10 మెగావాట్స్ వుంటే, యీ లోఓల్టేజ్, మంచినీరు సక్రమంగా పరిష్కారం అవుతుందనేది వాస్తవమా? యీ సమస్యను మీరు దృష్టిలో పెట్టుకొని కొంతవరకు నష్టమైనా కాని లోఓల్టేజ్ లేకుండా సక్రమంగా ఆ మెషీన్ వాడుకుంటూ 10 లక్షలు పెట్టినట్లయితే 10 మెగావాట్స్ కరెంటు ప్రొడ్యూస్ అయ్యే అవకాశం వుంది. కనుక దానిమీద దర్యాప్తు జరిపి దీనిని పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇన్ అండ్ ఏరౌండు యీనాడు హైదరాబాదుకు 400 మెగావాట్స్ పవర్ ఖర్చు అవుతున్నది. 400 మెగావాట్స్ పవర్ వాడుతున్నా దన్న మాట. నేను తాత్పర్యంగా మాట్లాడడం కాదు. కాని దీనికి మెయిన్‌టెనెన్స్‌కి అయ్యే ఖర్చులో 10 వ వంతు కూడా రాదని వారు నాకు చెప్పడం జరిగింది. నిపుణులు యిచ్చిన నివేదిక ప్రకారం దీనికి నిర్ణయం యిప్పుడు కాదు, క్రిందటి ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్నది. ఇప్పుడు అమలు జరపడం జరుగుతోంది. అయితే గౌరవ సభ్యులు కిషన్‌రావుగారు చెప్పినదానిలో యేదైనా వాస్తవం వుందేమో తెలుసుకోవడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- నిర్ణయించిన దానికన్నా ఉత్పత్తి తక్కువ అవుతున్నది కనుక రామగుండం కాని, యిది కాని, తీసివేసినామని అన్నారు. అదే కనుక నిజం అయితే కొత్తగూడెం బి. స్టేషను కూడా 110 మెగావాట్స్ నిర్ణయించగా, ఇది యెప్పుడూ 60, 70 మెగావాట్స్ మించడం లేదు కనుక యిది కూడా తీసివేస్తారా ? ఒట్లాగే ఆ రామగుండం తీసివేయడానికి కారణం ఏమిటి ? ఆ రామగుండంను కొంత మోడర్నైజ్ చేస్తే ఎక్కువ ఉత్పత్తి రావడానికి వీలుందికదా ? దీనిని మొన్న అప్పచేసి మరల ఓపెన్ చేయవలసి వచ్చిందని అంటే దీని వైఫల్యం కనపడుతున్నది. అందువల్ల దీనిని దృష్టిలో పెట్టుకొని వీటిని మోడర్నైజేషన్ చేసే దానికి వీలున్నదేమో ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- తక్కువ స్థాయి ఒకటే కారణమని కాదు. మెషినరీ పాతది అయినందున, మెన్‌యిటెయిన్ చేయడం కష్టమయింది. అయినా వారు చెప్పినటువంటి విషయాలు కూడా తప్పకుండా, పునరాలోచన చేయమని చెప్పి, విషయం తెలుసుకొంటాను. 9 00 a m.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :- ఇది చాలా విచిత్రంగా వుంది. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ పోయింది. హైదరాబాదులో వున్న మింట్ థర్మల్ పవర్ స్టేషన్ కూడా పోయింది. లోటల్టేజి ప్రాబ్లెం దిన దిన గండంగా వుంది. ఈ స్టేషన్లను మాడిఫయి చేసే ఆలోచన లేదని అన్నారు. అయితే తెలంగాణా కోసము ఏమి ఆలోచిస్తున్నారు పవర్ విషయంలో ? రామగుండం పవర్ స్టేషన్ విషయంలో యిదివరకటి తీర్మానాన్ని రివైజ్ చేసే ఆలోచన వుందా ? ఆలోచన లేదని అంటే పూర్తిగా తీసివేసినట్లే అవుతుంది. ఎన్. టి. పి. సి. అన్నారు. అది మొత్తము సౌత్ ఇండియాకు వర్తిస్తుంది గాని తెలంగాణాకు మాత్రము ఏమి కాదు. మింట్ థర్మల్ పవర్ స్టేషన్ విషయంలో మోడిఫయి చేయటానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- గౌరవ సభ్యులు ఆ ప్రాంతమని, యీ ప్రాంతమని అనేదానికన్నా, 'ఆంధ్రప్రదేశ్‌లో యీ ప్రాంతమని అని చెబితే బాగుంటుంది. దీనికి ఎకానమిక్స్ వర్కవుట్ చేసే పనితప్ప, యీ ప్రాంతంలో లేకుండా చేస్తున్నారే

లోఓల్టేజి ప్రాబ్లం వస్తున్నదని అంటున్నారు. లో ఓల్టేజి గురించి ప్రభుత్వము కూడా ఆలోచిస్తున్నది. ఈ లోఓల్టేజికి కారణం శ్రీశైలంలో ఒక యూనిట్ ఆగిపోవడం, నాగార్జునసాగర్ నీటి మట్టం ఎక్కువగా పెట్టి, టెయిలెండ్ వారికి నీరు యివ్వాలని నిర్ణయించి, టెయిలెండ్ కమిటీని ఏర్పాటుచేసి, ఆ కమిటి నిర్ణయాలు అమలు చేయడం జరిగింది. లో ఓల్టేజికి యిది కూడా ఒకటి కారణం అయింది. దీనివల్ల ఒక మెగా వాట్, 5 మెగావాట్స్‌తో లో ఓల్టేజి అవడం కారణం కాదని మనవి చేస్తున్నాను. ఎలెక్ట్రిసిటీ యీ ప్రాంతములోనే ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నది. ఈ ప్రాంతము ఆ ప్రాంతమని అనకుండా వుంటే మంచిదని సవినయంగా మనవి చేస్తున్నాను.

## FORMATION OF SECOND R & B DIVISION IN ANANTAPUR DISTRICT

215—

* 2614 - (J)-Q.- Sarvasri G. Nagi Reddy (Dharmavaram), T. C. Mareppa (Kalyanadurg), V. Kesanna (Gorantla), and K. Ramachandra Reddy (Nallamada) Will the Minister for Works be pleased to state :

(a) whether it is a fact that there is only one R & B Division for Anantapur district-works costing of about Rs. 2 crores 20 lakhs annually;

(b) whether it is also a fact that the work load is heavy and that the existing division could not cope up with the work and utilise the funds allotted resulting in the laps of funds with the result that the development in the district is retarded; and

(c) whether the Government will form a second division ?

నిర్మాణాల శాఖమంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి) :-

(ఎ) అనంతపురం జిల్లాలో ఒకే ఒక ఆర్ అండ్ బి డివిజను వున్న మాట నిజమే. 1983-84 సంవత్సరానికి ఆ డివిజనుకు రూ. 254.46 లక్షలు ఖర్చు అయ్యే పనులను అప్పగించడం జరిగింది.

(బి) ఈ డివిజనులో పనిభారం ఎక్కువగా వున్నమాట, ప్రభుత్వం నిధులను స్తంభింప చేయటం వల్ల 1982-83 సంవత్సరానికి కేటాయించిన నిధులు ఖర్చు కాకుండా మిగిలి పోయిన మాట కూడ నిజమే.

(సి) రెండవ డివిజను ఏర్పాటు చేయవలసిందని కోరుతూ రోడ్లు, పరిపాలన చీఫ్ ఇంజనీరు ఒక ప్రతిపాదనను పంపించారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాల క్లిష్టంగా వుండటం వల్ల ఆ ప్రతిపాదనను ఆపి వుంచడం జరిగింది.

శ్రీ వి. నారాయణ మూర్తి (ఆలమూరు) :- రాయలసీమ జిల్లాలో అనంతపురం జిల్లా కాకుండా, మిగిలిన కర్నూలు, విస్తీర్ణంలో అనంతపురం కన్నా చిన్నదైనా, కర్నూలు కడపలో రెండు డివిజన్లు, చిత్తూరులో 3 డివిజన్లు వున్నమాట వాస్తవమేనా? అనంతపురం జిల్లాలో అదనపు డివిజన్ వేయటానికి నిధులు తక్కువగా వున్నాయా? అనంతపురం జిల్లాలో మిగతా రాయలసీమ జిల్లాలకంటే పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుందన్నమాట వాస్తవమా? అయితే దాన్ని యింప్రూవ్ చేయటానికి ఏమి స్టెప్స్ తీసుకొంటున్నారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అనంతపురంలో రెండు డివిజన్లు పెట్టడం అవసరమని నాకు స్పష్టంగా అర్థమవుతున్నది. అయితే కొత్త పోస్టులకు బ్యాన్ వుంది. 81 లో అపుడున్న ప్రభుత్వము ప్రపోజల్‌ను రెజెక్ట్ చేసింది. మరల రీకన్సిడర్ చేయమని సి. ఇ. అన్నారు. 82 లో బ్యాన్ ఆర్డరు వుంది. దాన్ని లిఫ్ట్ చేసిన తరువాత, యీ రెండు డివిజన్లకు ప్రయత్నము చేస్తాము. అక్కడ చాలా అవసరంగా వుంది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (పెనుగొండ) :- అనంతపురం జిల్లాలో రెండు డివిజన్లు అవసరమని అంటున్నారు. ఇచ్చిన ఫండ్సు ఖర్చు కాలేదని అంటున్నారు. డివిజన్స్ ఓపెన్ చేయడంలో బ్యాన్ వల్ల యిబ్బందిగా వుందని అన్నారు. ఒక డివిజన్ ఓపెన్ చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది? వున్న నిధులు వేస్ట్ కాకుండా యీ ప్రాంతంలో వెంటనే 2వ డివిజన్ ఓపెన్ చేయడానికి ప్రభుత్వము సత్వర చర్యలు తీసుకొంటుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- నేను అంగీకరిస్తున్నాను. రెండు డివిజన్లు అవసరము. 81 లో ఒకసారి ప్రపోజల్ రెజెక్ట్ చేశారు. 82 నవంబరులో పోస్టులకు బ్యాన్ పెట్టారు. అది లిఫ్ట్ కాగానే, రెండు డివిజన్లు యివ్వడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఒకవైపు కేటాయించిన డబ్బు ఖర్చు కాలేదని అంగీకరిస్తున్నారు. రెండవవైపు బ్యాన్ వుందని అంటున్నారు. బ్యాన్ వున్నపుడు మిగతా చోట్లనుండి స్టాఫును లిఫ్ట్ చేసి, కేటాయించిన డబ్బును ఖర్చు చేయటానికి ఎందుకు చర్యలు తీసుకోకూడదు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- 82-83 లో రు. 2.83 లక్షలు యిస్తే రు. 1.67 లక్షలు ఖర్చు అయింది. దీనికి కారణం అపుడు ఫ్రీజ్ చేశారు. అందువల్ల ఖర్చు తక్కువ అయింది.

శ్రీ పి. రంగనాయకులు (హిందుపూర్) :- మంత్రివర్యులు ఆర్. అండ్ బి. రెండు డివిజన్స్ అనంతపురంలో ఓపెన్ చేయాలని వుంది, కాని బ్యాన్ వుందని అన్నారు. బ్యాన్ లిఫ్ట్ చేయటానికి ఎపుడు ప్రయత్నం చేస్తారు? ఎంత లోపల పూర్తి అయ్యేటట్లు చేస్తారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- బ్యాన్ లిస్ట్ చేయటానికి ప్రయత్నిస్తున్నాము. రెండవ డివిజన్‌కు ప్రయత్నిస్తాము.

## SUPPLY OF WATER TO TAIL-END LANDS OF NANDIGAMA AND JAGGAIAHPET TALUKS

216—

*1157—Q— Sri Vasanta Nageswara Rao :- Will the Minister for Works be pleased to state :

(a) the steps taken by the Government to supply water to the tail-end lands of Nandigama and Jaggaiahpet taluks under the left cannal of Nagarjunasagar; and

(b) by what time the work will be completed?

(ఎ) (బి) శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- పిల్ల కాలువలలో నీరు కారిపోవడం, ఎగువ భూములలో రైతులు తమకు కావలసిన దానికంటే ఎక్కువ పరిమాణంలో నీరు ఉపయోగించుకోవడం, ఆయకట్టులో చేర్చని భూములను సాగుచేయడంవల్ల కాలువ చిట్టచివరి భూములకు అవసరమయినంత నీరు అందడంలేదు. కాలువలలో నీరు కారిపోకుండా సక్రమంగా ప్రవహించేట్లు చేయడం ద్వారా ఆయకట్టు చిట్టచివరి భూములకు నీరు సరఫరా చేయడంకోసం అవసరమైన చర్యలన్నీ తీసుకోవడం జరుగుతున్నది. నీరుకారిపోకుండా నివారించేందుకు వీలుగా కాలువ అంచులకు సిమెంటు లైనింగు పనులు చేయడం జరుగుతున్నది. రెవిన్యూ, నీటిపారుదల, పోలీసు సిబ్బంది బృందాల ద్వారా నిరంతర నిఘా ఉంచడం మూలంగా ఎగువ ప్రాంతాలలో అనుమతి లేకుండా చేసే నీటిపారుదలను అరికట్టడానికి చర్యలు కూడా తీసుకోవడం జరుగుతున్నది. నాగార్జునసాగరు ప్రాజెక్టు కాలువ క్రింది చిట్టచివరి ప్రాంతాల రైతుల సమస్యలను పరిశీలించడానికి శ్రీ కె. పి. శ్రీనివాసరావు ఆధిపత్యంలో ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆ సంఘం తన నివేదిక సమర్పించింది. నిధుల లభ్యతను బట్టి దశలవారీ కార్యక్రమం క్రింద చిట్టచివరి భూములప్రయోజనం కోసం కాలువలలోని నీటిని వినియోగించుకోవడానికి మళ్లింపు పనులు, అనుబంధ పథకాలు చేపట్టడనికి కమిటీ సిఫారసులలో అధిక భాగం సిఫారసులను ప్రభుత్వం అంగీకరించింది. చిట్టచివరి భూములకు నీటిసరఫరాను మెరుగుపరచడం కోసం అవసరమైన తదుపరి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ వి. నాగేశ్వరరావు :- వారు ఒకటి ఒప్పుకున్నారు చివరి భూముల వారికి లెఫ్ట్ కెనాల్ నీరు అందడం లేదని, సంతోషమే. నందిగామా, జగ్గయ్యపేట తాలూకాలకు కావలసిన నాగార్జునసాగర్ నీరు మాదారం ట్యాంకుకి వస్తుందని. బంగారు పంటలు పండుతాయని ఆశించారు రైతులు. మాదారం టాంక్‌నకు ఎంత నీరు విడుదల చేస్తున్నారు? ఎపుడు విడుదల చేస్తారు? కావలసిన నీరు విడుదల చేయకపోవడానికి కారణం నీరు చాలకనా? కాలువ కట్టలు తెగిపోతే మరమ్మతు చేసే పరిస్థితి లేదు. గూడెం మాదారం దగ్గర కావలసిన నీరు రాకపోవడానికి కారణం ఏమి ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అప్పర్ రీచెస్‌లో అనాథరైజుడు ఆయకట్టు వుండడంవల్ల, ఐ. డి. క్రాప్‌కు బదులు వెట్ వేయడంవల్ల, సీపేజి వల్ల, లాసెస్ వుండడంవల్ల, టెయిలెండ్ ఆయకట్టు లాస్ అవుతున్నది. అందువల్లనే టెయిలెండ్ కమిటీని వేయడం, వారు రిపోర్టు యివ్వడం జరిగింది. ఆ రిపోర్టులో వున్న సూచనలను దాదాపు ఆమోదించడం జరిగింది. చెరువు మాదారం ట్యాంకు గాను సి. ఇ. రూ. 22.20 లక్షలకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. అది ప్రస్తుతం పరిశీలనలో వుంది, చెరువు మాదారం ట్యాంక్ విషయంగా పరిశీలన జరుగుచున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ఈ అప్ లాండ్ ఏరియాస్‌కు వాటర్ ఎంత రావాలో అంతా రిలీజ్ చేస్తున్నారా ? వాటర్ రావడానికి వీలుగా తగినన్ని తూములు, రివైర్ స్కీములు మొదలైనవి ప్రభుత్వం ఏర్పాటు చేసారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఎంత వాటర్ విడుదల అయినది ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అసలు అప్ లాండ్ ఏరియాస్‌కు వాటర్ రావలసింది ఎంత అనేదే ప్రశ్న.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అప్పర్ రీచస్‌లో అన్ ఆథరైజ్డ్ ఆయకట్టుకు నీరు ఎక్కడం వల్ల యీ లోకలైజేషన్ లాండ్సుకు నీరు అందడం ఆలస్యం అవుతోందని మంత్రిగారు అన్నారు. అసలు నీరు ఎక్కే భూములను లోకలైజ్ చేయలేదు. నీరు ఎక్కని భూములకు లోకలైజేషన్ క్రింద తీసుకున్నారు. అందువల్ల అసలు లోకలైజేషన్ చేసే విధానంలోనే తప్పు వుంది కనుక మరల రీలోకలైజేషన్ చేయిస్తారా ? రెండవది, అప్పర్ రీచెస్‌లో కూడా టైల్ ఎండ్ భాగాలు ఎండిపోతున్నాయి. ఎందుకంటే మీరు చేసే క్యూ సిస్టమ్ ప్రకారం ఒక్క క్యూసెక్ నీరు 60 ఎకరాలకు అంటున్నారు. కాని అక్కడ సాయిల్ లాండు కావడంవల్ల ఎడమ కాల్వ ఎగువ భాగానికి నీరు సరిపోవడం లేదు. ఈ రెండింటినీ సరిదిద్దే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- టైలెండ్ కమిటీ రిపోర్టు ఆధారం చేసుకొని యిది జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఆ టైలెండ్ కమిటీ రిపోర్టు ఏమిటి ? వారు ఏ పాయింట్లు సూచించారు ? ఇపుడు నేను చెప్పిన విషయాలు సవరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- రెండు మూడు పాయింట్లు వారు చెప్పారు. ఒక డ్రయినేజ్ వాటర్ కూడా యూజ్ చేయాలని, రెండవది సప్లిమెంటేషన్ స్కీమ్ బైఫిలింగ్ అప్‌టాంక్సు. తరువాత లోకలైజ్డ్ అన్ డెవలప్ ఆయకట్టు వుంటే మిగిలిన పరిస్థితులు చూపి అయినా వాటికి నీరు యివ్వాలని సూచనలు చేసారు. ఆ సూచనలు దాదాపు ఆమోదించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- బెయిర్లెండ్ కమిటీ రిపోర్టులో యీ రీలోకలైజేషన్ చేయాలనేది వుందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఆ కమిటీ రిపోర్టులో యీ రీలోకలైజేషన్ గురించి వుందో లేదో నాకు జ్ఞాపకం లేదు. ఇపుడు 32 స్కీములు లెఫ్ట్ కెనాల్ క్రింద ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఇవన్నీ కూడా టైలెండ్ వారికి ఉపయోగపడే స్కీములు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ఇది అసలు ప్రకాశం, నందిగామ ఏరియాలకు సంబంధించిన క్వశ్చన్. ఆయకట్టు ఎంత అయితే లిమిట్ చేశారో వాటికి నీరు అందించని మాట వాస్తవము అన్నారు. ఆ ప్రాంతాలకు ఎంత నీరు రావలసి వుంది ? తరువాత చెరువు మాధవరం టాంకు దగ్గర సాంకేతికపరమైన లోపాలు వున్నాయి. అది గ్రహించారా ? వాటిని సరిచేసి మాకు రావలసిన నీరు యిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- చెరువు మాధవరం టాంకు రు. 22 లక్షల 20 వేల రూపాయలు ఎస్టిమేటు వేసి ఛీఫ్ ఇంజనీరు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. దానిని పరిశీలించవలసి వుంది. ఆ పని అయిన తరువాత కొంతవరకు టైలెండు వారికి నీరు యివ్వడానికి వీలు వుంటుంది.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం (గుంటూరు-2) :- ఈ టైలెండు ప్రోబ్లెమ్ ఎట్లాగు వచ్చిందంటే కాలువలో నీరు లభ్యం అయ్యేది చూస్తే అసలు ఎస్టిమేటుకు మించి అధికంగా యీ కాలువలు త్రవ్వడం జరిగింది. ఉన్న కాలువలు మరమ్మత్తులు లేనందువల్ల కెపాసిటీ ప్రకారంగా వాటర్ పంపించలేక పోతున్నారు. ఉదాహరణకు గుంటూరు మేజర్, వంకాయలపాడు కెనాల్‌లో 400 కెపాసిటీ వుంటే అందులో 200 క్యూసిక్‌ల కెపాసిటీ నీరు వదిలితేనే బ్రీచ్ అవడం జరుగుతున్నది. అందువల్ల ఎస్టిమేట్లు తప్పువేసి నీరు వదలుతున్నందువల్ల కాలువలు కెపాసిటీని భరించలేకపోతున్నాయి. ఈ విషయంలో మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ప్రాజెక్టు కాలువలు మొదలు పెట్టినపుడు ఎక్కడివరకూ పూర్తి అవుతూ వచ్చాయో అక్కడ వెట్ కల్టివేషన్ ఎంకరేజ్ చేస్తూ వచ్చారు. ఒకసారి వెట్ చేసినవారు డ్రయి కల్టివేషన్‌కు కన్‌వర్టు చేయమంటే వారు ఉత్సాహం చూపడంలేదు. అందువల్ల టైలెండ్ ఏరియాలు దీనివల్లకూడా సఫర్ అవుతున్న విషయం యదార్థము. తరువాత కాలువలలో నీరు స్వీపేజ్ లాసెస్ ఉన్నాయి. ఒక వన్ మిలియన్ క్యూసిక్స్ వాటర్ విడుదల అయితే 21 క్యూసిక్స్ వాటర్ లాసెస్ వస్తున్నాయి. దానికొరకు లైనింగు పనులు జరుగుతున్నాయి. అది జరిగిన తరువాత 15 క్యూసిక్‌లు సేవ్ చేయడానికి వీలు అవుతుంది. అందువల్ల యీ అప్‌లాండ్ ఏరియాలకు నీరు అందివ్వడానికి గవర్నమెంటు అన్ని చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :- చెరువు మాధవరం టాంకుకు సాంకేతిక లోపాలు వున్నాయని నాగేశ్వరరావుగారు చెబుతున్నారు. అసలు చెరువు మాధవరం కాకుండా నందిగామ మేజర్ ఏది అయితే వుందో అది మరీ దిగువన వున్న వాటికి పోతున్నందు వల్ల ఖమ్మం జిల్లాలోని చెరువు మాధవరం ప్రాంతాలకు కావలసిన ఆయకట్టుకు నీరు సరిగా రావడంలేదనే అభిప్రాయం వుంది. ఇట్లా సాంకేతిక లోపాలు వున్నప్పుడు టాంకుల క్రింద వున్న యిటువారికి, అటువారికి కూడా నష్టం వాటిల్లుతుంది కాబట్టి యీ విషయాలు మంత్రిగారు వెంటనే పరిశీలన చేయించాలని కోరుతున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :- గౌరవసభ్యులు యిచ్చిన సలహా పరిశీలించి యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ జి. వెంకటస్వామి నాయుడు (కడియం) :- మంత్రిగారు యీ కాలువలలో నీరు స్పీపేజ్ వల్ల నష్టం జరుగుతోందన్నారు. అందువల్లనే తిరిగి లోకరైజేషన్ జర గాలి. కృష్ణా జిల్లాలోని నూజివీడు తాలూకాకు అయిదు సంవత్సరాలలోనైనా నీరు యిచ్చే అవకాశం వుందా? అసలు ఎంత నీరు యీ స్పీపేజ్‌వల్ లాస్ అయింది చెబుతారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :- కృష్ణాజిల్లాలో నూజివీడు తాలూకాకు నీరు యివ్వడానికి ప్రయత్నము చేస్తాము. స్పీపేజ్ లాసెస్ విషయంలో లైనింగు జరుగుతున్నది. ఎంతనీరు లాసెస్ అయిందనే ఇన్‌ఫర్‌మేషన్ నావద్ద లేదు.

## CREATION OF INDEPENDENT — RURAL WATER SUPPLY AND RIGS DEPARTMENT

217 —

* 4318 (U)-Q–Sarvasri Md. Rajab Ali, G. Mallesh (Arifabad) V. Abbaiah, (Burgumpahad) Bhupati Rao (paler) and Gangineni Venkateswara Rao :- Will the Minister for Panchayat Raj be Pleased to state :

(a) whether it is a fact that the Andhra Pradesh (RWS) Rigs Employees Union has demading to create an independent Rural water Supply and Rigs Department seperately like Tamilnadu and Karnataka ;

(b) Whether it is also a fact that the employees of Andhra Pradesh (RWS) Rigs Employees are participating in bundhs and hunger strikes to solve their Pending Problems;

(c) has the Government received any memorandum from the said employees, union regarding their pending problems; and

(d) if so, the action taken thereon?

పంచాయతిరాజ్ శాఖామంత్రి ( శ్రీ కరణం రామచంద్రరావు )

(ఎ) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నీటి సరఫరా రిగ్గుల శాఖ ఉద్యోగుల సంఘం

స్వతంత్ర గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏర్పాటు చేయాలని, రిగ్గుల కార్యక్రమానికి మెకానికలు సర్కిలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

(బి) అవునండి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నీటి సరఫరా (రిగ్గుల) శాఖ ఉద్యోగుల సంఘానికి చెందిన కొన్ని శాఖలు తమ కోర్కెలకు మద్దతుగా ఆందోళన జరిపినారు.

(సి, డి) అవునండి. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి 14-3-1984 తేదీన సంఘ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి కోర్కెల గురించి చర్చలు జరిపారు. ఈ విషయంలో తీసుకొన్న చర్య గురించి సంఘానికి త్వరలోనే తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- ఈ ఉద్యోగస్థులంతా యిచ్చిన కోర్కెల పత్రంలో వున్న ప్రధాన విషయాలు ఏమిటి ? వాటి గురించి యీ ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది ?

శ్రీ కరణం రామచంద్రరావు :- 17 అంశాలలో కోరికల పత్రాన్ని మొన్న యిచ్చారు. దానిమీద పంచాయితీరాజ్ సెక్రటరీ, ఛీఫ్ ఇంజనీరు తదితర అధికారులు చర్చలు జరిపారు. అందులో యూనియన్ ప్రతినిధులు కూడా హాజరు కావడం జరిగింది. ఆ కోర్కెలలో ఆర్గనైజేషనల్ మేటర్స్ స్కేల్స్‌కు సంబంధించిన ఫైనాన్షియల్ మేటర్స్, కొన్ని వారి ఎలవెన్సులకు సంబంధించిన సమస్యలు వున్నాయి. వాటన్నింటిని ప్రభుత్వం పరిశీలించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- ఈ మెకానికల్ సర్క్యులల్ రిజర్వేషన్స్ గురించిన కనీస కోర్కెలు గురించి ఆలోచించకపోతే వారిలో ఎక్స్‌ప్లాయిటేషన్ అరికట్టడానికి ఏ విధంగా వీలు అవుతుంది ?

శ్రీ కరణం రామచంద్రరావు :- మొత్తం పంచాయతీరాజ్ ఇంజనీరింగు స్టాఫ్ విషయంలో ఒక స్టడీ టీమ్ వేయడం జరిగింది. వారి రిపోర్టు ఆధారంగా తీసుకొని యీ టెరిటోరియలైజేషన్ ఆఫ్ సర్వీసెస్ యీ మధ్యనే చేయడం జరిగింది. వారి కోర్కెల విషయంలో అన్నింటినీ పరిశీలించడం జరుగుతుంది.

## INTRODUCTION OF SLAB SYSTEM IN PANCHAYATS WITH HIGHER INCOME FOR PAYING PUBLIC CONTRIBUTION

218—

*1744-Q -Sarvasri K. P. Reddaiah, (Vuyyur) D. L. Ravindra Reddy, (Mydukur) Y. S. Rajasekhara Reddy, (Pulivendla) K. Nagarjuna Reddy (Cumbum) and Majji Narayana Rao :- Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that the Government has decided to exempt the villages which had an annual revenue of less

than Rs. 10,000/- from paying public contribution in respect of Protected Water Supply schemes;

(b) if so, how much will be the additional expenditure to the Government;

(c) whether there is any proposal to introduce a slab system in Panchayats with higher income; and

(d) if so, what is the criteria?

శ్రీ కరణం రామచంద్రారావు :-

ఎ) అవునండీ.

బి) అదనపు వ్యయాన్ని అంచనా కట్టడం వీలుకాదు. ఎందుచేతనంటే విభిన్న ఆదాయాలుగల వేరు వేరు గ్రామాలకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే మంజూరులపై అది ఆధారపడి ఉంటుంది.

సి) అవునండీ. ఈ పద్ధతి యిదివరకే అమలులో వుంది. కానీ ఈ మధ్యే ప్రభుత్వం రేట్లను సవరించింది.

డి) పంచాయతీల ఆదాయంపై ఇది ఆధారపడి ఉంటుంది.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ) :- 10,000 రూపాయలు ఆదాయము వున్న గ్రామ పంచాయతీలు తెలంగాణా ప్రాంతంలో రంగారెడ్డి జిల్లాలో చాలా తక్కువగా వున్నాయి. రు. 10,000 ఆదాయము లోపు వున్న వారికి 4 లక్షల రూపాయలు స్కీములు శాంక్షను అయి వుంటే వాటికి పబ్లిక్ కంట్రిబ్యూషన్ 80,000 రూపాయలు కట్టాలన్నారు. దాని దృష్ట్యా రంగారెడ్డి జిల్లాలో ఒక స్కీము కూడా ప్రారంభం కాలేదు. ఆ కంట్రిబూషన్ యిచ్చే విధానం మార్చుచేసి ఇన్‌స్టాల్‌మెంటు రూపంలో ఆ కంట్రిబ్యూషన్ కట్టడానికైనా ప్రభుత్వం అనుమతి గ్రాంటు చేస్తుందా?

శ్రీ కరణం రామచంద్రరావు :- మొత్తం రాష్ట్రం దృష్టిలో పెట్టుకొని యీ విధంగా చేయడం జరిగింది. గతములో కూడా 4,000 పైబడి ఆదాయము వున్న గ్రామ పంచాయతీలు కంట్రిబ్యూషన్ కట్టాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి కాబట్టి వారు కంట్రిబ్యూషను కట్టలేరు కాబట్టి కనీసం 10,000 రూపాయలు ఆదాయం వున్న పంచాయతీ సమితులకు యీ కంట్రిబ్యూషను ఎగ్జంప్షన్ యివ్వడం జరిగింది. 10,000 నుంచి 25,000 రూపాయలు ఆదాయము వున్నవాటికి మాత్రం స్లాబ్ సిష్టమ్ ఏర్పాటు చేసి రేట్లు పెట్టడం జరిగింది.

గతంలో శాంక్షన్ అయి ఉండి, పనులు మొదలు కాని స్కీములను చేపట్టడం జరిగింది. ప్రత్యేకంగా రంగారెడ్డి జిల్లాలో అటువంటివి ఉంటే పబ్లిక్ కంట్రిబ్యూషన్ వాయిదాలలో తీసుకోవడానికి ఆలోచిస్తాము.

శ్రీ డి. సత్యనారాయణ (నిజాంబాద్) :- చాలా గ్రామ పంచాయితీలలో మంచి నీటి పథకం గురించి ఇవ్వవలసిన కంట్రిబ్యూషన్ ఇంత వరకూ చెల్లించలేదు. వాటిని ప్రాబ్లం విలేజెస్‌గా ట్రీట్ చేశారు. వాటిని మార్చలేని స్థితివుంది. కనీసం ఎక్కడైతే ప్రజా విరాళాలు రాలేదో ఆ గ్రామాలను వదలి, వేరే గ్రామాలను తీసుకునే అవకాశం ఉందా?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, ప్రాబ్లం విలేజస్‌కు ప్రయారిటీ ఇవ్వాలని ఉంది. ప్రజా విరాళాలు రాకపోతే, బోర్ వెల్స్ వేయడానికి ప్రయత్నం జరుగుతుంది. ఇవి పూర్తి అయిన తరువాతే, ఇతర గ్రామాలను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. కిషన్‌రావు :- అధ్యక్షా, హైదరాబాదు, సికిందరాబాదు చుట్టుప్రక్కల గ్రామాలలో నీటి కాలుష్యం ఎక్కువగాఉంది. ఎన్నో రిపోర్టులు కూడా వచ్చాయి. కనుక రక్షిత నీటి సరఫరా పథకం సబ్సిడీ లేకుండా ప్రభుత్వం వెంటనే అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. నీటి కాలుష్యం వల్ల మంచి నీరు త్రాగడమే కష్టంగా ఉంది. సుతు బుల్లాపూర్ మొదలైన గ్రామాలలో మంచి నీటి సరఫరాకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. రామచంద్రరావు :- తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ ఎమ్. సంజీవరెడ్డి (నంద్యాల) :- అధ్యక్షా. పదివేల రూపాయల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే కంట్రిబ్యూషన్ చెల్లించాలని అన్నారు. కొన్ని గ్రామాలలో ఒక సంవత్సరం పదివేలున్నా, ఏవో కారణాల వల్ల తరువాతి సంవత్సరం తగ్గుతుంటుంది. ఆవరేజ్‌గా ఏ బేసిస్ మీద తీసుకుంటారు?

శ్రీ కె. రామచంద్రరావు :- మూడు సంవత్సరాలకు ఆవరేజి తీసుకుని పదివేలు దాటితే కంట్రిబ్యూషన్స్ తీసుకుంటాము. దాటకపోతే ఫ్రీగా చేస్తాము.

శ్రీ టి. సి. మారెప్ప (కళ్యాణదుర్గ్) :- ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న చోట్ల కంట్రిబ్యూషన్ లేకుండానే, మంచినీటి వసతి కల్పించాలని జి. వొ. ఉంది. కల్యాణదుర్గంలో రు. 40 లక్షలు ఎస్టిమేట్ వేశారు. సుమారు 12 లక్షలు గ్రామ పంచాయతీ కట్టాలి. అక్కడ ఫ్లోరైడ్ కంటెంట్ ఉంది కనుక కంట్రిబ్యూషన్ పూర్తిగా తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న చోట మంచి నీటి సరఫరా ప్రయారిటీ బేసిస్ మీద చేయాలని ఉంది. రు. 12 లక్షలు కట్టినట్లు చెబుతున్నారు కనుక విషయం పరిశీలిస్తాను. త్వరలో మంచినీటి వసతిని ఏర్పాటు చేస్తాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :- అధ్యక్షా, ఖమ్మం జిల్లా మణుగూరులో పంచాయతీ బోర్డుంది. క్రొత్తగా వర్కింగ్ క్లాస్ సెంటర్ కనుక రు. 10,000 కంటే ఎక్కువ ఆదాయం ఉన్నా, లోకల్‌గా భరించే శక్తి లేదు. కనుక ప్రత్యేక

పరిస్థితులలో రు. 10,000 కంటే ఎక్కువ ఆదాయం వున్నా కంట్రిబ్యూషన్ తీసేస్తారా ? కొంత వరకూ పైప్స్ లవీ కొన్నారు. అది కోల్ సెంటర్ కనుక ఆదాయం ఎక్కువ ఉన్నా, కరెంటు ఖర్చులు ఎక్కువగా ఉంటాయి కనుక ప్రత్యేకంగా ఆలోచిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, గత సంవత్సరం వాయిదాలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా వాయిదాలు ఇవ్వడానికి పరిశీలిస్తాను.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట) :- అధ్యక్షా, టాప్ ప్రయారిటీ మీద ఫ్లోరైడ్ కంటెంటు ఉన్న చోట్ల రక్షిత నీటి సరఫరా పథకం కల్పిస్తామని అన్నారు. కానీ అట్లా వేయడం లేదు. నా నియోజక వర్గంలో ఇప్పిల్లా అనే గ్రామంలో ఫ్లోరైడ్ కంటెంటు ఎక్కువగా వుంది. ఇక్కడ మంచి నీటి పథకానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- ప్రోగ్రాం విలేజెస్ లో, ఈ కార్యక్రమాలను ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఫ్లోరైడ్ కంటెంటు వుంటే ఇంపార్టెన్స్ యిస్తాము. గౌరవ సభ్యులు సూచించిన గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టే విషయంలో తప్పకుండా సంబంధించిన అధికారులకు చెప్పి తక్షణం వేయించే ఏర్పాటు చేస్తాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :- సమస్యా గ్రామాలుగా గుర్తించబడి, లిస్టులో లేని ఎడల ఒక్క బోరింగు కూడా శాంక్షన్ చేయ్యమని కలెక్టర్లు చెబుతున్నారు. ఇది చాలా అన్యాయము. వేసవి కాలంలో మంచి నీటి సమస్య ప్రతి గ్రామంలో ఉంది. ఈ నిబంధన సవరించి, కనీసం బోరింగు యివ్వడానికి ఆదేశిస్తారా ? లిస్టులో లేని సమస్యా గ్రామాలకు మంచి నీటి వసతి కల్పించడంలో ప్రాధాన్యత యిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, సమస్యా గ్రామాలలో ప్లాన్ ఫండ్స్ ఖర్చు పెట్టాలని ఉంది. నిజమే. అయినా, సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్లాన్ ఫండ్స్ నుంచి 1/4 వంతు పైపట్టు వేసి లిస్టులో లేని సమస్యా గ్రామాలకు ఇవ్వాలని ఆదేశించాము. ప్రయారిటీ మీద అవసరమైన గ్రామాలకు బోర్ వెల్స్ వేయడానికి కార్యక్రమం రూపొందించడం జరిగింది.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :- అట్లా జరగడం లేదు. ఆదేశాలిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- ఇస్తాము.

శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి (వికారాబాదు) :- రంగారెడ్డి జిల్లా, వికారాబాదు జిల్లాలో దాదాపు రెండు సంవత్సరాల క్రిందట మంచినీటి పథకాలు శాంక్షనయినాయి. కానీ అడ్మినిస్ట్రేషన్ వారు టెండర్లు పిలవడం లేదు. రెండు లక్షల రూపాయలు అయ్యే దానికి మూడు లక్షల, అరవై వేల దాకా పోతోంది. నిజాంపూర్, పోరుమామిడి గ్రామాలల్లో, మంచినీటి పథకాలు రెండు సంవత్సరాల క్రితమే శాంక్షన్ అయినాయి.

ఎస్టిమేషన్ రు, 2,60,000. డబ్బులేక టెండర్లు పిలవలేదు. అందువల్ల యీ సంవత్సరం ఆ విలువ మూడు లక్షల పై విలుకు అయింది. శాంక్షన్ అయి ఆరు నెలలు అయింది. కారణాలేమిటి ?

శ్రీ కె. రామచంద్రారావు :- అధ్యక్షా, శాంక్షన్ అయిన తరువాత డబ్బు కొరత వుండదు. మరి యీ రకంగా ఎందుకు చేయలేదో అధికారులను పిలిచి. టెండర్లు కాల్ ఫర్ చేయించగలనని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రాజిరెడ్డి (హుజురాబాదు) :- గ్రామ పంచాయతీలకు ఎన్ని వేల ఆదాయం వుంటే బిల్లు కలెక్టర్లను వేస్తారు ?

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నలో దీనికి సంబంధం లేదు.

## FLOURISHING OF COUNTRY LIQUOR BUSINESS IN TWIN CITIES

219—

* 2596 - (K) Q. — Sri G. Butchaiah Chowdary (Rajamandry) Will the Minister for Excise be pleased to state :

(a) whether it has come to the notice of the Government that country liquor business is flourishing in the twin cities and the neighbouring areas ;

(b) whether it is a fact that the Government are sustaining crores of rupees loss of excise revenue on account of this country liquor business ; and

(c) if so, the steps taken by the Government in view of the fact that not only the Government are losing revenue; but lakhs of people are losing their lives and health ?

ఆబ్కారీశాఖ మంత్రి శ్రీ టి. జీవన్ రెడ్డి :-

(ఎ) అవునండీ.

(బి) నాటుసారా తయారీవల్ల రాబడిలో నష్టం కలిగే విషయం నిజమే. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నది.

(సి) జంటనగరాలలోను, ఆ చుట్టు పట్లగల యితర ప్రదేశాలలోను నాటుసారా తయారుచేస్తున్న స్థావరాలపై ఆబ్కారీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. జంటనగరాలలోని అక్రమంగా రవాణా అవుతున్న మొలాసెస్‌ను నిరోధించడానికి, అనధీకృత ప్రదేశాలనుండి నాటుసారా అమ్మకాలను నిషేధించడానికి కూడ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. నాటుసారా తయారుచేస్తున్న ప్రదేశాలలో దాడులను ముమ్మరంగా నిర్వహించడంలో కేవలం ఆబ్కారీ అధికార్లకు తోడ్పడడానికిగాను జంటనగరాలకు 3 ప్లాటూన్లు కడప, వరంగల్లులకు విడిగా ఒక్కొక్క ప్లాటూను చొప్పున మొత్తం 5 ప్లాటూన్‌ల సాయుధ పోలీసు దళాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీనివల్ల నాటుసారా వ్యాపారాన్ని అరికట్టడానికి కూడ వీలవుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- ఇంతకు పూర్వం విశాఖపట్నం జిల్లాలోనూ, 9-30 a. m
తూర్పు గోదావరి జిల్లాలోనూ తీవ్ర స్థాయిలో రైడ్స్ చేసినందువల్ల యీ నాటు సారాయి అరికట్టినందువల్ల కోట్లాది రూపాయల ఆదాయం పెరగడమే కాకుండా, సంఘ విద్రోహక శక్తులను, గూండాలను అదుపు చేయడం జరిగింది. అదేవిధంగా విశాఖపట్నం కంటే 5 రెట్లు ఎక్కువగా వున్న హైదరాబాదు నగరంలో కేవలం 50 లక్షల రూపాయలు మాత్రమే నెలకు ఆదాయం వస్తున్నట్లు, విశాఖపట్నంలో 80 లక్షల రూపాయలు ప్రతి నెల ఆదాయం వస్తున్నట్లు తెలిసింది. హైదరాబాదులో కోట్లాది రూపాయలు నష్టం వస్తున్న మాట వాస్తవమేనా? ఇప్పుడు తీసుకునే చర్యలకన్నా భారీ ఎత్తున చర్యలు తీసుకుని, యీ సంఘ విద్రోహక శక్తులను, గూండాలను అదుపు చేస్తారా?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- తప్పకుండా చేస్తాము. నాటు సారా వ్యాపారాన్ని అదుపు చేయడానికి, ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎమ్. కిషన్‌రావు :- నాటు సారా అనేది, జంట నగరాలలో ధూల్‌పేట్ మొదలైన చోట్ల ఎక్కువగా వున్న మాట వాస్తవమేనని మంత్రిగారు ఒప్పుకోవడం జరిగింది. ఇటువంటి పరిస్థితిలో యీ ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వం వచ్చినా దీనిని అరికట్టలేదు. అటువంటప్పుడు దీనిని లీగలైజ్ చేసి, ఒక స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేసి దానికి కావలసినటువంటి యీ వ్యాపారానికి సక్రమమైన రీతిలో ప్రభుత్వ సారాయి ఏ విధంగా వుండనే వుండదో, దీనినికూడా లీగలైజ్ చేసి రాబడి తీసుకురావడానికి, ప్రజలకు కావలసిన విధంగా ఒక పద్ధతి ఏమైనా చేస్తారా?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- నాటుసారా లీగలైజ్ చేసే పద్ధతి చాలా కష్టం. నాటు సారాను లీగలైజ్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటే, ప్రతి ఒక్కరు నాటు సారా తయారు చేయడానికి పాల్పడే అవకాశం వుంటుంది. కాబట్టి ఆ ఆలోచన యిప్పుడులేదు.

శ్రీ ఇ. వాసుదేవరావు (విశాఖపట్నం-౧) :- ఇల్ లీగల్‌గా నాటు సారాయి ఎక్కడ పడితే అక్కడ కాయడం అందరికీ తెలిసిన విషయమే. దీనికి ఎక్సయిజు యాక్ట్‌లో రెండు సంవత్సరాలు శిక్షించాలని ఉన్నది. కానీ సి. ఆర్. పీ.స్‌లో 3 హెచ్ 60 క్రింద ప్రొబేషన్ యాక్ట్ క్రింద వీళ్లందరూ కూడా అప్లయి చేస్తున్నారు. దీని గురించి ప్రభుత్వం ఆలోచించి, స్ట్రింజెంటు స్టెప్స్ తీసుకుంటుందా? ఇటీజ్ నాట్ అప్లికబుల్ అనే స్టాండు ఏమన్నా గవర్నమెంటు తీసుకుంటుందా?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- నేరానికి పాల్పడే వారిపైన యిప్పటికి కూడా క్రిమినల్ యాక్షన్ తీసుకునే పద్ధతి కలదు. నాటు సారా తయారు చేయడానికి కానీ, అమ్మడానికి కానీ, ఎవరయినా పూనుకొన్నట్లయితే చట్ట రీత్యా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనరెడ్డి (మలక్‌పేట) :- హైదరాబాదు సిటీలో ధూల్‌పేట ప్రాంతంలో ఈ నాటు సారా ఎక్కువగా తయారవుతోంది. ఇది అందరికీ తెలుసు.

అయితే యిక్కడ వుండే వాళ్లు చాలా బీద స్థితిలో వున్నారు. ఇంతకు ముందు వున్న ప్రభుత్వానికి వారు అక్కడ వుండేటటువంటి షాప్స్ కొన్నిటిని రిజర్వు చేసి సొసైటీలాగా యివ్వమని అని వారు అడిగారు. ఈ కమ్యూనిటి వాళ్లు చిటీ హౌట్ స్కేట్స్‌లో మినీ ప్లాంట్సు పెట్టి, దానిలో వుండే టెక్నిక్స్ తెలుసు కాబట్టి లోన్సు యిచ్చి సహాయం చేసినట్లయితే తాము ఈ యొక్క దందా అనేది మాని వేస్తాము అని చెప్పిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? దాని మీద ఏ రకమైన చర్యలు తీసుకున్నారు ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఆ ప్రాంతంలో వున్నటువంటి కొన్ని షాపులను సొసైటీల ద్వారా కేటాయించడం కష్టతరమైన పని. ఈ సారా సిస్టంలో సొసైటీ సిస్టం లేదు. గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా వాళ్లు పూర్తిగా దీని మీద ఆధారపడ్డ వాళ్లు, వాళ్లకు వేరే వృత్తి ఏర్పాటు చేయడంలో, జీవనాధారం కల్పించడం గురించి ప్రభుత్వం చర్యలు తీసుకుని, ఒక పథకం ద్వారా, వారికి పునరావాసం కల్పించడానికి ఆలోచన చేస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమయత్‌నగర్) :- దొంగ సారా వల్ల అనేక వేల మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నట్లు అనేక సంఘటనల ద్వారా మనం వింటూనే వున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా యిది ఒక వ్యాధిగా సోకింది. అందువల్లనే యిది యింతమందికి భయానకమైన ఆందోళన కలిగిస్తోంది. మొలాసిస్ నిరోధించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మొలాసిస్ కోటా ఎవరికయితే యిస్తున్నారో, వారు దానిని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్న సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వస్తే వాళ్లు ఎవరు ? వారి మీద తీసుకున్న చర్య ఏమిటి ? హైదరాబాదులో సయ్యద్ మీరా అనే ప్రముఖ దొంగ వ్యాపారస్తుడు ఆల్కహాల్ నిర్మాణం కోసం మొలాసిస్‌ను అమ్మే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఆయనపై తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- మొలాసిస్ ఎలాట్ చేయబడిన వాళ్లు, దానిని బ్లాక్ మార్కెట్ చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. కానీ మొలాసిస్ మాత్రం, షుగర్ ఫ్యాక్టరీస్ నుండి సిటీకి దొంగతనంగా తరలించబడుతున్నదని ప్రభుత్వ దృష్టికి వస్తే, పట్టుకుని వారి మీద తగిన చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :- ప్రభుత్వ దుకాణాలలో నాటు సారాను ప్రభుత్వ సారాగా మార్చి అమ్ముతున్న విషయం వాస్తవమేనా ? దీనిని అరికట్టడానికి తమిళనాడు ప్రభుత్వంలో ఒక పద్ధతి మొదలు పెట్టడం జరిగింది. ఈ బాటిల్స్ సీల్ చేస్తూ, దానిని ఏ మాత్రం టాంపర్ చేయడానికి వీలులేని పద్ధతి ఒకటి మొదలు పెట్టారు. అటువంటి ప్రక్రియ ప్రస్తుతం రాష్ట్ర పరిశీలనలో ఏమయినా ఉన్నదా ? నాటు సారాను తీసుకు వచ్చి ప్రభుత్వ సారాగా అమ్మడం వల్ల రాష్ట్ర ఆదాయం దెబ్బ తింటుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ప్రభుత్వం నుంచి సప్లయి చేసిన సారా కాక, వేరే ఏ యితర సారా ప్రభుత్వ షాపులో అమ్మినట్టు తెలిస్తే, పట్టుకుని వాళ్ళపైన చట్టరీత్యా చర్య తీసుకోవడం జరిగింది. తమిళనాడు ప్రభుత్వం తీసుకునే చర్యలు గురించి చెప్పారు. అది పరిశీలిస్తాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- జంట నగరాలలో, రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్య పట్టణమైన హైదరాబాదులోని ధూల్‌పేటలో కుటీర పరిశ్రమగా సారా సాగుతున్న మాట వాస్తవమేనా ? ధూల్‌పేట వీధులలో అండర్‌లైను పైపులు వేసి సారాయి ప్రవహింప చేస్తున్న మాట వాస్తవమేనా ? మంత్రిగారు గానీ, ఎక్సయిజు కమీషనరు గారు గానీ, పోలీసు కమీషనరు గారు గానీ వెళ్ళి ఏమయినా దాడులు జరిపారా ? అక్కడ సంఘ వ్యతిరేక శక్తుల ప్రాబల్యం వల్ల, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాళ్లను ముట్టుకోలేని ఫలితంగా కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తున్న మాట వాస్తవమేనా ? వీటిపైన ప్రభుత్వం తీసుకోదలచుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ధూల్‌పేట, హైదరాబాదు, సికింద్రాబాదు యితర ప్రాంతాలలో ఆ విధంగా దొంగ సారాయి బట్టీలను పెడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. పోలీసులతో సహా, ఎక్సయిజు అధికారులు ఎప్పటికప్పుడు రైడ్స్ జరపడం జరుగుతోంది. దానిని కంట్రోల్ చేయడానికి పూర్తిగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గత అక్టోబరు నుంచి జనవరి లోపల 310 మందిని అరెస్టుచేసి వాళ్ళపై కేసు పెట్టారు. 27 వేల లీటర్ల లిక్కర్‌ను డిస్ట్రాయ్ చేయడం జరిగింది. గత సంవత్సరంతో కంపేరీ చేసినట్లయితే యీ సంవత్సరం దొంగసారాను కంట్రోల్ చేయడం జరిగింది. అంతకుముందు సంవత్సరాలలో ప్రభుత్వం ఎలాట్ చేయబడిన ఎమ్. జి. ని మినిమమ్ గ్యారంటీ కోటాను పూర్తిగా కంట్రాక్టర్సు లిఫ్ట్ చేసే అవకాశం లేకుండా పోయేది. ఈ సంవత్సరం కంట్రాక్టర్లు పూర్తిగా మినిమమ్ గ్యారంటీ కోటాను ఏ మాసానికి ఆ మాసం లిఫ్ట్ చేస్తూ లాభాలలో వ్యాపారం నడుచుకునే మాదిరిగా నడుస్తున్నది. గత సంవత్సరం దృష్టిలో పెట్టుకుని, అప్పటి లెక్కల ప్రకారం చూస్తే, దొంగ సారా బట్టీల ద్వారా ప్రభుత్వానికి దాదాపు ఒకటి నుంచి రెండు కోట్ల రూపాయలు నష్టం వచ్చే అవకాశం వుండేది. ఈ సారి పూర్తిగా కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, అటువంటి పైప్ లైన్స్ ఏవీ లేదు. వారుపొరపడ్డారు. అధికారులకు కానీ, ప్రభుత్వానికి కానీ ఎలాంటి హెచ్చరికలు రాలేదు. ఖచ్చితంగా పూర్తిగా రైడ్ చేయడం జరుగుతుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ప్రత్యేకంగా ఈ నాటుసారా వ్యాపారాన్ని కంట్రోల్ చేయడానికే మూడు పోలీసు ప్లాటూన్‌లు కూడా ప్రభుత్వం మంజూరు యివ్వడం జరిగింది. వారు పూర్తిగా ఈ పర్యవేక్షణలో వున్నారు. అండర్ లైన్ నుంచి పైప్ లైన్ వేయడం అవి గౌరవ

సభ్యులు మనవి చేస్తున్న విషయం వాస్తవం కాదు. సారాయి డెస్ట్రాయ్ చేసిన తరువాత డ్రైనేజ్ పైప్ డ్రైన్సుకు పోతుంది తప్ప ఈ విధంగా అండర్‌గ్రౌన్స్ పైప్స్ వాళ్లు వేస్తున్నారనే మాట వాస్తవం కాదు.

శ్రీ ఎం.ఎం.జె. థామస్ చౌదరి (పిచ్చిపల్లె) :- ఇప్పుడు సారాయి అంటే తక్కువ అంచనా వేసారు. సారాయి చాలా ఇంపార్టెంట్ రోలు ప్లే చేస్తుంది. బీద జనం కూడా తాగుతూ వుంటారు. ఇప్పుడు ఈ సంవత్సరం ఆక్షన్ పెడుతున్నారు. అవి ఏమో రేట్లు పెరుగుతున్నాయి. ఈ రిటైల్ షాపులలో వాళ్లు మళ్లీ రేట్లు పెంచుతున్నారు. టెండర్స్‌ను పిలిచినప్పుడు ఈ సారా రేటును క్రమబద్ధం చేస్తారా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రస్తుతం వున్న పరిస్థితులలో రేట్లు క్రమ బద్ధం చేసే అవకాశం లేదు.

శ్రీ ఎం. జగన్నాధం (పర్ధన్నపేట) :- నాటుసారా చౌకగా దొరుకుతున్నది కాబట్టి ప్రజలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం డిస్టిలరీలో ప్రొడక్షన్ చేస్తున్నది. లీటరు 55 పైసలకు ప్రొడక్షన్ చేస్తున్న మాట వాస్తవమేనా ? అట్టి సారాయి మార్కెట్‌లో రూ. 35లు వున్న మాట వాస్తవమేనా ? అందుకోసం నాటు సారాయి అరికట్టడానికి పేద ప్రజలకు చౌకగా దొరకడానికి ప్రభుత్వం దగ్గర ఏదయినా ప్రతి పాదన వున్నదా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- గౌరవ సభ్యులు మనవి చేసినట్లు 55 పైసలు ఖచ్చితంగా కాకుండా ఒకటి, రెండు రూపాయల లోపల తయారు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం మరల ఎక్సైజ్ డ్యూటీ విధించడం తోటి రూ. 6ల నుంచి రూ. 7ల లోపు కంట్రాక్టరుకు సప్లయి చేయడం జరుగుతుంది. తరువాత దానికి ఏదన్నా రెంట్ పాడి తీసుకోవడం జరుగుతుంది కాబట్టి ధర నిర్ణయించుకుని రూ. 20, 30 లకు అమ్ముకునే అవకాశం వుంది. మరి నాటు సారాకు ఎక్సయిజ్ డ్యూటీ అవాయిడ్ చేస్తూ అమ్ముతారు కాబట్టి తక్కువ ధరలో నాలుగు రూపాయలకే అమ్మే అవకాశం వుంటుంది. అంతేగానీ వేరు కాదు.

శ్రీ దగ్గుబాటి చౌదరి (పరచూరు) :- అధ్యక్షా, మంత్రిగారు కానీ, అధికారులు కానీ రైడ్స్ కండక్ట్ చేసారా ? మంత్రిగారికి స్వయంగా రైడ్స్ నిర్వహణ చేసే అధికారం వున్నదా ? ఇంతకు ముందు చేసిన రైడ్స్ అన్నీ మంత్రిగారు చేసారా, లేక అధికారుల ద్వారా చేయించారా ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఏ రైడ్ చేసినా అధికారులే చేయడం జరుగుతున్నది. మంత్రుల అవసరం వున్నట్లయితే వాటిని గట్టిగా చూసేటట్లు ఎప్పటికప్పుడు అధికార్లను ప్రోత్సహించడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా మంత్రిగానీ, నాన్ అఫీషియల్స్‌గానీ ఎవ్వరూ కూడా రైడ్స్‌కు పోరు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, ఇలిసిట్ డిస్టిలేషన్ వలన జంటనగరాలలో ఎంత నష్టం జరుగుతున్నది. చిన్న, చిన్న వాళ్లను అడ్డం పెట్టుకుని, పెద్ద, పెద్ద ధనవంతులు వ్యాపారం చేయిస్తున్నారన్న మాట యదార్థమేనా ? కొంత మంది ఎక్సయిజ్ అధికారులు కూడా వాళ్లతో కుమ్మక్కయి ఈ రైడ్లు నిస్సహాయ తప్పుదారి పట్టిస్తున్న మాట యదార్థమేనా ? మంత్రిగారి దృష్టికి ఏమైనా వచ్చిందా ?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- గత సంవత్సరం అంచనా ప్రకారం ప్రభుత్వానికి దాదాపు 2 కోట్ల రూపాయలు ఎక్సయిజ్ డ్యూటీ నష్టం వచ్చే అవకాశం వుంది. కానీ యీ సంవత్సరం మాత్రం దానిని పూర్తిగా కంట్రోల్ చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతుంది. సాధ్యమైనంతవరకు కంట్రోల్ చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి (ఆళ్లగడ్డ) :- అధ్యక్షా, యీ సారాయి త్రాగేది సామాన్యంగా పేద ప్రజానీకమే. ప్రతి సంవత్సరం కంట్రోల్ రేటు పెంచి సారాయి అందుబాటులో లేకుండా చేస్తున్నారు. సారాయి త్రాగడానికి వాళ్ళ కష్టార్జితం సరిపోకుండా వుంది. అలాంటప్పుడు ప్రభుత్వం వారే సారాయి దుకాణాలు పెట్టి ప్రజలకు తక్కువ ధరలో అందించే దానికి ఏమైనా ఆలోచన వుందా ? మీరు ఆక్షన్ చేస్తున్నందు వలన ప్రతి సంవత్సరం ధర పెరుగుతూ వుంది. ఈ సంవత్సరం లీటరుకు రూ. 35 ఎ వుంటే, వచ్చే సంవత్సరం రూ. 50 లు కంట్రోల్ చేస్తున్నారు. పేద ప్రజలకు అందుబాటులో వుండేటట్లు ప్రభుత్వం వారే సారాయి దుకాణాలు పెట్టి, తక్కువ ధరలో సారాయి అందేటట్లు చేయగలుగుతారా ?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- ప్రస్తుతం అటువంటి ఆలోచనలు లేవు. ప్రయత్నించ దలచుకున్నాము.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి (మధిర) :- సారాయి తయారుచేయడం లీటరు 55 పైసలవు. బజారులో అమ్మడం 35 రూపాయలు. ఈ డబ్బు అచ్చంగా బీదవారి దగ్గరి నుంచే వచ్చేది. సంఘంలో అవినీతి, మర్డర్స్, కరప్షన్ ఏది జరిగినా, ఎలక్షన్లలో కూడా ఎవరు ఏమి చేసినా అవినీతి అంతా దీనివల్లనే. బీదలు నిజంగా బాగుపడాలంటే ప్రొహిబిషన్ తప్ప వేరే మార్గం లేదు. దీనివల్లనే 200 కోట్లు, 300 కోట్ల రూపాయల ఆదాయం వస్తే రావచ్చు. ముఖ్యమంత్రిగారు తీవ్రంగా ఆలోచించి ప్రొహిబిషన్ పెట్టి, బీదవాళ్లను ఉద్ధరించడానికి, సంఘంలో ప్రబలుతున్న అవినీతిని మారం చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వానికి రెవిన్యూ కొరకు యీ మద్యంను వాడకం వుంచారని అనుకోవడం పొరపాటు. మానవుడు త్రాగడానికి అలవాటు పడ్డ తరువాత ఒక విధంగా ప్రొహిబిషన్ యింట్రొడ్యూస్ చేసినాకానీ అతడు దొంగ సారాయి తయారుచేసే అవకాశం యింకా ఎక్కువగా ఏర్పడుతుంది. స్వయంగా సమాజంలో మానవులలో ఎప్పుడయితే త్రాగుడు చెడ్డ, త్రాగకూడదనే ఆలోచన వస్తుందో, అప్పుడే

ప్రొహిబిషన్ అనే దానిని ఖచ్చితంగా అమలు పరచే అవకాశం వుంటుంది. అంతేకానీ చట్టరీత్యా తీసుకువస్తే దొంగసారాయి ఎక్కువగావచ్చి మనుషులు ఎక్కువగా చెడిపోవడం, సంఘంలో అవకతవకలు జరిగే అవకాశం వుంటుంది.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:- ఇది ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాం. ఇది పాలసీమాటరు. ప్రభుత్వానికి, డిపార్ట్‌మెంటు మంత్రిగారు కాబట్టి సమర్థిస్తున్నారు. ఇది సమాజానికి, ఫైనాన్స్‌కు, పాలసీకి సంబంధించిన విషయం. ప్రభుత్వానికి 200 కోట్ల రూపాయలు పెద్ద లెక్క కాదు. రెండు రూపాయల కేజీ బియ్యానికి 120 కోట్ల రూపాయలు, మధ్యాహ్న భోజనానికి 80 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈ ఉద్యోగస్థుల కరప్షన్‌కు కానీ సంఘంలోని అవినీతికి మూలకారణం యిదని అంగీకరిస్తారా? అంగీకరిస్తే దానిని తీసివేయడానికి ప్రయత్నిస్తారా? అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, ఇది రెవిన్యూ గురించి ఆలోచన కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :- ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ ఎన్. టి. రామారావు :- ఈ నాడు ప్రభుత్వానికి బంగారు గుడ్లు పెట్టే బాతులు రెండు. ఒకటి ఎక్సైజ్, రెండు సేల్‌టాక్స్. ఈ నాడు మొత్తం మన రెవిన్యూ ఆదాయాన్ని పెంచుకున్నప్పుడు యీ విషయం ఆలోచించవలసిందే కానీ ప్రస్తుతం సభ వారికి దీనివిషయం తీసివేస్తున్నానని హామీ యివ్వలేనని మనవి చేస్తున్నాను.

## DEVELOPMENT OF POCHAMPAD, NIZAM SAGAR ETC. PLACES AS TOURIST RESORTS

220—

* 3767 Q. — Sri M. J. Thomas Choudary :- Will the Minister for Tourism be pleased to state ;

QUESTION

a) Whether the Government are aware that Pochampad, Nizamsagar and several other places in Nizamabad are worthy for being considered for development as Tourist Resorts ;

b) Whether the Government have taken any steps so for to develop them as Tourist resorts ; and

c) If not, whether the Government will permit private individuals to provide Tourist Centres ?

(Minister for Tourism Sri Mohd. Shakir)

Yes Sir,

Pochampadu where irrigation project is coming up and Nizamsagar Project are worthy to develop as Tourist resorts.

There are two guest houses of Irrigation Department at Nizamsagar which could be used by the visiting Tourists also. The State Tourism Department has taken possession of two acres of land at Nizamsagar for construction of a Tourist Rest House. Further works could not be taken up for want of funds. Providing Tourist facilities at Pochampadu by the Tourism Department will be considered depending upon the availability of funds.

If any private enterpreneur comes forward to provide Tourist facilities their request will be considered.

శ్రీ ఎం. ఎం. జె. థామస్ చౌదరి :- నాటుసారాయికి, పర్యటన కేంద్రాలకు అవినా భావ సంబంధం వుంది. మన దగ్గర ఎన్నో పర్యటన కేంద్రాలున్నాయి. అభివృద్ధి చేయ వలసిన సత్తా కూడా గవర్నమెంటు దగ్గర వుంది. " పోనీ అమ్మ పెట్టా పెట్టదు, అడు క్కుతినా నివ్వదు, " మరి ఏదన్నా ప్రైవేటు వాళ్లకు ఇస్తే ఇంప్రూవ్ చేస్తారు. తరు వాత నేషనలైజేషన్ చేసుకోవచ్చు. అటువంటి ప్రపోజల్స్ పెడతారా? చెరువుల దగ్గర కానీయండి, ప్రాజెక్టుల దగ్గర కానీయండీ ఈ విధంగా డబ్బు లేదు, లేము అంటే ఎట్లా? ప్రవేటు వ్యక్తుల కన్నా అయిదు సంవత్సరాలు కాంట్రాక్టు యివ్వండి. వారి దగ్గరనుంచి తరువాత లాక్కోండి. అటువంటి ప్రపోజల్ చేస్తారా?

శ్రీ మహమ్మద్ షకీర్ :- ప్రవేటు వ్యాపారస్తులు ఎవరైనా పర్యాటకులకు సౌక ర్యాలు కల్పించడానికి ముందుకు వస్తే వారి కోర్కెను పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ టి. ఎన్. శ్రీనివాసరెడ్డి (తంబళ్లపల్లి) :- టూరిస్టు కేంద్రమైన హార్సిలీ హిల్స్‌ని అభివృద్ధి చేయడానికి టౌన్‌షిప్‌గా డిక్లేర్ చేసే ఉద్దేశ్యము వుందా? ఆ విషయమై చిత్తూరు జిల్లా కలెక్టరు రికమెండ్ చేసిన మాట వాస్తవమా?

శ్రీ మహమ్మద్ షకీర్ :- అటువంటిదేమీ లేదు.

శ్రీ బి. పమ్మయ్య :- పర్యాటక కేంద్రముగా నిజామ్‌సాగర్ కొంత అభివృద్ధి జరిగిందన్నారు. పోచంపాడు విషయం వచ్చేటప్పటికి ఫండ్స్ అవైలబిలిటీని బట్టి చేస్తా మన్నారు. పోచంపాడు చాలా అభివృద్ధిలో వుంది. కెనాల్స్ కడుతున్నారు. పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ విషయంలో ప్రభు త్వం ముందుకు వచ్చి ఫండ్స్ అలాట్ చేసి అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ మహమ్మద్ షకీర్ :- ఫండ్స్ అవైలబిలిటీని బట్టి తప్పక పరిశీలన చేస్తాం.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- మంత్రిగారు టూరిజం శాఖను తీసుకొన్న తరు వాత టూరిజం ఇంపార్టెన్స్ వున్న సెంటర్స్‌ని వారు తిరిగి చూశారో లేదో తెలియదు. హర్యానాలో టూరిజం ఏవిధంగా డెవలప్ అయినది గమనించి మన స్టేట్‌లో డెవలప్ చేయడానికి మాస్టర్ ప్లాను ఏమైనా వుందా? నేషనలైజ్డ్ బ్యాంక్స్ నుంచి గాని కేంద్రం

నుంచి గాని సహాయం పొంది నేచురల్‌గా వున్న స్పాట్స్‌ని అయినా డెవలప్ చేసుకొనే దానికి అవకాశం వున్నప్పుడు మాష్టర్ ప్లాన్‌తో ప్రోగ్రెస్ చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ మహమ్మద్ షకీర్ :- టూరిజం డెవలప్‌మెంటు అడ్వైజరు మాష్టర్ ప్లాను తయారుచేశారు. ముఖ్యమంత్రిగారితో సంప్రతించి డెవలెప్ చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ కె. ఆర్. కృష్ణసామి (వికారాబాద్) :- టూరిజం శాఖ క్రింద వున్న భవనాలు టూరిజం డిపార్టుమెంటు వారివా? లేక పి. డబ్ల్యు. డి. వారివా? వీటిని రిపేరు చేసే బాధ్యత ఎవరిది?

శ్రీ మహమ్మద్ షకీర్ :- టూరిజం డిపార్టుమెంటుకు పి. డబ్ల్యు డి. వారు యిచ్చారు ప్రస్తుతం వాటిని టూరిజం కార్పొరేషన్ చూస్తున్నది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- తీర ప్రాంతాలలో ప్రైవేటు వ్యక్తులు బీచ్ రిసార్ట్స్ కట్టుకొని ఇంప్రూవ్ చేసే అవకాశం వుంది. దానిని పరిశీలన చేస్తారా?

శ్రీ మహమ్మద్ షకీర్ :- తప్పక పరిశీలన చేస్తాం.

డా. ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి) :- పన్ననూరు అడవులలో ఫర్హాబాద్ అనే ప్రదేశాన్ని టూరిస్టు సెంటర్‌గా డెవలప్ చేయడానికి ఎంతో ఖర్చు అయినది ఇంకా పూర్తి కాకపోవడానికి కారణమేమిటి? అంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత కూడ ఎందుకు కేంద్రీకరణ చేయడంలేదు?

శ్రీ మహమ్మద్ షకీర్ :, ఆ విషయం తెలియదు. గౌరవ సభ్యులు అదేమిటో వ్రాసి యిస్తే పరిశీలన చేస్తాను.

శ్రీ ఎం. కిషన్‌రావు (సికింద్రాబాద్) :- రాష్ట్రానికి కేంద్రమైన జంటనగరాలలో టూరిజం కేంద్రాలు వున్నాయా లేదా అనే అనుమానం వస్తున్నది. గోలుకొండ, హుసేన్ సాగర్ వంటి ప్రాంతాలను టూరిజం క్షేత్రాలుగా ఎన్ని రోజులలో అభివృద్ధి చేస్తారు?

శ్రీ మహమ్మద్ షకీర్ :- ఎన్ని రోజులనేది చెప్పలేదు. ఫండ్స్‌ని బట్టి అభివృద్ధి చేస్తాం.

## L. A. Q. POSTPONED FROM 20-2-84

86—

## EXTENSION OF SRISAILAM RIGHT CANAL UP TO CHITTOOR DIST.

*1354 : Sri G Muddu Krishnama Naidu (Puttur) :- Will the Minister for Works be pleased to state :

(a) whether it is a fact that the previous government promised to give Krishna water to Rayalaseema ie. for Kurnool,

Anantapur, Cuddapah and Chittoor districts and Srisailam Right Canal will be taken up to Chittoor District ; and

(b) if so. the steps taken by the present Government to extend Srisailam Right Canal up to Chittoor district ?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి)

(ఎ) లేదండీ. కర్నూలు, కడప జిల్లాలలో సేద్యపు నీటి సదుపాయాన్ని విస్తరింపచెయడానికి వీలుగా శ్రీశైలం ఎడమ కాల్వను సాగిలేరు లోయ వరకు విస్తరింప జేసేందుకు గల అవకాశాలను గురించి దర్యాప్తు చేయాలని గత ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. సెంట్రల్ వాటర్ కమీషను, భారత ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఆమోదించిన శ్రీశైలం కుడి కాల్వ క్రింద కర్నూలు కడప జిల్లాలకు సేద్యపునీటి సౌకర్యం కూడ ఏర్పడుతుంది. ఈ కాలువ చిత్తూరు వరకు వెళ్లదు.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- రాయలసీమలో చిత్తూరు జిల్లా తరచు కరువు కాటాకాలకు గురయ్యే జిల్లా. శ్రీశైలం కుడికాల్వను చిత్తూరు జిల్లా వరకు పొడిగించ దానికి అవకాశం వుందని గత ప్రభుత్వం ప్రతిపాదన వున్నట్లుగా చెప్పారు. అది ఎంత వరకు నిజము ? అట్లు కాకపోతే అటువంటి వాగ్దానాలు చేయకుండా వుండాలి అసలు కుడికాల్వను చిత్తూరు జిల్లాకు పొడిగించడం సాధ్యమా కాదా ? సాధ్యముకాని పక్షములో తుంగభద్ర హైలెవెల్ కెనాల్ నుంచి ఎక్కువగా నీటిని యివ్వడానికి అవకాశం వుందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- శ్రీశైలం కుడి కాలువ చిత్తూరు జిల్లాకు పోవడానికి లెవెల్స్ పెర్మిట్ చేయదు. అందువల్ల అవకాశం లేదు. రాయలసీమకు నీరు ఏవిధంగా యివ్వాలనే దానిపైన 3 సమావేశాలు ముఖ్యమంత్రిగారి దగ్గర జరిగాయి నిన్న ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఆల్ పార్టీ కమిటీ ఒకటి నియమించడం జరిగింది. నీటి వనరుల విషయంలో కాని, ఉద్యోగాల విషయంలో గాని ఏ ప్రాంతానికైనా అన్యాయం జరిగివుంటే ఆ కమిటీ పర్యవేక్షణ చేసి న్యాయము చేయడానికి ప్రయత్నం చేస్తుంది. నీటి వనరుల విషయంలో రాయలసీమ లెజిస్లేటర్స్‌కి నోట్ ఇస్తామని వాగ్దానం చేశాము. ఇప్పటికి 3 మీటింగులు జరిగాయి. ఆ నోట్ వీలైనంతవరకు ఏప్రిల్ ఫస్ట్ వీక్‌లో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎం. వి. రమణారెడ్డి (ప్రొద్దుటూరు) :- పోతురెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఎత్తు పెంచడానికి పరిశీలించాలని ఇదివరకు జరిగిన లెజిస్లేటర్స్ సమావేశములో అన్నారు. దాని విషయం ఏమి చేశారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- హెడ్ రెగ్యులేటర్ నిర్మాణము దాదాపు పూర్తి అయినట్లు జ్ఞాపకము. మిట్టకండాల డీప్ కట్‌కు టెండర్స్ పిలవడం జరిగింది. ఆ ఫైల్ సర్క్యులేషనులో వుంది.

శ్రీ ఎం. వి. రమణారెడ్డి :- శ్రీశైలం డామ్ క్రెస్ట్ గేట్స్ ఏర్పాటైన తరువాత రెగ్యులేటర్ కెపాసిటీ పెంచడం కష్టము కాబట్టి అది పూర్తి కాకుండా తక్షణమే చేయాలని అంటే అంగీకరించినట్లే కన్పించింది. ఏదైనా ఫర్దర్ ప్రొగ్రెస్ వుందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- హెడ్ రెగ్యులేటర్ పూర్తి అయినట్లు నాకు గుర్తు. రమణారెడ్డిగారి సలహా ప్రకారం క్రెస్ట్ గేట్స్ పూర్తి చేసాం.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :- 17వ తేదీనాడు ముఖ్యమంత్రిగారిని ఆల్ పార్టీ మెంబర్స్ కలిసాం. కృష్ణా జలాలు తెలుగు గంగ ఏమిటనేది అర్థము కావడం లేదు, అసెంబ్లీని దార్క్‌లో పెట్టారు. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మాకు రావసిన కృష్ణా జలాల వాటా పరిస్థితి ఏమిటి ? మద్రాసుకు నీరు తీసుకుపోరారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు 2 కి మీ. లలో నిప్పువాగు వుంది. అక్కడ నుంచి కృష్ణా వాటర్ కుందూ రివర్‌లో పడి నెల్లూరుకు వెడుతుందని మంత్రిగారికి తెలుసు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందనే ఆందోళన వుంది. దానివల్ల కడపలో ఫైరింగ్ జరిగింది. దీన్ని సీక్రెట్‌గా ఎందుకు పెడుతున్నారో అర్థం కాదు. ముఖ్యమంత్రి గారు 10 రోజులలో లెజిస్లేటర్స్‌కి నోట్ సర్క్యులేట్ చేస్తామన్నారు. 10 రోజులన్నారు. అది నెల అయింది. ఇప్పుడు వారం గడిచింది. ప్రజలు ఆందోళనను ప్రారంభించక ముందే కృష్ణా జలాలు రాయలసీమకు ఎంత వస్తుంది, తెలంగాణాకు ఎంత వస్తుంది అనేది నిర్దుష్టముగా శలవిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- ఏప్రిల్ ఫస్ట్ వీక్‌కి నోట్ తయారవుతుంది. తప్పకుండా యిస్తాం.

10-00 a. m. శ్రీ కె. నాగార్జునరెడ్డి :- కృష్ణ నీటిని నెల్లూరుకు తీసుకువెళ్లము, పెన్నలో వున్న మిగులు నీటిని నెల్లూరుకు తీసుకువెడతామని మంత్రిగారు చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ చెప్పింది ఏమిటంటే ....

మిస్టర్ స్పీకర్ :, మంత్రిగారు నోటు యిస్తామన్నారు కదా. అప్పుడు యీ విషయాలన్నీ చర్చించుకోవచ్చు.

SRI K. NAGARJUNA REDDY : There are number of statements coming daily from different quarters. Why are you keeping the Legislators and the public in dark ?

శ్రీ ఎన్. వి. సుబ్బారెడ్డి (ఆళ్లగడ్డ) :- ఇది రాయలసీమ ప్రజలకు చావు బ్రతుకుల సమస్య. హెడ్ రెగ్యులేటర్ వద్ద పని జరుగుతున్నది. దానిని పెంచకపోతే భవిష్యత్తులో రాయలసీమలో నీటి వసరులు పెంచడానికి, రైతులకు సహాయపడటానికి అవకాశం వుండదు కనుక దానిని పెంచటానికి చర్యలు తీసుకుంటారా ? అలాంటి నిర్దుష్టమైన హామీ యిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం జరుగుతుంది.

శ్రీ ఎమ్. వి. రమణారెడ్డి :- ఇదివరకు వున్న డిజైన్ కెపాసిటీ కాకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దాని డిజైన్ మార్చి కెపాసిటీని పెంచాలి. అలా పెంచుతారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దానిని పరిశీలిస్తాము.

శ్రీ సి. హెచ్. రామకృష్ణా రెడ్డి (పాణ్యం) :- ఔక్ గ్రామంలో రిజర్వాయర్ వుంది. మొదటి ప్లాను ప్రకారం అక్కడ 2 టి. ఎమ్. సి. వాటర్ రిజర్వ్ చేస్తామన్నారు. దాని యిప్పుడు రివైజ్ ఎస్టిమేషన్ ప్రకారం అఫ్ టి. ఎమ్. సి. కి తగ్గించారు. అలా తగ్గించడం వల్ల నీరు పారుదల అయ్యే భూమి తగ్గుతుందా ? నాకు తెలిసినంత వరకూ అలా తగ్గించడం వల్ల లక్ష 50 వేల ఎకరాలు తగ్గుతుంది. కాబట్టి అసలే అది దుర్భిక్ష ప్రాంతం కనుక, అలా తగ్గించడం అన్యాయం కనుక మొదట అనుకున్న ప్రకారం 2 టి ఎమ్. సి. వాటర్ రిజర్వ్ చేస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- దీనికి 19 టి. ఎమ్. సి. రైట్ బ్యాంక్ కెనాల్ క్రింద కేటాయించడం జరిగింది. లక్ష 90 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది. గోరకల్లు, ఔకు రిజర్వాయర్స్ దీనిలో వున్నాయి. ఇప్పుడు తగ్గించినట్లు నావద్ద దాఖలా లేదు.

శ్రీ సి. హెచ్. రామకృష్ణారెడ్డి (పాణ్యం) :- నేను స్పెషల్ ఇంజనీర్ శివ రామకృష్ణయ్యగారిని అడిగితే అఫ్ టి. ఎమ్. సి. కి తగ్గించడం జరిగిందని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు లేదంటున్నారు. ఔకు రిజర్వాయర్‌లో ఎంత రిజర్వ్ చేస్తారు ? ఎంత పారుదల అవుతుంది ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- శివరామకృష్ణయ్యగారు తెలుగుగంగకు సంబంధించిన వారు, రైట్ బ్యాంక్ కెనాల్‌కు కపూర్ ఛీఫ్ ఇంజనీరు. వారికీ వీరికీ సంబంధం లేదు. ఔకు రిజర్వాయర్ కెపాసిటి ఎంతో నాకు తెలియదు.

శ్రీ ఎమ్. వి. రమణారెడ్డి :- శాసనసభ మీటింగ్ నాటికి పోతురెడ్డిపాలెం హెడ్ రెగ్యులేటర్ డిజైనింగ్ పూర్తి అయింది, దానిలో ఎక్స్‌ట్రా కెపాసిటీ యిచ్చి వుండవచ్చు. నేను దానిని గురించి అడగడం లేదు. ఫర్దర్ యింప్రూవ్‌మెంట్ ఆఫ్ ది కెపాసిటి ని గురించి యీ రోజు ప్రత్యేకంగా కోరడం జరుగుతున్నది, దానిపై స్టెప్స్ తీసుకోటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా అని అడిగాను. దానికి సమాధానం యివ్వడం లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఎక్స్‌ట్రా డిస్చార్జ్ హెడ్ రెగ్యులేటర్ ద్వారా పంపించే విషయం తప్పకుండా ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :- గోరకల్లు, బొప రిజర్వాయర్లు రైట్ బ్యాంక్ రైట్ కెనాల్ క్రింద వున్నాయన్నారు. దానిని మైలవరం వరకూ పొడిగిస్తున్నారా ? కృష్ణా నీటిని మైలవరం డ్యామ్‌కు సప్లయి చేస్తున్నారా లేదా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఇది 1981 లో ఎప్రూవ్ అయింది. బహుశా సిద్దారెడ్డిగారి కాలంలో ఎప్రూవ్ అయినదనుకుంటాను. మైలవరం, పాపాగ్ని, బుగ్గ లంక ద్వారా దీనిని పొడిగిస్తే బాగుంటుందని ఆలోచనలో వుంది. కమలాపురం, కడప ఏరియాలకు యిస్తే బాగుంటుందనే ఆలోచన వుంది. వీటన్నిటికి సంబంధించి ఒక నోటు ఏప్రెల్ నెల మొదటి వారంలో సభ్యులకు అందచేయడం జరుగుతుంది.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి (రాయదుర్గం) :- తెలుగుగంగ కెనాల్ నుండి కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు నీరు పోతున్నది కాని అనంతపురం జిల్లాకు పోవ డం లేదు. మొన్న ముఖ్యమంత్రిగారు నిజామాబాద్ వచ్చినప్పుడు 400 అడుగుల లిఫ్ట్ ఇరిగేషన్ తప్పకుండా అమలు చేస్తామని హామీ యిచ్చారు. అనంతపురం జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని దానిని గురించి ఆలోచిస్తారా ? తుంగ భద్ర నుండి అనంతపురంకు నీరు యిచ్చే అవకాశం వున్నదా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- తెలుగుగంగ నీరు అనంతపురంకు రాదు. దానికి ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలనేది ప్రభుత్వ ఆలోచనలో వుంది, రిపోర్టు తయారవుతున్నది. రాయలసీమ శాసనసభ్యులకు ఏప్రెల్ మొదటివారంలో అందచేస్తాను.

శ్రీ ఎమ్. వెంకట్రామ నాయుడు (చంద్రగిరి) :- తెలుగుగంగ, శ్రీ శైలం కుడి కాలువ కూడా చిత్తూరు జిల్లాకు రాదు. తుంగభద్ర ఎక్స్‌ట్రా వాటర్ తీసుకురావ డానికి 18-1-84 న సెక్రటేరియేట్‌లో మీటింగు పెట్టినప్పుడు అప్పటి సి. ఇ. తిరు నారాయణగారు ఒప్పుకున్నారు. ఇప్పుడు చిత్తూరు జిల్లాకు నీరు అందించటానికి ప్రభు త్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- తెలుగుగంగ చిత్తూరు జిల్లాలో 40 వేల ఎక రాలకు పారుతుంది. మిగిలిన ప్రాంతానికి ఏవిధంగా నీరు సరఫరా చేయాలి, తుంగభద్ర నుండి చేయాలా మరొక మార్గం ద్వారా చేయాలా అనేది ఇంజనీర్ల పరిశోధనలో వుంది. దానిగురించి ఒక నోటు తయారవుతున్నది. అది ఏప్రెల్ నెల మొదటివారంలో యిస్తాము. రాయలసీమ గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. ఏ విధంగా నీరు పారించాలనేది ఆలోచనలో వుంది నోటు యిచ్చిన తరువాత విషయాలు మాట్లాడదాము.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :- అధ్యక్షా, అసలు ప్రజలను అసెంబ్లీని మధ్య పెడు తున్నారు. తెలుగుగంగ అనేది మద్రాసుకు నీరు తీసుకుపోతుంది, మనకు యిన్ని

ఎకరాలు వస్తుంది దాని ద్వారా అంటున్నారు, 17 వ తేదీనాడు అఖిలపక్ష కమిటీ ముఖ్య మంత్రిగారిని కలిసింది. ఛీఫ్ ఇంజనీరు, సెక్రటరీలతో రెండున్నర గంటలు చర్చలు జరిపాము. పది రోజుల్లో నోటు తయారుచేసి అందరికి సర్క్యులేట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు, నిర్దుష్టంగా చెప్పారు పదిరోజులు అని, 29 వ తేదీ లోపల అది రాకపోతే మేము ఆందోళన ప్రారంభిస్తామని అఖిల పక్ష కమిటీ చెప్పింది.

You want the agitation to come or you want to clarify. అది చెప్పండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- వారు 29 వ తేదీ అంటున్నారు. నేను ఫస్ట్ వీక్ అంటున్నాను. రెండు రోజుల తేడా. పెద్ద తేడా ఏమీ లేదు. ఏ పరిస్థితులలోను ఫస్ట్ వీక్‌లో నోటు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## L. A. Q. POSTPONED FROM 27—2—1984

## ASSISTANCE TO SAVARA COMMUNITY OF GIRIJANS OF PARLAKIMIDI

2583 (E) : Sri B. Sammaiah : Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that 80% of the people living in Parlakimidi belonging to the Savara Community of Girijans, are facing many hardships without getting any help from the Government as no Govt. Officials visited the place so far ;

(b) whether the Government will take steps atleast now to send a special officer to that place to enquire about the conditions of the Girijans there and extend required assistance to them ; and

(c) if so, the steps proposed to be taken by the Government ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి)

(ఎ) అవునండీ. మన రాష్ట్రానికి చెందిన 45 సభ్యులుగల 17 ఆదివాసీ కుటుంబాలు 10-15 సంవత్సరాల క్రితం ఒరిస్సా రాష్ట్రంలోని పర్లాకిమిడిలో స్థిరనివాసమేర్పరచుకున్న మాట నిజమే. వారు అక్కడ జీవనాధారాలేవీ లేకుండా కూలీలుగా పనిచేస్తూ జీవితం గడుపుతున్నారు. పర్లాకిమిడి ప్రాంతం ఒరిస్సా రాష్ట్రంలో ఉండటంవల్ల, మన రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఎవరూ ఆ ప్రాంతాన్ని సందర్శించలేదు.

శ్రీకాకుళంలోని జిల్లా ఆదివాసీ సంక్షేమ శాఖ అధికారి, పాతపట్నం తహసీల్దారు పర్లాకిమిడి ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఉన్న గిరిజనుల

స్థితిగతులను గురించి విచారణ జరిపారు. గిరిజనులు తమ ఇబ్బందులను తొలగించి, సహాయం అందించవలసిందని మన రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించు కొన్నట్లు విచారణలో వెల్లడి అయింది.

(సి) పర్లాకిమిడిలోని గిరిజనులు మన రాష్ట్రానికి రావటానికి సిద్ధంగా ఉన్నారని తెలిసింది. మన రాష్ట్రంలోని ఏదేని గ్రామంలో వారికి ఇళ్ళస్థలాలను కేటాయించి అందులో ఇండ్లు నిర్మించి ఆర్థికంగా గిట్టుబాటు అయ్యే కార్యక్రమాలు చేపట్టేపక్షంలో అందుచేత, పాలకొండ రెవిన్యూ డివిజినలు అధికారి ఈ విషయంలో అవసరమైన చర్య తీసుకుంటున్నారు.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :- అధ్యక్షా, పర్లాకిమిడి అంటే మన రాష్ట్రం యొక్క బార్డరు విలేజికి సంబంధించినటువంటిది. అక్కడికి కొంత మంది అధికారులు సందర్శించారని మంత్రిగారు చెప్పారు. పర్లాకిమిడి యివతల ప్రక్కన అవతల ప్రక్కన వున్న గిరిజనుల జీవన పరిస్థితులు మాత్రము ఒకే రీతిగా వున్నవి. ఇంతవరకు ఏ అధి కారి కూడా సందర్శించ లేదు. బహుశః యీ ప్రశ్న వచ్చిన తరువాత సందర్శించి వుంటారు. వారి కోరికలు ఏమిటి ? వారి కొరకు చేపట్టిన కార్యక్రమాలు ఏమిటో మంత్రిగారు చెప్పలేదు. ఇప్పటికైనా వారు చాలా నికృష్టమైనటువంటి జీవితం గడుపు తున్నారనేది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. మరి అలాంటప్పుడు వారి గురించి ప్రత్యే కంగా శ్రద్ధ తీసుకోని వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఏ రక మైనటువంటి చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఇంతకుముందే గౌరవ సభ్యులకు మనవి చేశాను. అక్కడ 45 మంది గల 17 కుటుంబాలు వుండడం జరిగింది. ఎటువంటి రిప్రజంటేషను వారు మనకు పంపించ లేదు.. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి - వారు వుండేది ఒరిస్సాలో. ఇది వచ్చిన తరువాత తహసిల్దారు, ట్రైబల్ వెల్ఫేరు ఆఫీసరు అక్కడికి వెళ్లి ఎంక్వయిరీ చేసిన తరువాత వారికి ఆంధ్ర ప్రదేశ్‌లోని పాతపట్నం తాలూకాలో ఎక్కడైనా మూడు వేల రూపాయల యిండ్ల స్కీము తీసుకొని హౌసింగు కాలనీ ఏర్పాటు చేయాలనే వుద్దే శం ప్రభుత్వానికి వుంది. వారి ఆర్థికాభివృద్ధికి లోన్స్ రూపేణ డబ్బు మంజూరీ చేయా లనే వుద్దేశము ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్నం-1) :- వారి నుండి మన రాష్ట్ర ప్రభుత్వానికి ఏదైనా రిప్రజంటేషను వచ్చిందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఎటువంటి రిప్రజంటేషను మన రాష్ట్ర ప్రభు త్వానికి రాలేదు.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :- అధికారులు పర్లాకిమిడికి వెళ్లి వివరాలు తెచ్చారంటున్నారు. దేని గురించి వెళ్లారు. వారికి వున్నటువంటి సాధకబాధకాలు ఏమిటి? ఆ ఏరియా ఆంధ్ర ఒరిస్సా బార్డరు, అది ఒరిస్సాలో ఎంత వుంది? ఆంధ్రలో ఎంత వుంది? అధికారులు అక్కడికి వెళ్లి వివరాలు తెచ్చారన్నారు. అయిదారు సంవత్సరాల నుంచి అక్కడ వారి ఆందోళన వుంది. ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్పష్టమైనటువంటి ఆదేశాలు యిచ్చి అక్కడ వున్నటువంటి గిరిజనులను ఆదుకుంటారా? లోన్స్ శాంక్షను గురించి రెండు మూడు సంవత్సరాలనుండి అడగడం జరిగింది. వారికి ఎలాంటి సదుపాయం జరుగలేదు. నిర్దుష్టమైన కాలనిర్ణయం పెట్టి వారికి ప్రయోజనం చేకూర్చడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- 45 మందిగల 17 కుటుంబాలవారు అక్కడ ఒరిస్సాలో వున్నారు. వారు ఒక రిప్రజెంటేషను రూపములో గాని యింకొక విధంగా గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేయ లేదు. అయితే ఒక మాట వాస్తవం. ఈ ప్రశ్న వచ్చిన తరువాత తహసిల్దారు, ట్రైబల్ వెల్ఫేరు ఆఫీసరు అక్కడికి వెళ్లి ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఎంక్వయిరీ చేసిన తరువాత అక్కడ వున్న 45 సభ్యులతో కూడిన 17 కుటుంబాలవారు ఆంధ్ర రాష్ట్రానికి తరలి రావడానికి ఒప్పుకున్నారు. మీరు ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తారా అని అడిగితే వస్తామన్నారు. ఒరిస్సాలో కూడా వారు కూలి చేసుకొని బ్రతుకుతున్నారు. అయితే వారు నివసించడానికి గృహ నిర్మాణ పథకము చేపట్టాలనేది చూస్తున్నాము. పాతపట్నం తాలూకాలో మూడువేల రూపాయల ఇండ్ల కార్యక్రమాన్ని చేపట్టి అలాగే లోన్స్ రూపేణ వారికి కొంత డబ్బు మంజూరీ చేసి వారి కాళ్లమీద వారు నిలబడేట్లు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుంది. సాధ్యమైనంత త్వరలో యీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :- ఇండ్లు కట్టిస్తామంటే ఒరిస్సా నుండి ఆంధ్రకు చాలా మంది వస్తారు. అందులో ఒరిస్సా బార్డరు ఎంత? ఆంధ్ర బార్డరు ఎంత?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన వారిని అడిగినప్పుడు వారు ఒరిస్సా నుండి యిక్కడికి వస్తామన్నారు.

శ్రీ టి. సీతారాం :- ఇండ్లు కట్టిస్తామంటే చాలా మంది రావడానికి సిద్ధంగా వున్నారు. అందరికి కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? అధికారులు వెళ్లి అక్కడ ఏమి తెలుసుకున్నారు. ఇన్నాళ్లు తెలుసుకోకపోవడానికి కారణాలు ఏమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఒరిస్సాలో వున్నవారిగురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎట్లా టేకప్ చేస్తుంది? వారు అక్కడ వున్నట్లు తెలియదు. తరువాత తెలుసుకొని అధికారులు వెళ్లి అడిగితే అక్కడి నుండి యిక్కడికి మైగ్రేట్ అయ్యేదానికి ఒప్పుకున్నారు.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ ప్రశ్న వేసిన తరువాత అధికారులు అక్కడికి వెళ్లడం వారి స్థితిగతులు చూడడం జరిగింది. ప్రభుత్వము కూడ సానుభూతితో సహాయం చేయాలనే ఉద్దేశములో వుంది, గృహ నిర్మాణ పథకం కూడ చేపట్టడానికి సిద్ధంగా వుందని మంత్రిగారు చెప్పారు. సంతోషం. వారు కూడా రావడానికి సిద్ధంగా వున్నారు. ప్రభుత్వం సహాయం చేయడానికి సిద్ధంగా వుంది. ఈ కార్యక్రమాలను ఎప్పటివరకు పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- సాధ్యమైనంత త్వరలో వారికి యీ సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

## EVASION OF TAXES

220—A

S. N. Q. No. 4326- V : Sarvasrı K. Srinivasarao, (Unguturu) K. Vidyadhar rao, (Chantalapudi) Ch. Venkateswara Rao, (Tanuku) Vasantha Nageswaraıao, G. Syama Rao, (Palakonda) Will the Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that the Commercial Tax Officer, Eluru has seized lorry tyres and tube sets of Modi and other companies brought from Selvasa, a place in Union Territory of Goa in the last quarter of 1983 and in January, 1984 ; and

(b) if so, action taken by Government to levy sales-Tax thereon and to plug the loopholes in evasion of taxes due to State Government ?

ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ ఎస్. భాస్కరరావు)

(ఎ) అవునండీ.

(బి) ఆ విషయం ఇంకా దర్యాప్తులో వుంది.

శ్రీ వి. నాగేశ్వరరావు :- రాష్ట్ర ప్రభుత్వం 1983-84లో బడ్జెట్టు లో యీ సేల్స్ టేక్స్ పెంచడం వల్లనే మన రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయం తగ్గడం, యీ టైర్లు, ట్యూబులు, యిదే కాకుండా ఛాసెస్‌లు కూడా గత సంవత్సరములలో యేవైతే అమ్ముడుపోయినాయో ఆ విధంగా అమ్ముడుపోవడం లేదు. "కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక కూడా పోయినట్లుగా" అసలు వస్తుందన్న ఆదాయం కూడా రాకుండా పోయింది. మనము యేదైతే పెంచినామో వీటన్నింటి మీద టైర్లు, ట్యూబులు, ఛాసెస్‌లు మీద ఆ పెంచిన దానిని ఉపసంహరించుకుంటే గతంలో వచ్చే ఆదాయం అయినా వస్తుంది. గతములో వచ్చిన ఆదాయం యెంత? ఇప్పుడు తగ్గిన ఆదాయం యెంత? మంత్రిగారు దీనిపైన పునరాలోచన చేసి వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఈ ఛాసెస్ గురించి మొన్ననే యిదే హవుస్‌లో గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. దీనిని తగ్గించి వేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో కంటె కూడా యిక్కడ తగ్గించినాము. ఇక్కడనే బండ్లు కొనేటట్లు వీలు కల్పించడం జరిగింది. ఈ టైర్లు, ట్యూబులు విషయంలో కూడా 10 పర్సెంటు నుంచి 9 పర్సెంటుకు తగ్గించడం జరిగింది. అయినప్పటికీ కూడా యేమి చేస్తున్నారంటే, గోవాలోని సెలివాసలో టేక్స్ లేదు. అందుకని అక్కడనుంచి యీ గుడ్స్ అన్నీ కన్‌సైన్ చేయించి యిక్కడ ఎవరూ లేని పేర్లతో వేరే వారి పేర్లు పెట్టి యిక్కడకు పంపించడం, ఆ విధంగా పంపించినవి విశాఖపట్టణంలోను, హైదరాబాదులో మన అధికారులు రెయిడ్ చేయించి పట్టుకోవడం జరిగింది. అది దగ్గర దగ్గరగా రూ. 1 కోటి 80 లక్షల దాకా విలువ గల్గిన వస్తువులు అంటే 19 లక్షల 20 వేల రూపాయలు దాకా మనకు టేక్స్ ఎగకొట్టే అవకాశం వున్న వస్తువులను పట్టుకోవడం జరిగింది. ఈ వస్తువులు యెవరివి అని ప్రశ్నిస్తే ఆ ఎడ్రస్‌లు యిచ్చినవి, చూస్తే ఆ ఎడ్రస్ వున్న వారు యిక్కడ లేనేలేరు. ఊరికే వారేదో నామకః ఎడ్రస్ పెట్టి పంపించబడినవే. కనుక యివి టేక్స్ లేనిచోట నుంచి తెచ్చిన దొంగవస్తువులు. ఇవి ఏలూరులో పట్టుకోవడం జరిగింది. వాస్తవానికి యితర రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలో యీ టైర్లు, ట్యూబులు మీద యెక్కువ లేదు. మొన్న నెలనుంచి అక్కడ సెల్‌వాసాలో సెంట్రల్ గవర్నమెంటు యీ టేక్స్ వేయడానికి నిర్ణయం చేసినారు. కనుక ముందు ముందు కూడా యిటువంటివి జరగకపోవచ్చునని భావిస్తున్నాము.

శ్రీ వి. నాగేశ్వరరావు :- 1983-84 సంవత్సరానికి ముందు మన రాష్ట్రంలోకి యివి యిట్లా సెల్వాసా నుంచి వచ్చేవి కాదు. ఇక్కడ టేక్స్ పెంచిన తర్వాతనే మన లారీ యజమానులు అక్కడకు పోయి కొనుక్కోవడం ఆనవాయితీ అయింది. గత సంవత్సరం మన ఆదాయం అంతకు ముందు సంవత్సరం ఆదాయం కన్నా తగ్గిందా? లేదా? అదేరకంగా టైర్లు, ట్యూబులు అంతకు ముందు సెల్వాసా నుంచి తీసుకువచ్చేవారు కాదు. 1983-84 లోనే తీసుకురావడం జరిగింది. ఇతర రాష్ట్రాల కంటె మన టేక్స్ తక్కువ వుందని అన్నారు. మన భారతదేశంలో ఎక్కువగా లారీలు వున్నటువంటి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్పెషలీ కోస్తా ఆంధ్రా విజయవాడలో వీరి సదుపాయం కోసం దిగుబడి కాకుండా అందుబాటులో వుండేదానికోసం యీ టైర్లు, ట్యూబులు యితర వాటిపైన అమ్మకం పన్ను తగ్గించేదానికి తక్షణ చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇప్పటికే యీ ఛాసెస్‌ల మీద ట్యాక్ తగ్గించడం జరిగింది. ఈ టైర్లు, ట్యూబులది యీ సమావేశం పూర్తి అయ్యే లోపల ఆ విధంగా యెందుకు జరుగుతున్నదో మరల ఎగ్జామిన్ చెయిస్తాను. నాకు తెలిసినంతవరకు అటువంటిది జరగడం లేదు. ఇది కేవలం అక్కడ టెక్స్ లేదు కనుక అక్కడనుంచి తీసుకొనివచ్చి యిట్లా చేసినారని నా యిన్ఫర్మేషను. నేను తప్పకుండా ఆలోచన చేస్తాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ (సిద్ధిపేట) :- ఇది slightly different question యింతకు ముందు ఫైనాన్స్ మినిష్టరుగారు యిక్కడ సభలో యెన్నోసార్లు చెప్పడం జరిగింది, రీరోలింగ్ మిల్స్ విషయంలో. మాకు వచ్చినటువంటి రిప్రిజంటేషను యేమిటంటే యిప్పటివరకు వారి అధికారులు వారిని డిస్పోజ్ చేయనివ్వకుండా యినస్ట్రక్షన్స్ రాలేదని చెప్పడం జరుగుతోంది. నిన్న కూడా మాకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ప్రభుత్వం నడిపేది అధికారులా? మంత్రివర్యులా? ఏదైనా కన్సెసన్స్ యిచ్చినప్పుడు

The grace should not be lost.

SRI N. BHASKARA RAO : I understand the difficulty. Government has already taken a decision, Cabinet has taken a decision, to impose only single point tax. I don't know why the officers are behaving like this. If it is not lifted by this evening, I will take necessary action against the officers. The Government has already taken a decision and informed the authorities concerned.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ సీల్ చేస్తారన్న మాట వాస్తవమే అని, యీ విషయం పరిశీలనలో ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాలలో యెక్కడయితే టేక్స్ తక్కువగా ఉందో అక్కడ వాటిని కొనుక్కొని యిక్కడకు తీసుకొని రాకూడదనే నిబంధన ఉందా? అటువంటి నిబంధన లేనప్పుడు బయట నుంచి యిక్కడకు తీసుకొని వచ్చేదానికి స్వేచ్ఛ ఉంది కదా? దీనిని ఎదుర్కొనాలంటే ఉన్న మార్గం యేమిటంటే కాంపిటీషన్‌గా వారితో పాటు మనము టేక్స్ తగ్గించుకోవడం తప్ప వేరే మార్గం లేదు. కనుక ప్రభుత్వం యీ పని చేస్తుందా? లేకపోతే బయట రాష్ట్రాలనుంచి టేక్స్ తక్కువ ఉన్నప్పటికీ కూడా అక్కడ కొనకూడదని, కొనినా కూడా యిక్కడకు తీసుకురాకూడదనే నిబంధన యింతకు ముందు లేకపోతే యిప్పుడయినా ప్రవేశపెడుతుందా? ఇప్పుడు యిది పట్టుకున్న తర్వాత విచారణ చేయదానికి యెవరికి ఎన్‌ట్రెస్టు చేసినారు?

What is the agency that has enquired in to this ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- కమర్షియల్ అథారిటీస్‌కు యీ రెయిడింగ్ అథారిటీ ఉంది. వారు ఎక్కడయినా యీ లోపాలు జరిపినపుడు ఆఫీసర్స్‌ను వెంటనే పంపించి చెకప్ చేసుకుంటారు. ఏలూరులో 6-1-1984న రెండుసార్లు యిన్స్పెక్టు చేసినారు. 60 టైర్లు 32 ట్యూబులు 32 ఫ్లేప్స్ దొరికినాయి. రూ. 2 లక్షలు దాకా విలువగల వస్తువులు దొరికినాయి. అట్లాగే హైదరాబాదులో కూడా 29-12-1983న 10-2-1984న, 15-3-1984న యిన్స్పెక్టు చేసినారు. 220 ట్యూబులు దొరికినాయి. రూ. 50 లక్షలు దాకా ఖరీదైన వస్తువులు దొరికినాయి. ఈవిధంగా విశాఖపట్టణంలో 27-2-1984న యిన్స్పెక్టు చేసినారు. దీనికి 249 దొరికినాయి. దీని ఖరీదు రూ. 9 లక్షలు దాకా వుంటుంది. ఇదెందుకు మనవి చేస్తున్నానంటే యివి యెవరి పేరు లేకుండా అసలు టేక్స్ లేకపోవడం వచ్చినాయి.

ఇప్పుడక్కడ నుంచి వచ్చే వస్తువులు ఆనాడు యితర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవచ్చును, అమ్ముకోవచ్చును. మన టేక్స్ స్ట్రక్చరు యెక్కువగా ఉందని మీరంటున్నారు. నేను ట్యాక్స్ గురించి మరల ఆర్డరు వేసి ఆలోచన చేయిస్తానని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- మంత్రిగారి సమాధానం ప్రకారంగా

One thing is clear. That does not Prohibit to bring these articles from the other States if there is less tax or no tax.

దీనిలో యీ పర్టిక్యులర్ కేసులో పట్టుకున్నామని అంటే యిది యెవరిదో తేలాలి. వారి పేరు లేదు కాబట్టి యీ వస్తువులను సీల్ చేసినామంటున్నారు. నేను యేమంటున్నానంటే యెవరి పేరు లేకుండా వస్తువులు యే విధంగా ట్రాన్స్‌పోర్టు చేయబడుతాయి.

There should be some name whether it is fictitious or some other name.

ఎవరి పేరుతో యివి బుక్ చేయబడినాయి ? ఊరికే ఎత్తుకొనిపోయి లారీలో వేయరు కదా? ఇవి యేదో ఒక గోడౌన్‌లో దొరికి ఉండాలి. ఏదో ప్రాంతంలో దొరికి ఉండాలి: అవి యెవరికి సంబంధించిందో యీ పాటికే ప్రభుత్వానికి తెలిసి ఉండాలి కదా ?

Sri N. Bhaskara Rao :-

Transport Corporation of India, Hyderabad

Economic Transport Corporation, Eluru

South Eastern Roadways, Vizag

Commercial goods and Transport Company, Vizag

Freight Carriers, Hyderabad.

ఈ ఐదు కంపెనీలకు ఫిక్టీషియస్ పేర్లతో వచ్చినాయి.

శ్రీ కె. విద్యాధరరావు :- వెంకయ్యనాయుడు గారు అడిగినారు. వీరన్నట్లు యితర రాష్ట్రాలలో కంటె మన టేక్స్ తక్కువ ఉంది. కనుక అక్కడ నుంచి మన రాష్ట్రం లోకి తీసుకురాకుండా ఉండడానికి తగిన ప్రికాషన్స్ యే విధంగా తీసుకుంటారు. సెల్వాసా అనే గ్రామం నుంచి మనకు స్మగుల్ అవుతున్న గూడ్స్ వాచెస్, టైర్స్, ట్యూబ్స్ కాకుండా డీసిల్ ఆయిల్, లిక్కర్ వీటి మీద ప్రభుత్వం యే చర్య తీసుకున్నది? తీసుకో బోతున్నది?

శ్రీ ఎన్. భాస్కరరావు :- అన్ని ప్రాంతాలలో మన చెక్‌పోస్టులు ఉన్నాయి. ఇవి రెయిడ్ చేయడానికి అధికారం యిస్తూ, మన యిన్వెస్టిగేషను ఆఫీసర్స్ ఉన్నారు. కనుక వీరు తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటారని మనవిచేస్తున్నాను. అక్కడ టేక్స్ లేని కారణంగా యిక్కడకు తెచ్చుకున్నారు. వాటి గురించి అఫిక్టీషర్స్‌ను అడిగితే అవి మావి కావని అంటున్నారు. అందుకని అవి కాన్ఫిస్కేట్ చేసినాము.

## PROMOTIONS IN IRRIGATION DEPARTMENT IN VIOLATION OF THE SENIORITY FIXED

10-30 a.m.

220-B

S. N. Q. No. 4326-0 : Sarvasri Nallapareddi Chandrasekhra Reddi ( venkatagiri ) S. Prakasam; ( sullurpet ) M. Adinarayana Reddy; ( Kandukur ) J. Masthanayya; ( Gudur ) K. Kala Venkata Rao; ( venukur ) will the Minister for works be pleased to state:

(a) Whether it is a fact that inspite of fixing specifically the seniority between the limited recruitment candidates ( Scheduled-Casts ) recruited in pursuance of memo. No. 4665/Ser. IV/79-8/14-8-81 of Irrigation Department, the Assistant Executive Engineers regularised under G. O. No. 647 and the up graded supervisors, some of the up graded Supervisors, who are juniors have been pro moted in violation of the seniority fixed;

(b) the reasons for not- implementing the policy of the Government;

(c) whether it is also a fact that the Asst. Executive Engineers in zones I to IV have been subjected to grave injustice thereby;

(d) the reasons for not implementing the order issued by the High Court on 3-2-1984 regularising the seniority so far: and

(e) the objection for filling up of the remaining vacant posts with the Limited recruits, who are seniors?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :-

(ఎ) లేదండి. 14-9-1979 తేదీన ప్రధాన పరిపాలన శాఖ ఎంఎస్. నెం. 647 జి. ఓ. క్రింద తమ సర్వీసులు రెగ్యులరైజ్ అయిన అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను షెడ్యూలు కులాల వారికి చెందిన లిమిటెడ్ రిక్రూటు మెంటు ద్వారా నియమితులైన అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు జూనియర్లయిన అ ప్గ్రేడెడు సూపర్వైజర్లను సీనియారిటీని ఉల్లంఘిస్తూ ప్రమోటు చేయడం జరగలేదు.

(బి) (సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

(డి) 14-9-1979 తేదీ ప్రధాన పరిపాలన శాఖ ఎంఎస్ నెం. 647 జి. ఓ, ప్రకారం తను సర్వీసులు రెగ్యులరైజు అయిన జూనియర్ ఇంజనీర్లు అయిన దరఖాస్తు దార్లు ప్రమోషన్ అవకాశాలను పరిశీలించడానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునలు 1-8.1983 తేదీన కొన్ని సూత్రాలను నిర్దిష్ట పరచింది. ఆ సూత్రాలను పాటించవలసిందిగా హైకోర్టు 3-2-1984 తేదీన ఉత్తరువు చేసింది. అయితే, ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునలు జారీచేసిన ఉత్తరువుల మేరకు తయారుచేసిన సీనియారిటీ జాబితాపై ఎట్టి చర్య తీసుకోరాదంటూ సుప్రీంకోర్టు 3-2-1984 తేదీన ఆదేశించింది.

అందువల్ల హైకోర్టు 3-2-1984 తేదీన జారీచేసిన ఉత్తరువులను అమలు చేయవలసి వుం పడలేదు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తేవడం జరుగుతున్నది.

(ఇ) ఖాళీగా వున్న మిగతా పదవులను నియమావళి ప్రకారం భర్తీ చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి (వెంకటగిరి) :- సీనియారిటీని ఓవర్‌లుక్ చేయ లేదని అన్నారు. చేశారని వాళ్లు రెప్రిజెంటేషన్ యిచ్చారు. అది వాస్తవమేనా? దానిపై రిప్లయి యిచ్చారా? ఇప్పుడు రూల్సు ప్రకారం భర్తీ చేస్తామని "ఇ" కి సమాధానంగా చెప్పారు. ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :- ఖాళీ పోస్టులను వీలైనంత త్వరలో భర్తీ చేస్తాము. 1978 లో ఎస్. సి; ఎస్. టి. లకు లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ జరిగింది. తరువాత 647 జి. ఒ. ప్రకారం 79 లో కొంతమందికి సర్వీసెస్ రెగులరైజ్ చేశారు. రెగులరైజ్ అయిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ప్రమోషన్ రాలేదు. వారికి జూనియర్స్ అయిన కొంతమంది అప్‌గ్రేడెడ్ సూపర్‌వైజర్లకు ప్రమోషన్ వచ్చింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :- డిప్లొమా ఇంజనీర్స్ ఎసోసియేషన్ వారు ప్రమోషన్స్ విషయంలో డి. సి. ఇ. జనరల్ వీరాస్వామిగారు అనవసరంగా పాత్ర వహిస్తున్నారని, పెద్ద మొత్తములో లంచాలు తీసుకొని, ఇర్రెగ్యులర్ ప్రమో షన్స్‌కు కారణభూతుడయ్యాడని చెప్పిన మాట వాస్తవమేనా? ఆ ఆరోపణలకు ఏమైనా ఆధారముందా? ఆరోపణలపై ఏమి దర్యాప్తు చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఈ ప్రశ్న జె. ఇ. లకు సంబంధించింది. వారు అడిగింది డిప్లొమా ఇంజనీర్లకు సంబంధించింది. ఇది గ్రాడ్యుయేట్స్ ఇంజనీర్ల కు సంబంధించింది. అయినా జవాబు చెబుతాను. ఇది అప్‌గ్రేడెడ్ జె. ఇ. లకు సంబంధించింది. సూపర్‌వైజర్లని పొరపాటున ప్రశ్నలో పడింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- ఇది ప్రశ్నలో పొరపాటు జరిగిందని మంత్రిగారికి ఎలా తెలుసు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ప్రశ్న వేయడంలో వున్న పొరపాటు. ప్రశ్న చదివితే తెలుస్తుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ప్రశ్నను మీరే తయారు చేశారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- నేను వ్రాయలేదు. ఇది గ్రాడ్యుయేట్స్ గురించిన ప్రశ్న.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- అన్నగారికి తమ్ముడు ఆ మాత్రం సహాయం చేయడంలో పొరపాటు లేదు; క్వశ్చన్ వ్రాయడంలో.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఇది గ్రాడ్యుయేట్స్ ఇంజినీర్లకు సంబంధించింది. డిప్లొమా ఇంజినీర్లకు సంబంధించి లంచము తీసుకొన్నట్లు డి. సి. ఇ. పైన ఆరోపణలు పెట్టలేదు, కొన్ని ఇర్రెగులర్ ప్రమోషన్స్ జరిగాయని పెట్టారు. వారు కోర్టుకు పోయారు. ఆరుగురు డిప్లొమా ఇంజినీర్లకు సంబంధించింది. కోర్టులో వ్యవహారం తేలిన తరువాత చర్య తీసుకొంటాము.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- అసోసియేషన్ వారు మంత్రిగారిని, సెక్రటరీని కలిశారు. డి. సి. ఇ. జనరల్, వీరాస్వామి మీద ప్రత్యేకంగా మొత్తము అసోసియేషన్ వారు ఆరోపణ చేశారు. మంత్రిగారికి చెప్పినట్లు కూడా నాకు చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- మొన్న స్ట్రయిక్ చేశారు; ఆరుగురు డిప్లొమా ఇంజినీర్లు. అసోసియేషన్ వారిని పిలిచాము. వాళ్ల డిమాండ్లలో చాలావరకు కన్సీడ్ చేశాము; ప్రమోషన్స్ తప్ప. అది కోర్టులో వుంది కనుక, జడ్జిమెంట్ వచ్చిన తరువాత చర్య తీసుకుంటాము. దానిలో మిగతావారు తృప్తిపడి హంగర్ స్ట్రయిక్ కాలాఫ్ చేశారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- డి సి. ఇ. వీరాస్వామి పైన చేసిన తీవ్రమైన ఆరోపణలపై ఏమి చర్య తీసుకొన్నారు ? మరి వాళ్ల డిమాండ్సు గురించి చెప్పలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- వారిపై కరప్షన్స్ గురించి మాత్రం రాలేదు. అటువంటి అర్జీ యిస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి (రాపూరు) :- జూనియర్ ఇంజినీర్లను రిక్రూట్ చేసేటప్పుడు మొదట్లో ఏ సంవత్సరము పాసయింది, ఆ సంవత్సరము సీనియారిటీ లిస్టు తయారు చేశారు కదా ? మరల ప్రమోషన్ వచ్చినప్పుడు ఏ సంవత్సరము పాసైందీ లెక్కలోకి తీసుకోకుండా, జాయినింగ్ డేట్‌ను లెక్కకు తీసుకొనడం వల్ల, ముందు పాసయిన వాడు వెనక్కి వెళ్లడం, వెనక పోయిన వాడు ముందుకు రావడం వచ్చే ప్రమాదం వుంది. జాయినింగ్ డేట్‌ను లెక్కలోకి తీసుకోవడం అన్యాయం. దగ్గరలో వున్నవాడు త్వరలో వచ్చి జాయిన్ కావడానికి, దూరంలో వున్నవాడు లేట్‌గా జాయిన్ కావడానికి 1, 2 రోజులు ఆలస్యము అవడానికి ఆస్కారముంది. దీనిని ప్రభుత్వము పరిశీలన చేయలేదు. ఈ రకంగా ప్రమోషన్ యిచ్చినందుకు అన్యాయం జరిగిన మాట మీ దృష్టికి వచ్చిందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- నా దృష్టికి రాలేదు. అయినా కూడా వారు చెప్పింది పరిశీలన చేయిస్తాను. జాయినింగ్ డేట్ అంటే మరి రూల్సు ఆ విధంగా వున్నాయి. అది కూడా పరిశీలన చేయిస్తాను.

శ్రీ శీలం శిద్ధారెడ్డి :- సర్వీసు కమీషన్ వారు సెలక్షన్ చేసిన తరువాత ఒక రాంకింగ్ లిస్టు తయారు చేస్తారు. అదే లిస్టును సీనియారిటీగా ఫాలో అవుతారు.

ఒకడిపార్టుమెంటులో పనిచేసేవాడు, ఇంకో డిపార్టుమెంటుకు బదిలీ అయ్యాడంటే అతన్ని రిలీఫ్ చేయకపోతే, జాయిన్ కాకపోవడంలో తప్పులేదు. ఆయన జాయినింగ్ డేట్ నుండి సర్వీసు అని అంటున్నారు. అవిధంగానైతే, ఉదా: 40 వ నెంబరులో వున్న వాడు ముందుకు పోతాడు, ముందు వున్నవాడు క్రిందకు వస్తాడు. అందువల్ల సర్వీసు కమిషన్ ఆర్డరు యిదొక పాటరన్. ఈ రాంకింగ్‌ను బట్టి ప్రమోషన్ ఇవ్వాలి. కావలసి వస్తే, జి. ఎ. డి. ని. గానీ, సర్వీసు కమీషన్‌కు గానీ రెఫర్ చేయండి. అయితే సి. ఇ. ఆఫీసులో కొత్త పద్ధతి పెట్టారు. జాయినింగ్ డేట్ తీసుకొంటామని అంటున్నారు. ఇది సారో అయితే వారిది తప్పులేనందునే వారికి శిక్ష వేస్తున్నారన్న మాట. జి. ఓ. ఇస్యూ చేసిన దానిలో చూపిన రాంకింగ్ ప్రకారం ప్రమోషన్ ఇస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- సిద్దారెడ్డి గారు చెప్పినట్లు వరుసక్రమంలోనే చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఎం. ఎల్. ఎ. లు కొంత మంది కలిసి రెప్రజెంటేషన్ ఇచ్చారు. నేను పర్సనల్‌గా సంబంధించిన సెక్రటరీ గారిని, డిప్యూటి సెక్రటరీ గారినీ, కలిసి మాట్లాడాను. కేవలము జాయినింగ్ డేట్‌ను బట్టి సీనియారిటీ చూస్తున్నారు మంత్రి గారి దృష్టికి రాలేదని అంటున్నారు. స్పెషల్‌గా ఎం. ఎల్. ఎ. లు మెమొరాండమును యిచ్చారు. ప్రమోషన్ లిస్టు తయారు కాకముందే ప్రమోషన్స్ యిచ్చారు. మంత్రి గారు తెలియదని అంటే ఎట్లా? స్ట్రిక్ట్‌గా, 1971లో తయారు చేసిన సీనియారిటీ లిస్టు ప్రకారం ప్రమోషన్స్ యిస్తారా?

శ్రీ శీలం సిద్దారెడ్డి :- ఇదివరలో పి. ఎస్. సి, వారు క్యాండిడేట్స్ రాంకింగ్ ప్రకారం లిస్టు తయారుచేసి పంపేవారు. దాని ప్రకారం సీనియారిటీ ఫాలో అయ్యేవారు. ఈ మధ్య 3-4 సంవత్సరాల క్రిందట సి. ఇ. ఆ ఆర్డరును విత్‌డ్రాచేసి, స్వయంగా ఎప్పాయింట్ చేస్తున్నారు. సి. ఇ, ఆర్డరులోని రాంకింగ్‌ని ఫాలోకాలేదు. కావాలంటే స్పెసిఫిక్ కేసులున్నాయి. రాంకింగ్ ప్రకారం ప్రమోషన్స్ యివ్వక తప్పు చేసివుంటే దానిని సవరిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి :- మొదట్లో ఎమర్జెన్సీ సూపర్‌వైజర్స్‌ని రిక్రూట్ చేశారు. అపుడు ఏమి చేశారంటే, లిస్ట్ ఆర్డరులో ఏ సంవత్సరంలో ఎవరు పాసయ్యారో, వాళ్ల వెనుక పాసయినవారిని వరుస క్రమంలో పెట్టుకుంటూ వచ్చారు. ఇపుడు జాయినింగ్ డేట్ అని పెట్టినందువల్ల, ముందు పాసయిన వారు వెనుక పడిపోవడం, వెనుక పాసయిన వాడు ముందుకు రావడం జరిగింది. అన్యాయం స్పష్టంగా కనబడుతున్నది. అందువల్ల ఆ ఉత్తరువులను మార్చివేస్తారా? ముందు పాసయినవాడు జె.ఇ. గానే వుంటున్నాడు. వెనక పాసైనవాడు ఎ.ఇ.గా అవుతున్నాడు. సర్వీసులో జాయిన్ అయ్యేటప్పుడు అబ్జెక్షన్ చేయలేదు. ఇపుడు గట్టిగా అబ్జెక్షన్ చేస్తున్నారు. పునః పరిశీలన చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- జి. ఓ. 647 , 1979లో పాసయిన జి. ఓ. అపుడు జాయినింగ్ డేట్‌ను పెట్టి ఆ లిస్టు తయారు చేశారు. ఇపుడు కోర్టులో వ్యవహారం వుంది. అది పూర్తి అయిన తరువాత పరిశీలన చేయిస్తాను.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :- ఈ ప్రొమోషన్స్‌పు సంబంధించిన సమాచారం మంత్రిగారికి తెలిసినా సభకు అందించడంలేదు. ఇంజనీర్సు యిచ్చిన రిప్రజెంటేషన్స్ ప్రకారంగా క్లియర్‌గా మోనటరీ కన్సిడరేషన్ అనేది ఇన్‌వాల్వు అయి ఉంది. ఇంజనీర్సు యిచ్చిన రిప్రజెంటేషన్ మీద మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు ? ప్రమోషన్స్ చేసినవి ఇంజినీరు ఇన్ ఛీఫ్ చూసారా లేనా అనేది మంత్రిగారు చెప్పాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఇంజనీరు ఇన్ చీఫ్ చూస్తారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- ఇంజనీరు ఇన్ ఛీఫ్‌కు తెలియకుండా ప్రమోషన్స్ జరుగుతున్నాయంటున్నారు.

what prevented the Government and the Minister to enquire in to the allegations? who is the authority that has enquired in to it ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- డిప్లమో ఇంజనీర్సు యిచ్చిన రిప్రజెంటేషన్ మీద ఎంక్వైరీ జరుగుతోంది. నటరాజన్‌గారు ఎంక్వయిరీ చేస్తున్నారు.

శ్రీ శీలం సిద్దారెడ్డి :- ఆ ఇంజనీర్సుకు ప్రొమోషన్ జరిగిన లిస్టు సప్లయి చేస్తే వారికి ఎట్లాగు ఆ సీనియారిటీ ఫిక్స్ చేసారనేది తెలుస్తుంది. కాబట్టి ఆ లిస్టును మంత్రిగారు సభకు అందిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- 647 జి. ఓ 1979 సంవత్సరంలో ఇష్యూ అయింది. అది సర్వీసు రెగ్యులేషన్‌కు సంబంధించిన జి. ఓ. అది డేట్ ఆఫ్ జాయినింగును రెగ్యులరైజ్ చేసిన జి. ఓ. అది పరిశీలించవలసిన అవసరం లేదు. దానిమీద కోర్టుకు వెడితే సుప్రీమ్ కోర్టువారు ఇంటరిమ్ స్టే ఆర్డర్ యిచ్చారు.

SRI M. VENKAIAH NAIDU : I would like to bring to your notice one important question that has taken place....
(interruptions)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఆ జి. ఓ. సర్వీసు కమీషన్‌వారు యిచ్చిన సీనియారిటీ ప్రకారంగా కాకుండా డేట్ ఆఫ్ జాయినింగు ప్రకారం ప్రమోషన్ కల్పించాలని వుంది.

శ్రీ శీలం సిద్దారెడ్డి :- ఆ జి. ఓ. సప్లయి చేస్తే అందులో వున్న విషయాలు మాకు తెలుస్తాయి.

MR. SPEAKER : You can go and verify. It is a public document. (interruptions)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- 647 జి. ఓ. లో అన్నింటిని రెగ్యులరైజ్ చేసారు. సభ్యులు నాదగ్గరకు వస్తే ఆ జి. ఓ. చూపిస్తాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- నేను ఇంపార్టెంటు ఇస్యూ యీ హౌస్‌లో తీసుకురాదలచుకున్నాను. ఆ యిస్యూ లేటు అయితే చాలా నష్టదాయకముగా వుంటుంది. ఇప్పుడు మన రాష్ట్రంలో విచిత్రకరమైన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి వల్ల శాసనసభ యొక్క స్థిరత్వానికి భంగకరంగా వుంది. మన లెజిస్లేచర్ యొక్క పవిత్రత మీద సుప్రీమ్ కోర్టులో తీసుకురావడం జరిగింది.

He was found to be guilty by the House and House had full Powers, excessive powers to punish the culprit however big he may be, however small he may be. Accordingly it took the decision.

ఇప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ....

SRI M. RAGHAVA REDDY : Point of order, Sir.

MR. SPEAKER : I have seen the notice.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇపుడు తమరు అనుమతి యిస్తే మాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER : I did not admit also (interruptions)

SRI D. K. SAMARASIMHA REDDY : I dont know why they are not interested about our powers. We have no right to function as legislators if this is agreed to.

MR. SPEAKER : You gave the notice and I have to examine the admissibility. By this notice you want to discuss the Supreme Court order so, whether this House... (interruptions)

SRI D. K. SAMARASIMHA REDDY : I don't want to discuss about the Supreme Court order. I am making just as a reference of the situation that has arisen and the consequential effect.

MR. SPEAKER : Before that I will see the admissibility.

SRI D. K. SAMARASIMHA REDDY : You go through May's Parliamentary Practice. I will quote from authorities. The Supreme Court has no jurisdiction. We have our own powers. We should not be subjected to any sort of surveillance by any authority. (interruptions)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- సుప్రీమ్ కోర్టు ఆర్డర్‌ను ప్రశ్నిస్తూ శాసనసభ్యులు ఏదైనా విషయాన్ని యిక్కడ లేవనెత్తవచ్చునా ? ఇపుడు సభలో యీ విషయం ఎడ్మిజబిలిటీ గురించి మాట్లాడుతున్నా అది యిక్కడ లేవనెత్తడానికి వీలులేదు.

SRI M. VENKAIAH NAIDU : I am on a point of order.

ఈ హౌస్‌యొక్క, సభ్యులయొక్క హక్కులకు భంగం కలిగించే విధంగా ఎవరు అయినా సరే ఏ అథారిటీ అయినా జోక్యము చేసుకుంటే దానిని యీ హౌస్

కూలంకషంగా చర్చించడానికి ఏ వపరూ ఆపలేదు. కాని రూలు 329 క్రింద ఎడ్మిజబిలిటీ It is something new. అంటున్నారు.

MR. SPEAKER : You gave notice. I have to see about its admissibility.

SRI M. VENKAIAH NAIDU : But not discuss in the House......

MR. SPEAKER: We are not discussing. He raised the issue.

SRI M. VENKAIAH NAIDU : He can give notice. The Member is right in giving a notice, in asking your permission to move the motion.

MR. SPEAKER : I have equal right to decide about its admissibility.

SRI M. VENKAIAH NAIDU :- Sir, the practice is - when the Hon'ble Speaker gets a doubt, about the admissibility of the motion, as a normal practice, the Hon'ble Speaker reads the notice in the House - then asks the leaders of the Opposition and other Members of either side about their views.

డౌట్ లేకపోతే హవుస్ లోకి రావడానికి వీలులేదు. డౌట్ వుంటేనే రావాలి.

మిస్టర్ స్పీకర్ :- హవుస్ లోకి రాలేదు కదా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- వచ్చింది. గౌరవ సభ్యులు నోటీసులోని విషయాలపై తమ కామెంట్స్‌ని వినిపించారు. సుప్రీమ్ కోర్టు జోక్యం చేసుకునే హక్కు లేదని అన్నారు. ఉందా లేదా అనే విషయాలపై మా అభిప్రాయం తరువాత చెబుతాము.

MR. SPEAKER :- Anyway I will examine the issue and decide – whether it is eligible or not. Then we can discuss about it.

SRI M. VENKAIAH NAIDU :- Sir, a point of submission on a different matter. I have already given notice regarding the illegal arrest and detention of a news correspondent yesterday in Adilabad by the police and the subsequent release of the same gentleman by the Superintendent of police, when interfered by some people regarding the accesses. I only request you to kindly direct the Government to get the matter investigated and then come prepared to the House to-morrow.

SRI D. K. SAMARA SIMHA REDDY :- Sir, because one of the Hon'ble Members have raised the point, I would like to mention it. It is not new for this House to discuss like this. On umpteen occasions Mr. Venkaiah Naidu has given notice and raised in the zero Hour and we discussed about this issue in the house. I do not know why in this case a special step is taken in this house on this issue? why they want to make a separate issue?

MR. SPEAKER :- Anyway, I said - I will go throught it.

SRI. M.VENKAIAH NAIDU:- Sir, now the question is about the discussion of admissbility. Nothing more than that. How can I say when the Hon'ble Member is bringing a relevant issue of the privilege of the Members and the House is concerned? Moreover, how can I object it? I am only objecting to the procedure adopted.

MR. SPEAKER :- Yes, anyway I will go through it.

SRI D. K. SAMARA SIMHA REDDY ;- Sir, otherwise it will become stale.

MR. SPEAKER :- The Government will take note of it.

SRI N. BHASKARA RAO :- Sir, I will take note of it.

MR. SPEAKER :- Now letus take up the matters under Rule 329 please.

MATTERS UNDER RULE 329

Re- Cheating of people by Hyderabad
Public Welfare Chit Fund.

SRI S. JAIPAL REDDY :- Sir, this issue has been sufficiently highlighted through various news items in the press. The Hyderabad public Welfare chit Fund has cheated hundreds of subscribers. They have not only cheated through the chit Funds but they have also floated another company – L & G., Finances Company Limited. According to the information reaching us, the swindle involves a huge amount - may be of the order of Rs. 5 to 6 crores.

The Hyderabad Welfare Chit Fund company has been able to carry on their nefarious activities for the last so many years with perfect impunity. It has not been able to honour its legitimate commitments for the last one year and more. I do not know what the authorities concerned have been doing? I do not know who is the authority which is really competent to deal with this problem ?

The cheated people have gone and made a representation to the Hon'ble Chief Minister, to the Inspector General of police, to the Inspector General of Registrations, to the Minister concerned and to all other authorities. But no attempt was made by the city police to apprehend these culprits. And the city police appears to have taken a number of steps only after they left Andhra Pradesh, possibly the whole country! Sir, these two gentlemen, who have been managing this show appear to have disappeared from the country itself ! That is the reason why the Government has not yet been able to apprehend them.

During the last one year these culprits had taken all precautionary steps to liquidate their assets. They disposed off one property after another. So, what is the kind of people that have been

cheated ?—— Widows - poor people – the middle class salariates– and all such poor people and middle class, were cheated. This could be the story with many other Chit Funds !

Therefore there is every need to take deterrent action. There is need even to contact Interpol to find out their where abouts. They could be in the Middle East. They could be any where in the world but there is a provision to institute extradition proceedings and everything must be done to bring them back to the country and bring them to book.

I would therefore request the Hon'ble Minister to explain to this House as to the steps they have been taking.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- అధ్యక్షా, మిత్రులు జైపాల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా యీ కంపెనీ ఏదైతే వుందో ఇది హైదరాబాదులో ప్రజలను చాలా పెద్ద ఎత్తున మోసం చేసింది. ఈ సంవత్సరంలో జరిగిన పెద్ద మోసం యిది. లతీఫ్ అహమ్మద్ ఖాన్, గౌస్ అహమ్మద్ ఖాన్ అనే ఇద్దరు సోదరులు డైరెక్టర్లుగా యీ కంపెనీని 15 సంవత్సరాల క్రితం 1968 వ సంవత్సరంలో 12 (10) డి అనే పేరుతో ఐ. జి. రిజిస్ట్రేషన్స్ దగ్గర పొందారు. అప్పటినుంచి సంఘంలో పెద్ద మనుషులుగా చలామణీ కావడానికి ఎన్నో కార్యక్రమాలతో పాల్గొంటూవచ్చారు. దానిలో భాగంగానే "ఫిల్మి తస్వీర్" అనే సినిమా పత్రికను నడిపి, సినీ ప్రపంచంలో కూడా సంబంధం పెట్టుకున్నారు. చిట్స్ అన్నీ మెచ్యూరిటీకి వచ్చిన తరువాత డిసెంబరు 17, 1983 వ సంవత్సరంలో వున్నట్లుండి వారు తమ కార్యాలయానికి తాళం పెట్టుకొని పరారయినారు. ఇది జరిగిన వెంటనే చిట్స్ కట్టిన వారందరూ గుమిగూడి, ముఖ్యమంత్రి గారికి, కమీషనర్ గారికి, సంబంధించిన పోలీసు అధికారులకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వీరు దేశం వదలిపెట్టే ప్రమాదం వుందనీ, బంజారాహిల్స్‌లోని రెండు బంగళాలను అమ్మకానికి పెట్టారని చెప్పినాకూడా పోలీసు అధికారులు చర్య తీసుకోలేదు. చిట్ ఫండ్స్ ఆక్టు ప్రకారం బ్యాంకులో మినిమం డిపాజిట్ వుండాలి. కానీ వారా కార్యక్రమం కూడా చేయలేదు. ఐ. జి. రిజిస్ట్రేషన్స్ కానీ పోలీసు డిపార్టుమెంటు కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు. ఈ చిట్స్‌ఫండ్ కంపెనీ కాక హైదరాబాదు పబ్లిక్ వెల్‌ఫేర్ చిట్‌ఫండ్స్, ఎల్. ఎన్. జి. ఫైనాన్సెస్. ఎల్. ఎన్. జి. అపార్టుమెంటు బిల్డర్స్ అని యిటీవల రిజిస్ట్రేషన్ చేసి, సుమారు రు. 10 కోట్ల వరకూ నగరంలో ఇండ్ల నిర్మాణం కోసం కానీ, అపార్టుమెంట్ల కోసమని కానీ, యితర ఫైనాన్స్ కంపెనీలనుండి పెట్టుబడులు పొంది కానీ, చిట్స్ ద్వారా కానీ ఎన్నో రకాలుగా డబ్బు తీసుకుని దేశం వదలిపెట్టి వెళ్ళారు. ఆర్. టి. సి. లో యిటీవల ఒక ప్రభుత్వోద్యోగి మరణిస్తే, అతని భార్యకు పెన్షను, పి. ఎఫ్. రాగా ఆ మొత్తం కూడా యీ కంపెనీలో జమ చేశారు. అనేక మంది రిటైర్ అయినవారు, మిడిల్ క్లాసువారు, విడోస్ ఎంతోమంది యీ కంపెనీలో తమ ఆస్తులను జమ చేశారు. ఇవన్నీ వారు మోసం చేసి, తీసుకు వెళ్ళారని ఊరేగింపుగా సెక్రెటేరియట్‌లో ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి ఆందోళ

చేసిన, విషయ తీవ్రతను గుర్తించి, స్టేట్ గవర్నమెంటు, కేంద్రంతో సంప్రదించి ఢిల్లీ పోలీసులకు చెప్పి, మహారాష్ట్ర పోలీసులకు చెప్పి, రెండు ఇంటర్‌నేషనల్-ఎయిర్ పోర్టులలో బందోబస్తు చేయించి, రీజనల్ పాస్‌పోర్టు అధారిటీకి ఆదేశాలిచ్చి, వారు దేశం వదలిపెట్టి పోకుండా చేయడంలో విఫలమైంది. పోలీసు డిపార్టుమెంటు వైఫల్యం వలన యిది జరిగింది. అక్కడ పని చేసే ఉద్యోగుల పరోక్ష సహాయము తోనే యిది జరిగింది. వారికి మూడు టెలిఫోన్స్ వున్నాయి. బ్యాంకులో కేవలం రు. 207 మాత్రమే వుంది. వారి ఇళ్లుకూడా వేరేవారికి మార్చబడినాయి. ఆస్తులు మార్పిడయినాయి. అసలు వారు ఎక్కడ వున్నారో అర్థం కాని పరిస్థితి వుంది. చిట్స్ కట్టిన వారు అందరి చుట్టూ తిరుగుతున్నారు.

వీళ్లపైన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? చిట్‌ఫండ్ కంపెనీలు ఇంతకు ముందు గోల్‌మాల్ చేస్తున్నాయి. వారు ఎకౌంట్స్ సక్రమంగా 11-00 a.m. నిర్వర్తించడం లేదు, కనీస డిపాజిట్స్ వుంచడం లేదు అని శాసన మండలిలో చర్చలు వచ్చినపుడు, దీనిపైన సభా సంఘం వేస్తామని ప్రభుత్వం అంటే The Government is seized of the matter. Whether this Company or any company...
అప్పటి నుంచి దీని మీద ఒక నిఘాను వేయవలసిన కనీస కర్తవ్యం ప్రభుత్వానికి వుంది. ఆ కనీస కర్తవ్యం ప్రభుత్వం పాటించి ఉంటే, ఈ యొక్క కంపెనీ ఎకౌంట్సు ఏమి ఉన్నాయో కనీసం వాళ్లు చూసారా అని నేను అడుగుతున్నాను. తగిన చర్యలు ఏమి తీసుకున్నారు? వీళ్లు ఈ దేశం నుంచి వెళ్లి పోయిన తరువాత మనకు ఉన్న అవకాశాల ప్రకారం ఇంటర్‌పోల్ అధారిటీస్‌తో కాంటాక్టు చేసి ఇమీడియెట్‌గా, ప్రపంచంలో ఏ దేశంలో వీళ్లు ఉన్నా కూడా, ఆయా ప్రభుత్వాల సహాయంతో, వాళ్లను తిరిగి ఈ దేశానికి తీసుకువచ్చే దానికోసం, వాళ్లపైన తగిన చర్యలు తీసుకునే దానికోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? ఇంకా ఎక్కడయినా సరే, వాళ్ల బంధువుల అడ్రసులు కొన్ని వాళ్లు ఇచ్చి ఉన్నారు. వారిని విచారించి వారి దగ్గర ఉన్న మొత్తం తిరిగి రాబట్ట డానికి ప్రయత్నం చేస్తారా?

( మిష్టర్ డెప్యూటీ స్పీకర్ గారు ఛైర్‌లో వున్నారు. )

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఈ చిట్‌ఫండ్ కంపెనీల పేర్ల మీద వరసగా మోసాలు జరుగుతున్నాయి? ప్రభుత్వం వీటిని చూస్తూ కూర్చోవడమేనా? మనకు తెలియకుండా ఎట్లా పాస్‌పోర్టు పొందగలుగుతారు? ఏ విధంగా బయటకు పోగలుగుతారో ప్రభుత్వం ఏమయినా చెప్పగలుగుతుందా? ఇలాంటి విషయాలపైన ప్రభుత్వం నిఘా లేకుండా ఎలా వుంది? దేశం వదిలిపెట్టిపోతే వీళ్ల కంప్లయింట్‌చేసాక కూడా, పాస్‌పోర్టులు ఎలాదొరుకుతాయి? సప్తగిరి చిట్‌ఫండు వాళ్లు కూడా అలాగే చేసారు? త్రోవన పోయే వాళ్లను పట్టుకుని కొట్టడం లాంటి పనులు చేయడమే పోలీసుల పనా? మిగతా మోసకారులను పట్టుకునే పనిలేదా? వాళ్లపైన విజిలెన్సు ఏమీ పని చేయదా? ఇలాంటి వాటి మీద ప్రభుత్వం కన్ను కలిగి-ఉండదా?

شری سلطان صلاح الدین اویسی :- جناب اسپیکر صاحب یہ چٹ فنڈ کا عجیب و غریب حال ہے۔ کئی دفعہ ایسے واقعات ہوئے ہیں اس چٹ فنڈ کے تعلق سے گورنمنٹ سے کچھہ نہیں کی نتیجہ یہ ہوا کہ اتنا بڑا فراڈ ہوا ۔ میں سمجھتا ہوں کہ حیدرآباد کی تاریخ میں میں اتنا بڑا فراڈ نہیں ہوا ۔ اس کے اندر پیسہ کھانے والوں میں بہت سے لوگ شامل ہیں ۔ آپ اندازہ کرسکتے ہیں یہ جو پیسہ کھایا گیا وہ تقریباً 12 کروڑ روپیہ تھا ۔ لیکن پولیس کے حساب سے 5 سے 6 کروڑ روپیہ اور اسمیں بلاک منی بھی شامل ہے ۔ یہ جو 10 سے 12 کروڑ روپیہ کا جو فراڈ ہوا ہے اسمیں کتنے غریب لوگ شامل تھے ۔ سوال یہ پیدا ہوتا ہے کہ غوث احمد اور لطیف احمد جب فرار ہورہے تھے اس سے پہلے نارائن گوڑہ پولیس اسٹیشن میں ایک کیس رجسٹرڈ کیا گیا تھا اس وقت ان لوگوں کو گرفتار کیا جاسکتا تھا ۔ لیکن اس وقت گرفتار نہیں کیا گیا لوگ پھر اسکے بعد بار بار چیف منسٹر کے پاس گئے ڈی جی پی اور کمشنر پولیس کے پاس گئے لیکن کوئی انکے خلاف کارروائی نہیں کی گئی ۔ اس وقت ان لوگوں کو بآسانی گرفتار کیا جا سکتا تھا جب وہ فرار ہوگئے آپ اسکے فوراً بعد بھی پاسپورٹ آفیس سے انکا پتہ چل جا سکتا تھا یا دیگر سفارتخانوں سے بھی آپ اطلاع فراہم کرلے سکتے تھے ۔ لیکن آپ نے کچھہ نہیں کیا ۔ پولیس ٹیم اجمیر، دہلی اور پالم گئی وہاں جا کر تلاش کی اور واپس آئی اس بات کا ذکر روزنامہ اخبار "منصف" میں اسکی رپورٹ آئی کہ ان کے فرار کرانے میں ایک سابق منسٹر کا ہاتھ ہے۔ اور جو پولیس ٹیم تلاشی کیلئے گئی تھی انکی رپورٹ میں بھی یہ کہا گیا تھا کہ ایک سابقہ منسٹر بھی اس میں ملوث ہے ۔ ان لوگوں کو فرار کرانے میں ۔ میں یہ کہنا چاہتا ہوں کہ وہ منسٹر صاحب کا نام بھی بتلانا چاہئے جو انکے فرار کرانے میں شامل ہیں ۔ ایک شخص جس کا نام کاظمیا شاہ ہے اس نے ایک تحریرکردہ درخواست جو حمایت نگر پولیس اسٹیشن میں دیا ہے اسمیں یہ لکھا کہ میں نے ان لوگوں کو پاکستان میں دیکھا ہوں اور ان سے ملاقات کیا ہوں ۔ اس تعلق سے آپ نے کارروائی کی ؟ آپ نے کیا کام کیا ۔ آپ اسکول سے معلوم کرلے سکتے تھے آپ

کیوں اتنا موقع دیا کہ وہ فرار ہوگئے۔ یہ حکومت کی سب سے بڑی غلطی ہے
چٹ فنڈ قانون کے تحت ہر مہینہ آڈٹ ہونا چاہئے نہیں ہوا اور
50 فیصد بنک میں ڈپازٹ رکھنا چاہئے تھا یہ بھی نہیں ہوا۔ آپ اس
لوگوں کے خلاف سخت کاروائی کریں اور ان کو معطل کریں جو عہدیدار اسکے
ذمہ دار ہیں۔ اگر ہر مہینہ آڈٹ ہوتی تو اتنا بڑا فراڈ نہیں ہوتا اور
کمپنی ایکٹ کے تحت دیکھنا چاہئے تھا وہ بھی نہیں کیا گیا۔ اس سے
یہ معلوم ہوتا ہے یہ جو کروڑوں روپیہ کا فراڈ ہوا یہ روپیہ کھانے میں بہت
سے لوگ شامل ہیں میں کہنا چاہتا ہوں کہ ایسے تمام لوگوں کو معطل کریں
اور اسکے بعد ان لوگوں کو پولیس کے حوالہ کریں اور ان لوگوں کی تحقیقات
کریں تو معلوم ہوگا کہ اسمیں کون کون لوگ شامل ہیں۔ اور وہ کونسے
منسٹر صاحب ہیں جو فرار کرنے میں ان کا ہاتھ ہے۔ اسکے بعد
ان کو بھی گرفتار کیا جائے۔ اس چٹ فنڈ میں کئی غریب لوگ شامل
ہیں اخبارات کے ذریعہ سے آپنے دیکھا ہوگا کتنے غریب لڑکیوں کی شادیاں
ہونے والی تھیں۔ اسمیں ایک شخص تھا جسکی تین لڑکیاں تھیں جب یہ
چیز ظاہر ہوئی تو وہ شخص ہارٹ اٹاک سے مرگیا جب یہ ان لوگوں کو معلوم
ہوا تب وہ لوگ فرار ہوگئے ان لوگوں کے خلاف سخت سے سخت قدم اٹھایا
جائے پولیس اس واقعہ کو جانتے بوجھتے خاموش ہیں ان ریاکٹ کو بے نقاب
کریں کیونکہ ایک چور کے ساتھ کئی چور بیٹھے ہیں۔ اس سب کو ہتکڑیاں

SRI N. BHASKARA RAO :- Sir, with your permission, I will make my statement in English.

The Hyderabad public Welfare chit Fund, Himayatnagar, Hyderabad is registered as a firm, under the Indian patnership Act, 1932 - as No.61 of 1981. It was located at House No: 3/6/369/A/26 in Himayatnagar, Hyderabad. The partners were Sri Lateef Ahmed Khan, son of Sri Mohd. Khan; Sri Ghouse Ahmed Khan, Son of Sri Mohd. Khan. The same partners, were engaged, apart from Chits,in several other business activities, namely:-

a) L. & G. Finances
b) Hyderabad public welfare Housing Company Private Limited.
c) L & G Apartments.
and
d) Film—e—thasveer.

The activities of the above firms and companies (a) to (d) do not come with in the preview of the chit Funds Act. In so for as the Chit Activities were concerned, the firm was running 32 groups of chits, at the time of its closure. All thease 32 groups are of 40 members each and chit each amount ranged from Rs. 5,000 to RS.20,000.

For running these chits, an amount of Rs. 1,30,000 is deposited by the Chit Fund Company with the Chit Registrar, in the shape of Fixed Deposit Receipts as security under the provisions of the Act.

No complaint or adverse reports were received earlier about its Performance. On 12-9-1983 one complaint was received from some subscribers. On the same day, the concerned officer was instructed to inspect the records. On 15-9-1983 he inspected the records of the company and recommended for winding up of the Chit Fund Company under Section 38 (d) of the Act. After examining the records, the concerned officer felt that winding up of the Chit Fund was necessary. In the meanwhile, on 26-9-1983 the complainants themselves requested not to take any action on their complaint till 7-11-1983 as the foreman had promised them to pay the amounts due to them. Not with standing the request of the complainants, stpes were taken for winding up of the chits run by the foreman for the irregularities noticed during the inspection. on 5-10-1983, the concerned officer was requested to send further details to file the case in the court for winding up the company. After receipt of the proposal, permission necessary for winding up of the company was given by the Government. But the court was closed for vacation from 1-1-1984 to 15-1-1984. The Petition for winding up the company was therefore filed immediately on re-opening of the court on16-1-1984 in the City Civil Court,Hyderabad and the case was taken on record as P. S R. No. 21/84. Since the parties were absconding, the court could not serve the summons on the party. The summons sent by the Court were returned un-served as the where abouts of the party were not available.Steps were taken to publish necessary proclamation in the newspapers on 17-3-1984. The Court is seized of the matter and the winding up process of the company is in progress.

The probable amount of the public cheated under Chit Fund is about Rs.21,60,000. As against this amount, security deposits to a tune of Rs. 1,30,000 are avilable. The complainants were also advised to file criminal complaints with the police for fraud and cheating since these offences come with in the purview of

Indian Penal Code under sections 406 and 420. The Commissioner of Police was also addressed to apprehend the culprits and prosecute them for cheating the public.

Three cases of crimes are under investigation to arrest theas accused. On information that they are available at Ajmer and Bidar, police parties were sent but the accused could not be traced. All efforts are being made to prevent them from going abroad. Information was furnished to all Sea - ports and All Air Ports in India. Passport authorities were addressed to cancel their passports. They wrote back to the Police saying that they should get the order from the Court. The Police are moving the Court to impound their passports. They were also advised to file civil suits in the competent courts for breach of contract according to the terms of the agreement entered into by them with the Chit Fund Company. However, the Branch Managers of Canara Bank, Basheerbagh, Narayanaguda, State Bank of Hyderabad, Tankbund and Tamilnadu Bank, Basheerbagh, with whome the Chit Fund foreman had accounts, were addressed not to allow any withdrawal of money until further intimation in the matter. The amounts in the banks at the credit of the firm are very meagre. All the F. D. Rs available were frozen and the records were seized.

SRI S. JAIPAL REDDY :- I know how the Finance Minister is feeling shy to refer the case about which he himself would not have any confidence...

SRI N. BHASKARA RAO :- With full confidence. I am making this statement based on the material available.

According to the provisions of the Andhra Pradesh Chit Funds Act, 1971 for most of the contraventions of the Act, a maximum punishment possible under the act is levy of a fine of Rs. 100/-. In fact, one chit fund owner who is a very wealthy man, has said that his hand is there in the preparation of the Bill during a particular Chief Minister's regime. According to the said Act, the Chit Registrar cannot compel payment by the person running the chits to the subscribers or vice versa. The running of the chit business is a contractual obligation between the foreman and the subscriber. In the byelaws of the Chit, the foreman proposes the conditions according to which he wants to run the chit. In the chit agreement the foreman and the subscribers enter into an agreement and the chit will be run on the terms and conditions agreed to in the chit agreement and byelaws. If there is a breach of contract, the aggrieved can go to a court of law for the performance of the terms of the agreement.

The said Act provides for registration of bye-laws, filling of chit agreements, filling of minutes substitution etc.. by the foreman. If there are irregular entries in filling these returns, the foreman is liable for action for which the court can levy a maximum penalty of Rs. 100/-. The present Act is found to be ineffective in protecting the interests of the concerned. More active part other than being a mere recording agency is not contemplated by the Act on the part of the Department. In case of fraud, deceit, practised either by the foreman or subscriber, they can go to court of law and the records available with the department are of evedential value only. Since there is no uniform law on chit funds, the Centre had enacted a legislation making it applis cable for the entire country. The implementation of the Act is deferred until the House Committee of the Andhra Pradesh Legislative Council concludes its deliberations.

In the discussions of Legislative Council recently, it was examined by the members how the present Act on Chit Funds was infirm and ineffective. In view of the infirmity of the present Act on Chit Funds, the Chairman of the Andhra Pradesh Legislative Council has appointed a House Committee to go into the working of the Chit Funds in the State and to suggest measures for the better working of the Chit Fund Companies and to protect the interests of the subscribers.

SRI S: JAIPAL REDDY :- Sir, I am really astounded that the Minister should have read out such a lengthy statement for such a hollow cause. The Minister confessed that the passports are not still impounded. According to us, the culprits have already escaped from the country itself and the Banks were addressed to in respect of non-withdrawal of deposits after the deposits had been withdrawn. Thirdly, he referred to the complaint. If one complaint was launched and if the authority concerned had checked the accounts, found the accounts to be so faulty as to warrant winding up of the company itself, I do not know how the withdrawal of complaint by the complainant would warrant withdrawal of the case itself. An individual complaint can always be managed by a company which is run by such cheats as these two gentlemen. The Minister was generous enough to disclose to the House that one owner of a chit fund company had in fact bragged and said that he got the 1971 Act enacted according to his wishes, needs, whims and fancies during the regime of a particular Chief Minister. So, the Minister should be able to to take the House into confidence and say as to who was that owner of the Chit Funds who bragged like this and who was the great Chief Minister

who held to be managed so conveniently by this owner of the Chit Fund Company? We saidt hat the INTERPOL must be contacted and if necessary extradition proceedings must be instituted. we also pleaced that action must be taken against all such officials, police and otherwise who have been guilty of dereliction of duty or guilty of collusion in the matter. The Minister has not answered those points. He has merely read the prepared statement. We do reiterate and seek clarifications for the points raised. Let the Minister be directed to answer as the Members raise their points.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- ఇది డిబేటు కాదు కదా. భాస్కరరావుగారు అష్టావధాని కావచ్చు. మాకు అన్యాయం జరుగుతుంది.

శ్రీ ఎన్. భాస్కరరావు :- వారికి ఆన్సర్ వస్తుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :- ఆన్సర్ రాదు. వారు అష్టావధాని అని భ్రమించవచ్చు. మాకు సమాధానం వస్తుందని మేము భ్రమించడానికి వీలులేదు. మేము ప్రశ్న వేసినపుడు సమాధానం చెప్పడం మంచిది.

శ్రీ ఎన్. భాస్కరరావు :- నాకంటె కూడా జైపాల్‌రెడ్డిగారు శతావధాని.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- అష్టావధానం కష్టము. దీనితో పోల్చుకొంటే శతావధానం తేలిక.

SRI N. BHASKARA RAO :- Then, I will become Sathavadhani and let him become Ashtavadhani

(Laughter)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ప్రభుత్వం చేసినది ఏమిటనేది చెప్పకుండా శాస్త్రం చెప్పి వూరుకొంటే ఎట్లా ? అన్నింటికి చెప్పడం వల్ల న్యాయం జరగదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నోట్ చేసుకొంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇంతకుముందు మాట్లాడాము. నోటీసు యిచ్చాం. ఇప్పుడు కొత్తగా నోట్ చేసుకోనడం ఏమిటి ?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఒకేసారి ఆన్సర్ యిస్తే బాగుంటుంది కదా.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇదివరకు ఒక సందర్భములో ఇది డిస్కషన్‌కు వచ్చింది. మన రాష్ట్రములో వీరు ప్యారలల్ ఎకానమీని నడపడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పడానికి వెనుకాడను. చిట్ ఫండ్ కంపెనీలకు సంబంధించి వీరు ఒక ఆక్టును తయారుచేశారు. ఇది ఏమిటో తెలియని రోజులలో వీరు ఏమి పాపము చేసినా కోర్టులో కంప్లెయింట్ ఫైల్ చేస్తే రు. 100/- లు ఫైన్ వేయవచ్చు. బాకీ ఎన్ని లక్షలు, కోట్లు వున్నాకాని కోర్టులో కంప్లెయింట్ వేస్తే రు. 100/- లు ఫైన్ వేసి

బయటకు పంపిస్తారు. దీనిని తట్టుకోదానికి సెంట్రల్ ఆక్ట్ ఒకటి వచ్చింది. అది కూడా సమగ్రముగా వున్నట్లు కన్పించలేదు. అర్జునరావుగారు యీ డిపార్టుమెంటుకు సెక్రటరీగా వున్నారు. వెంటనే ఆక్టు చేయదానికి చర్యలు ప్రారంభించండి, సెంట్రల్ ఆక్టు వచ్చింది. అది కూడ అమలులో పెట్టాలని అన్నాము. సెంట్రల్ ఆక్టును యిక్కడ అప్లయి చేయడానికి కేంద్ర ప్రభుత్వ పెర్మిషన్ కావాలంటే వెంటనే వారికి పెర్మిషన్ కోసం వ్రాయాలన్నాము. కౌన్సిల్‌లో గౌరవ సభ్యులు దీనిపైన సమగ్రముగా చర్చించి, అన్ని ప్రాంతాలు చూసి ఆక్టు చేయదానికి కొన్ని సలహాలు యిస్తామని చెప్పినప్పుడు కౌన్సిల్ చైర్మన్‌గారు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీవారు కేరళ, మద్రాసుకు వెళ్లారు. ఆక్టు చేయడానికి రిపోర్టు యిస్తామన్నారు. అందువల్ల ఆగివుంది. బ్యాంక్, విత్‌డ్రాయల్ ఆఫ్ కంప్లెయింట్ గురించి అడిగారు. విత్‌డ్రా చేసినందువల్ల కేసు ప్రొసీడ్ కాకుండా చేయలేదు.

Once it was brought to the notice of the concerned saying here is a cheat and immediately they have taken steps. That is their duty.

వెంటనే రికార్డ్స్ క్లోజ్ చేయాలి, కంపెనీని మూసివేయాలని వెంటనే చర్యలు తీసుకొన్నారు. కంప్లెయింట్ విత్‌డ్రా చేసినందువల్ల ప్రొసీడ్ కాకుండా ఆపలేదు. బ్యాంక్ గురించి అడిగారు. అందులో వున్న మొత్తం సీజ్ చేసి పెట్టడం జరిగింది. ఆనాటికే తీసుకొన్నారంటున్నారు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- తీసుకొని వుండవచ్చు. కంప్లెయింట్ ఎప్పుడు వచ్చింది ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- 83 లో కంప్లెయింట్ వచ్చింది. కాజ్ ఆఫ్ యాక్షన్ వుండాలి కదా. కంప్లెయింట్ వచ్చినప్పటినుంచి ప్రొసీడ్ అయినారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఎప్పుడు బ్యాంక్‌నుంచి విత్‌డ్రా చేశారు ? ప్రతి నెల ఆడిట్ జరుగుతుంది. పొరపాటు వుందని అనుమానం వచ్చినపుడు పెండింగ్ ఆఫ్ ఫరమ్ నే కాదు at the same time, steps must be taken to See that the money is not withdrawn.

MR. DEPUTY SPEAKER : Now, Mr. Madan Mohan.

SRI A. MADAN MOHAN :- Sir, I first stood up and since you had asked Mr. Jaipal Reddy to speak, I sat. Then Sri Raghava Reddy spoke. If you are not allowing me to speak, I have no objection. But preference should be given to the Opposition leader and this is not the way. I have no complaint against the mover.

SRI M. VENKAIAH NAIDU :- Sir, I have no objection in giving preference and time to the Leader of the Opposition because he is more senior to me.

SRI N. BHASKARA RAO :- It is a small thing. Even in 329s, since the Opposition leader wants to say something, preference should be given to the Opposition leader.

SRI M. VENKAIAH NAIDU :- Sir, I cannot agree with the Minister since it is not in practice for rule 329.

SRI N. BHASKARA RAO :- Normally, Sir, next to the Chief Minister, leader of the House, immediately after that, it is the Opposition leader who would come. It is parliamentary practice.

SRI M. VENKAIAH NAIDU :- It is with regard to speeches or debates.

SRI A. MADAN MOHAN :- Sir, do I have the permission of the Chair ? We are fighting like children and I expect my friends to be more mature and gracious in understanding things This does not add to anybody's prestige including myself or other friends who are disputing on this small thing.

SRI M. VENKAIAH NAIDU :- I take strong objection to this. What is Childish ? Is this maturity and is it the way to question about other Members ?

SRI A. MADAN MOHAN :- I have stood with the permission of the Chair.

SRI M. VENKAIAH NAIDU :- I am asking the direction of the Chair in this regard. As per the parliamentary practice and rules and conventions, the Member who has given notice, he must be given preference even before the Chief Minister. Why it is that the Finance Minister is not allowed to make the statement first, it is because rule says the Member first should raise the matter. If he says, it is childish, who is childish ?

SRI A. MADAN MOHAN :- I have no regrets to what I have said already. I have employed the language very carefully.

SRI M. VENKAIAH NAIDU :- I only want that the Speaker should give a ruling on this. If it comes to that, then there is no necessity for anybody to give notice and you might go by practice.

Re. Cheating of People by Hyderabad Public Welfare Chit Fund.

SRI A. MADAN MOHAN :- It is a matter of convention, it is a matter of adjustment. I said it is a small thing. On a number of occasions, I allowed other Members to speak earlier. Here I sought the permission of the Chair.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- రూల్ పొజిషన్ చెప్పి ప్రొసీడ్ కావాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- రూల్ పొజిషన్ మీకు తెలుసు. మాకు తెలుసు. నోటీస్ యిచ్చినవారికి ముందు అవకాశం యివ్వాలి కాని లీడర్ ఆఫ్ అపొజిషన్ కాబట్టి మాట్లాడమన్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వీరు ఎవ్వరూ మాట్లాడకూడదనేది కరెక్టు కాదు. నోటీసు యిచ్చినవారికి ముందు అవకాశం యివ్వాలి.

SRI A. MADAN MOHAN :- I never said that. Please do not put words into my mouth which I never said. If they can recall my conduct during the last two sessions, they must be able to realise.. ...

SRI N. BHASKARA RAO :- I will answer each and every point raised—whether it is beginning or after......

SRI A. MADAN MOHAN :- It is civil liability The Hon. Minister read out extensively the Laws of contracts. What is civil liability and criminal liability ? It is entirely different this statement only entails the procedure which has been laid down as per the Act which is in force ? Though there is civil liability. that does not prevent the Government or the police to take criminal action against these persons when a case against them has been registered. Under Sec. 406 & 420 For the last 20 days, no action was taken against them, though these matters were brought to the notice of the police much earlier. How the Government will come permission for these people to leave our country and why the police have not tried to trace them out. The Government should have been more vigilent in this case. Let the Minister distinguish between the civil and criminal liability in this case. I am not questioning about the civil liability. Whether the Government have given effective instructions in these regard and supposing the criminal liability is there,t hen what action the Government is going to take in the matter ? So, the Government have to take all these things into consideration and it should look into all these aspects. The Government cannot absolve its responsibility. Otherwise, it would be considered as dereliction of the duty on behalf of the Government and more particularly by the police department.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- ఒక చిట్ ఫండ్ కంపెనీ ఓనర్ 1971 లో పాస్ 11-30 a.m.
అయిన యాక్టును నిర్మాణం చేసింది మేమే. ఆనాటి ముఖ్యమంత్రిని మేము మేనేజ్ చేసుకున్నాము అని విర్రవీగుతూ చెప్పినట్లుగా మంత్రిగారు ఉదారంగా చెప్పారు. ఆ ఓనర్ పేరు ఏమిటి ? ఆనాటి ముఖ్యమంత్రి పేరు ఏమిటి ?

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది ఛైర్)

شری سلطان صلاح الدین اویسی - میں صرف آپ سے دو، تین سوالات کیا تھا اس کے جوابات نہیں آئے ایک یہ ہے کہ ہر مہینہ آڈیٹ کیوں نہیں ہوئی اور دوسری بات یہ ہے کہ آپ جو بیان دیا ہے اس سے معلوم ہوا کہ کیس بلکل ختم ہوگیا - آپ آئندہ کیلئے کیا انٹرپول کرانا چاہتے ہیں اور آپ سفارت خانوں سے معلوم کرلیے سکتے تھے کہ ان دونوں بھائیوں کو ویزا دیا گیا ہے یا نہیں اور وہ کونسے ملک میں ہیں اور تیسری بات یہ ہے کہ وہ کونسے منسٹر صاحب ہے جو ان لوگوں کو فرار کرانے میں انکا ہاتھ ہے ؟

شری این بھاسکر راؤ - قانون کے تحت ہر مہینہ آڈیٹ کرانے کی ضرورت نہیں ہے -

شری سلطان صلاح الدین اویسی آخر کب کتنے دن میں آڈیٹ کرانا ہے مطلب مہینہ دو مہینہ یا تین مہینہ

شری این بھاسکر راؤ - دوسری بات یہ کہ امپورٹنگ آف ویزا کیلئے ہم نے عدالت میں کیس ڈالے ہیں اجازت لینے کے بعد ہم کوشش کرینگے - اور اس میں کوئی بھی سابقہ منسٹر کا ہاتھ نہیں ہے -

شری سلطان صلاح الدین اویسی - ایک روزنامہ اخبار میں یہ خبر آئی کہ سابقہ منسٹر کا ہاتھ ہے ان لوگوں کو فرار کرانے میں -

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- తొమ్మిదవ నెలలో ఫిర్యాదు చేయడం జరిగింది. పన్నెండవ నెలలో పారిపోయాడు. ఈమధ్య వున్న మూడు నెలల కాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ? పాస్‌పోర్టు రద్దుచేయడానికి చర్య ఏమి తీసుకున్నారు ? వీసా ఎక్కడకు తీసుకున్నాడు ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- బీదర్‌కు పంపించాము పోలీస్ స్టేషన్స్ అన్నిటిని ఎలర్ట్ చేయడం జరిగింది. మన పోలీసులు కూడా వెళ్ళారు. ఎక్కడా దొరకలేదు. సి పోర్టులు, ఎయిర్ పోర్టులు ఎలర్ట్ చేయడం జరిగింది. పాస్‌పోర్టును ఇంపౌండ్ చేయటానికి కోర్టును అడిగాము. అది కోర్టులో పెండింగులో వుంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- మంత్రిగారి సమాధానంలోనే భాగంగా నేను ఒక ప్రశ్న వేశాను. దానికి సంబంధించిన డిటైల్స్ తెలియజేయండి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఆ డిటైల్స్ తెప్పించి వారికి తెలియచేస్తాను

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- వారి సమాధానంలో భాగంగానే ముఖ్యమంత్రి అని చెప్పారు. ఆనాటి ముఖ్యమంత్రిని మేనేజ్ చేసుకున్నాను, ఆ ఘనత నాది అని ఆ ఓనర్ చెప్పాడు. అటువంటప్పుడు ఆ ఓనర్ పేరు, ఆ ముఖ్యమంత్రి పేరు తెలియకుండా ఎట్లా వుంటుంది ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఈ ప్రశ్న పూర్తి అయ్యేలోపుననే నేను సమాధానం తెప్పిస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :. మన హౌస్‌లో వుండేవారి గురించి తప్ప మిగిలిన వారి గురించి మనం ఫ్రీగా మాట్లాడవచ్చు. ముఖ్యమంత్రిగారి గురించి ఎందుకు అని మీరు అంటే. .

MR. SPEAKER :- Let us not discuss about the Ex - Chief Minister.

శ్రీ ఎన్. భాస్కరరావు :- చిట్ ఫండ్స్ గురించి మాట్లాడేటప్పుడు ఓనర్స్ గురించి కంపెనీల గురించి మాట్లాడవలసి వుంటుంది. ఫలానా గురించి మాట్లాడకూడదు అని సభ్యులు మనవి చేయవలసిన అవసరం లేదు. . .

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఎవరి మనసులో ఏముందో, ఎవరి గురించి మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఏ చిట్ ఫండ్ గురించి కాని, ఏ ముఖ్యమంత్రి అయినా కాని, I do not hold brief for them.

మంత్రిగారు ఒకాయన ఆనాటి ముఖ్యమంత్రిగారు మంజూరు చేశారని చెప్పినట్లుగా చెప్పారు. ఆ ముఖ్యమంత్రి ఎవరు ఆ చిట్‌ఫండ్ కంపెని ఓనర్ ఎవరు అని మేము అడిగితే ఆ ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేసి చెబుతానని మంత్రిగారు అన్నారు. ఈ లోపు మీరు వచ్చి ముఖ్యమంత్రి ఎవరైతే మనకెందుకు అని అన్నారు. ముఖ్యమంత్రిగారు హౌస్‌కు సంబంధించినవారు కాబట్టి, ఏదో ఒక పార్టీకి చెందినవారు కాబట్టి. . :

(Interruptions)

MR. SPEAKER :- Let one Member speak after the other.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- మేము అడిగింది ఒక యిస్యూ. వారు ఏమి చెప్పారు, యీ చట్టం చాలా తేలిగ్గా వుంది, ఒక చిట్ ఫండు యజమాని ఆనాటి ముఖ్యమంత్రిగారిని పట్టుకొని చాలా తేలిగ్గా పాసు చేయించుకొన్నాడు అని. ఆ యజమాని ఎవరు, ఆ ముఖ్య మంత్రి ఎవరు, అంత తేలిగ్గా పాసు చేసినవారు అని అడిగాము. దానికి వారికి ఎవరి మీదనో కక్ష వుంచి ఆ వైపుకు బండిని తోలడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- కక్షలతో సంబంధం లేదు, తమరు ఎవరిని డిఫెండు చేయవలసిన అవసరం లేదు. అఫెండు చేయవలసిన అవసరం లేదు. ఉన్న వాస్తవాలను రికార్డు ప్రకారముగా చెబుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- నేను ఎవరిని డిఫెండు చేయడం లేదు, అఫెండు చేయడం లేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- 1971 లో యాక్టు పాసు చేశారు, అప్పుడు ఎవ రున్నారో వారికి ఆపాదిస్తూ చెప్పుకుంటున్నారని చెప్పాను, నేను చెప్పింది కాదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఎవరో కంపెనీ యజమానీ ఎవరో విచారణ చేసి తరువాత సభకు చెప్పమనండి. వారు చెప్పినట్లుగా ఎవరు డిఫెండు చేయవలసిన అవసరం లేదు, అఫెండు చేయవలసిన అవసరం లేదు, ఆ ఖర్మ ఎవరికి లేదు. వారికి కూడ లేదు, మాకు కూడ లేదు.

I am not disputing with the Minister.

ఇది చూస్తే బయట జనం నవ్వుకుంటారు. అసలు విషయం వదిలిపెట్టి యింకొకదాని మీద చర్చ చేస్తుంటే, ఖాన్ బ్రదర్స్ అనేవారు చిట్ ఫండు బిజినెస్ గాకుండా ఎపార్టు మెంటు బిజినెస్, ల్యాండు బిజినెస్ చేశారు, దానికి కూడ ఒక ఫర్మ్‌ను ఫ్లోట్ చేశారు. హౌసింగు ప్రోగ్రాం టేకప్ చేశారు దానికి కూడ ఒక ఫర్మ్‌ను ఫ్లోట్ చేశారు. ఇవి అన్ని పబ్లిక్‌గా జరిగినవి. ఎల్. అండ్ జి. ఫైనాన్సెస్ కంపెనీని పెట్టారు. దానిలో మంత్రిగారు చెప్పినట్లుగా రు. 21 లక్షలు అనేది వాస్తవం కాదు. వారికి వచ్చిన యిన్ఫ ర్మేషను అది అయి వుండవచ్చును. కాని వాస్తవంగా వేలాది కోట్లు యిన్‌వాల్వ్ అయి వుంది; యీ నాలుగు స్కీముల్లో, వారికి టెలిఫోన్సు వుండినవి, అవి అదృశ్యం అయినవి. బంజారా హిల్స్‌లో రెండు షాప్ బిల్డింగ్సు వుంటే యివాళ అవి వారిపేరుతో లేకుండా మారిపోయినవి. ఇవి అన్ని కూడ ఆ రోజు ఎంక్వయిరీ చేసిన ఆఫీసరు సూచనప్రాయంగా తెలిపారు, ఆ రోజు బ్యాంకుకు యినస్ట్రక్షన్సు యిచ్చి వుండ వలసింది. వారు బయటకు వెళ్లిపోకుండా తగినటువంటి చర్య తీసుకోవలసి వుండెను. వారి ప్రాపర్టీస్ డిస్పోజ్ చేయకుండా ప్రయత్నం చేయవలసి వుండెను. చిట్ ఫండు పీపుల్ ఘరానా మనుష్యులుగా సమాజములో వుండి దానిని ఒక వ్యాపారముగా చేస్తున్నారు అనే విషయం.

Re. Cheating of People by Hyderabad Public Welfare Chit fund

As I said earlier, as for as these facts are concerned, I am not disputing with the Minister. వారిని ఎప్రిహేండ్ చేయదానికి చట్టముతో వున్న లూప్‌హోల్స్‌ను చూపిస్తే, 420 క్రింద అరెస్టు చేసి వుంటే, it would have been better.

What prevented you on that day to arrest them? యింతకు ముందు కంప్లేంట్సు వచ్చినప్పుడు, డిశంబరులో అన్ని పేపర్సులో పడింది, మనం యివాళ చర్చిస్తున్నాము. ఆ రోజే ఎందుకు అరెస్టు చేయలేము? పోలీసు అధికారులు రిజిస్ట్రేషను అధికారులు వారితో కుమ్మక్కయినారు. ఇన్‌ఫ్లూయెన్సియల్ పర్సనల్ సహాయముతో వారు బయటకు వెళ్లిపోయారు.

One of the residents of the Hyderabad City stated in the News paper that he has seen these people in Karachi. Have you tried to contact that gentleman and tried to find out from him as to where he has seen them, etc.? కనుక్కోవాలిగదా. మోసపోయినవారికి ఏ విధంగా ఆర్థిక సహాయం అందిస్తారంటే మంత్రిగారు ఏమి చెప్పారు, కోర్టు పర్మిషను అడిగాము అని. పాస్‌పోర్టు కాంపౌండు చేయవలసిన అవసరం లేదు. వారు వెళ్లిపోయారు. ఇవాళ ఎంబాసీని కాంటాక్టు చేసి యీ వ్యక్తులను అక్కడి నుండి తిరిగి యీ దేశానికి పిలిపించే అధికారం మనకు వుందా లేదా? ఇంటర్‌పోల్ పోలీసు అధికారులతో కాంటాక్టు చేసి వారికి యీ కేసు రెఫర్ చేసి వారి చేత యిన్వెస్టిగేట్ చేయిస్తారా?

Will you take up this matter with the Central Government? దానికి అబ్జక్షను వుండవలసిన అవసరం లేదు. స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పండి.

శ్రీ ఎన్. భాస్కరరావు :- చేయిస్తానని చెప్పడంలో అబ్జక్షను ఏమీ లేదు. చిట్ ఫండు ఫ్రాడ్‌లో రు. 21 లక్షల 60 వేలు అని చదివాను నా స్టేటుమెంటులో. మిగిలినవాటి గురించి నావద్ద యిన్ఫర్మేషను లేదు. కారణం, చిట్‌ఫండు గురించి అడిగారు. 12-9-83 నాడు అక్కడ ఫ్రాడ్ నడుస్తున్నదని ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. వెంటనే 15-9-1983 నాడు ఆఫీసర్సు వెళ్లి యినస్పెక్టు చేసి రికార్డ్సు అన్ని బోగస్‌గా వున్నవి గనుక దీనిని వైండప్ చేయడానికి ప్రొసీడింగ్సు తీసుకోవాలని కరెక్టుగానే చెప్పారు. చెప్పిన తరువాత వెంటనే వారు స్టెప్స్ తీసుకున్నారు. కోర్టులో పిటిషను వేసేప్పటికి ఆ రోజు సెలవు అయింది. కోర్టు రీఓపెన్ అయిన తరువాత పిటిషను తీసుకోవడం జరిగింది. కాబట్టి స్టెప్స్ తీసుకోలేదు అని చెప్పడములో వాస్తవం లేదు, చిట్‌ఫండు వరకు పరిమితం చేశారు.

SRI M. VENKAIAH NAIDU : This matter involved crores of rupees.

వారి మీద పూర్తి చర్య తీసుకోలేదు. 15-9-1983 నాడు మీ ఆఫీసరు చెక్ చేశాడు. దానిని వైండప్ చేయాలని రికమండు చేశారు. అదే రోజు మీరు బ్యాంకులకు యిన్స్ట్రక్షన్సు యిచ్చారా ?

On the same day, have you asked the Banks to forzen their accounts ?

ఆ రోజు యిచ్చినటువంటి రిపోర్టు ప్రకారం ఛీటింగులో యిన్‌వాల్వ అయ్యారని దానిలో వుందిగదా, ఛీటింగు క్రింద ఎందుకు యాక్షను తీసుకోలేదు ? ప్రైమాఫేసియా యిన్వెస్టిగేషను జరిగింది.

Who are the officers investigated this matter ?

మంత్రిగారు విచారణ జరిపించడానికి అభ్యంతరం లేదంటున్నారు, మేము యిచ్చిన నోటీసులో ఎల్.జి. ఫైనాన్సెస్, ఎపార్ట్‌మెంట్సు బిజినెస్, హౌసింగు విషయాలు వున్నవి ఛీటింగు యీవిధంగా చేసిన తరువాత శాసన సభలో యీ విషయాలు తిరుగాదోడితే తప్ప లేకపోతే మోసపోయినవారు వచ్చి ఫిర్యాదు యిస్తే తప్ప మీ పోలీసులు చర్య తీసుకోరని చెప్పడం, అధికారులు వ్రాసి యిచ్చిందే మంత్రిగారు చదవడం న్యాయం కాదు.

in view of the seriousness involved in the matter, will he order for re-enquiry into the matter ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇది సీరియస్ మేటర్ అని వారితో ఏకీభవిస్తున్నాను. దానిని పూర్తిగా రీఎంక్వయిరీ చేయించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం వుండడానికి వీలు లేదు. ఉండదని మనవి చేస్తున్నాను.. యింక్లూడింగ్ దీస్ - ఎల్ అండ్ జి ఫైనాన్సెస్, హైదరాబాదు పబ్లిక్ వెల్ఫేరు కంపెనీ, హౌసింగు కంపెనీ, ఎపార్ట్‌మెంట్సు, ఫిల్మ్ క్వీన్వర్, యివి అన్నీ తెలుసుకొని వారి ఆస్థిపాస్థులు ఎక్కడ వున్నవి ఏమిటో వెంటనే చర్య తీసుకోవలసిందిగా యీ రోజే వారికి వ్రాసి తెలియజేయడం జరుగుతుంది, ఎలాంటి జాప్యం జరుగదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- వారు చేసిన కార్యకలాపాలలో అతి ప్రధానమైనది చిట్‌ఫండు కంపెనీ. చిట్‌ఫండు కంపెనీ సందర్భంగా కోట్ల రూపాయల నష్టం జరిగింది, రు. 21 లక్షలు అన్నారు.

SRI N. BHASKARA RAO : As per the information available, I have informed the House.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- కోట్ల రూపాయల నష్టం జరిగిందని, దాని సభ్యులే వచ్చి ఒక్కొక్క సభ్యుడి పేరట వివరాలతోసహా యిస్తే రు. 21 లక్షలు అని చెబితే ఎంత లైట్‌గా యీ సమస్యను తీసుకుంటున్నారో తెలుస్తున్నది.

They have already gone.
ఆ చిట్ ఫండు యజమాని పేరు చెబుతారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- చెబుతాను.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :- మొత్తం విషయంపైన రీఎంక్వయిరీ చేస్తామన్నారు. వీరు మోసం చేయడములో ఎవరెవరు సహాయపడ్డారు, ఏ ఏ స్టేజీలలో ఏ ఏ ఆఫీసరు వారి విధి నిర్వాహణలో పొరపాటు చేశారు అనేది తెలుసుకొని వారి మీద చర్య తీసుకోవలసిన అవసరం వుంది.

Will that matter also be included?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఎలాంటి అభ్యంతరం లేదు. ఇవి అన్నీ క్రోడీకరించి అందులో వ్రాస్తాను. కావాలంటే అన్ని విషయాలు చూపిస్తాను.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :- ఈ విషయములో మంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి యింటర్ పోల్ కు రెఫరు చేయడానికి ఒప్పుకున్నారుగదా.

శ్రీ ఎన్. భాస్కరరావు :- తప్పు లేదు. తప్పకుండా యిప్పుడే వారికి చర్య తీసుకోమ్మని చెబుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేన రెడ్డి :- ఈ ప్రశ్న పూర్తి అయ్యేలోపల యాజమాని పేరు ముఖ్యమంత్రి పేరు చెబుతామన్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- చెబుతాను అన్నాను. నేను పోవడం లేదు. ఇక్కడే వుంటాను, యీ రోజంతా యిక్కడ బిజినెస్ వుంది, ఎక్కడ పోవడం లేదు. ఆ టైములో ఎవరు వున్నారు ఏమిటీ అనేది వేరిఫై చేసి చెబుతాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- మంత్రిగారు ఏకపక్షంగా సగం సమాధానం చెప్పడం న్యాయం కాదు. ఇది పార్లమెంటరీ పద్ధతికి సమ్మతమైనది కాదు. పాయింటు ఏమంటే

A Minister cannot take the House for granted.
He was good enough to disclose the piece of information liberally. Therefore, he has morally and legally taken the House into total confidence.

మిస్టరు స్పీకరు :- చెబుతామన్నారుగదా.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- ఎప్పుడు ?

శ్రీ ఎన్. ఇంద్రసేన రెడ్డి :- ఈ రోజు హౌస్ ఎడ్జర్న్ కాకముందు చెబుతారా ?

శ్రీ ఎస్. బాస్కరరావు :- ఈ రోజంతా యిక్కడే వుంటాను. వెళ్లే ముందు చెబుతాను.

re : Social boycot of Rajaka families in Pydurupadu village and State-wide Dharna by Rajaka Sangham from 19-3-1984

శ్రీ బి. సమ్మయ్య :- ఇది మన. రాష్ట్రంలో వున్న దాదాపు 35 లక్షల మంది రజకులకు సంబంధించిన సమస్య. ఈ రజకులు లేకపోతే అందరికీ యిబ్బందికరమైన సమస్యే. వీరికి అపరిష్కృతంగా వున్న కోరికలు కొన్ని వున్నాయి. అంతే కాకుండా వీరిపైన అత్యాచారాలు అక్కడక్కడ గ్రామాలలో జరుగుతున్నాయి. దీనితో ప్రత్యేకంగా విజయవాడ తాలూకాలో పైదూరుపాడు గ్రామములో శ్రీ రంగినేని రామయ్య కుమారుడు శ్రీ పిచ్చయ్యగారి యింటిలో విందు జరుగుతున్న సందర్భంలో రైతులు భోజనం చేసిన తరువాత ఎంగిలి విస్తర్లు ఎత్తివేయడానికి రజకులు నిరాకరించినారని, తర్వాత రజకులు తాము చేస్తున్న వెట్టిచాకిరీకి జీతం పెంచమని అడిగినందుకు వీరిని ఆ గ్రామము లోపల పూర్తిగా బాయికాట్ చేసిన సందర్భం వుంది. అంతేకాకుండా వీరు బట్టలు ఉతకవలసిన అవసరం లేదని, జీతం పెంచకుండా చాకిరీ చేయమని జనవరి 29 వ తేదీన యీ విధంగా వీరిని ఆ గ్రామములో కష్ట పెట్టడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామములో వారు పెట్టిన యిబ్బందులలో ఒక సంవత్సరంనుంచి వీరు చేసినటువంటి చాకిరీకి యివ్వవలసిన జీతాలు కూడా యివ్వడానికి నిరాకరించినారు. వీరు గవర్నమెంటు పోరంబోకు భూములలో వేసుకున్న గుడిసెలు ఖాళీ చేయవలసిందిగా కోరడం జరిగింది. వీరి తాతలు, తండ్రుల నాటినుంచి దేవుడు మాన్యాలు తిరిగి యిచ్చివేయాలని అడగడం, మరియు వీరు ఆ గ్రామములో మంచినీటి పంపుల దగ్గర నీళ్లు పట్టుకోనివ్వకుండా యిబ్బంది పెట్టిన పరిస్థితి కూడా వుంది. ఈ విధంగా పైదూరపాడు గ్రామములో రైతులు రజకులను యిబ్బంది పెడితే అక్కడ జిల్లా అధికారులకు పిటిషనులు యిచ్చినా కూడా దీనిపైన చర్య తీసుకోకపోవడం చాలా శోచనీయం. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి రజకులపై అక్కడక్కడ అత్యాచారాలు జరుగుతూ. బాయికాట్ జరుగుతూ ఉంటే, వారికి యీ ప్రభుత్వం మీద నమ్మకం యెట్లా ఉంటుంది? అందువల్ల పైదూరపాడు గ్రామములోపల యీ రజకులను యిబ్బంది పెట్టి, బాయికాట్ చేస్తే యీ విషయం పైన విచారణ జరిపించి దీనికి కారకులైన వారి పైన కఠినమైన శిక్ష అమలు జరిగేటట్లు ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలి. అంతేకాకుండా యీ నెల 19 వ తారీఖున రజకులు అన్ని జిల్లాల నుంచి యీ హైదరాబాదు పట్టణానికి చేరి ఊరేగింపుగా యీ అసెంబ్లీ భవనం వరకు వచ్చి, వారి కోర్కెలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దీనిలో వారు వెలిబుచ్చిన 9 కోర్కెలు అపరిష్కృతంగా శాశ్వతంగా నిలిచిపోయినాయి. వీటిని గురించి ప్రభుత్వం సత్వరం శ్రద్ధ తీసుకోవాలని చెప్పినారు. ఆ కోర్కెలు-

యేమిటంటే 1. షెడ్యూలు కులాల జాబితాలో చేర్చవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయుట. 2. అనాదిగా వృత్తి చేయుచున్న రజక వృత్తి చెరువులకు నిర్నిబంధంగా సర్వహక్కులతో పట్టాలు యిప్పించుట. 3. ఆంధ్రప్రదేశ్ వాషరమెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషను లోపల అనధికార సభ్యులతో కూడిన డైరెక్టర్ల బోర్డును నామినేట్ చేయుట మరియు వృత్తి పరికరములు తయారీ పరిశ్రమలు స్థాపించుట. 4. పూర్తి సబ్సిడీ గ్రాంటుతో ప్రభుత్వమే దోభీఘాట్ నిర్మాణం చేయించుట. 5. శాసనమండలి, రాజ్యసభ, స్థానిక సంస్థలు యెన్నికలలో కూడా వీరికి సరియైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించుట. 6. రజకులపై జరుగుతున్న వివిధ రకాల అమానుష చర్యల నుండి రక్షణ కల్పించుట. 7. వృత్తిదారులకు ఎక్స్‌గ్రేషియా, వృద్ధాప్యం పెన్షను మరియు గ్రూప్ యిన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించుట. 8. రజక నిరుద్యోగ యువకులకు వృత్తి శిక్షణ యిచ్చి. హామీలేని పద్ధతిలో ఋణములు యిచ్చి ఎలక్ట్రికల్ డ్రైక్లీనింగ్ షాపులను యేర్పాటు చేయుట. 9. నివేశన స్థలాల కేటాయింపు, పక్కా గృహ నిర్మాణ పథకం విధిగా అమలు జరుపుట. ఈ విధంగా చేయాలని వారు 9 కోర్కెలు కోరడం జరిగింది. దీని లోపల రాష్ట్ర ప్రభుత్వం సత్వరం చర్య తీసుకొని వారికి హామీలు యిచ్చి యివి అమలు జరిపి వారు సమాజం లోపల ధైర్యంగా బ్రతకడానికి అవకాశం కల్పించవలసిన బాధ్యత యీ రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. ఎందుచేతనంటే యీనాడు రాష్ట్ర వ్యాపితంగా రజకులు పడే ఆందోళనను. ఇక్కట్లను దూరం చేసి యీ ప్రభుత్వం రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. కనుక మంత్రిగారికి చెప్పేదేమిటంటే వారు వెలిబుచ్చిన యీ 9 కోర్కెలలో యే కోర్కెలను యెంత కాలంలో తీర్చగలరనేది ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి. ఇంకా యేమైనా మిగిలినవి యీ రాష్ట్ర ప్రభుత్వం నుండి కానటువంటివి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేసి వీటిని యెప్పటివరకు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందనేది రాష్ట్రంలో వున్న 35 లక్షల రజకులకు హామీ యివ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఈ రజకులు గత అనేక సంవత్సరములుగా ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. గత ప్రభుత్వం హయాంలో కూడా వీరు ఆందోళన చేయడం జరిగింది. ఆ నాడు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండగా వీరి కోరికలలో కొన్నింటిని పరిశీలించి వీరికి ఒక కార్పొరేషనును యేర్పాటు చేయడం కొంత రూ. 50 లక్షలు ఆ నాడు ప్రభుత్వం కూడా తన షేర్ ధనంగా యివ్వడం జరిగింది. కాని ఆ రోజున యేవైతే మిగిలిన కోరికలని చెప్పబడినాయో అవి పరిశీలిస్తామని అన్నారో, ఆ కోరికలను వేటిని యీనాటి వరకు అమలుజరప లేదు. రెండవది వీరి

గ్రామాలలో ఉండే చాకిరేవులు వీటికి రిజర్వు చేయడం విషయంలో కాని; దోబీఘాటు నిర్మించేప్పుడు పంచాయితీరాజ్ శాఖతో సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటువారు కాంట్రాక్టు చేసి పంచాయితీరాజ్ డిపార్టుమెంటు యెక్కడయితే మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఎన్. ఆర్. ఇ. పి. క్రింద యీ బోర్‌వెల్స్ వేస్తున్నారో వాటిలో ఒక బోర్‌వెల్‌ను అక్కడ ప్రతి గ్రామానికి కూడా యీ వాషర్‌మెన్‌కు కేటాయించి. దానికి మనము ఎన్. ఆర్. ఇ. పి. క్రింద యిచ్చే గ్రాంటు రూ. 10 లక్షలు రూ. 15 లక్షలతో అక్కడ వీరికి చిన్న తొట్టె కట్టించడములో అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. అదే విధంగా ఆ గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా బట్టలు ఉతుకుకొని చాకిరేవులు యేవయితే ఉన్నాయో అవి వారికి రిజర్వు చేయడంలో యిబ్బంది ఉండవలసిన అవసరం లేదు. అదేకాకుండా 14 రాష్ట్రాలలో యీ నాడు ఎస్. సి. కులంతో రజకులను చేర్చినట్లు మనకు తెలుస్తోంది. మిగతా రాష్ట్రాలలో యీ పరిస్థితి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వీరికి ఉండేటటువంటి అవకాశాన్ని కల్పించాలని కేంద్రప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయవలసిన అవసరం యెంతో ఉంది. ఇది రాజ్యాంగబద్ధంగా కాన్‌స్టిట్యూషనల్ ఎఫెక్ట్‌తో ఉన్నప్పటికీ కూడా దీని విషయంలో, తగిన సమయంలో సరియైన ఆలోచనచేసి తగిన నిర్ణయం కేంద్రం తీసుకుంటుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు వారి కోరికను అంగీకరించడంలో తప్పు లేదు. నేనేమంటున్నానంటే సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు పని యేమిటంటే యెవరయినా వస్తే రిప్రజెంట్ చేయమనడం కాదు. సంఘంలో బలహీనవర్గాలు, వెనుకబడిన వర్గాలు, పేదవర్గాలు యేవైతే ఉన్నాయో వారి సంక్షేమానికి కావలసిన క్రొత్త స్కీములు ఆలోచించి అమలుపరచవలసింది పోనిచ్చి వారు హైదరాబాదు దాకా రావడం ఆందోళన చేయడం, యీ పరిస్థితులను తీసుకొని రావడం మంచిది కాదు.

సమాజంలో కడుహీనంగా బ్రతుకుతున్న వారిలో యీ రజకులు ఒకరే. వీరి పని, యీ అపోజిషన్‌లో ఉండే నా పనికూడా దాదాపు ఒకటిగానేవుంది. ఎందుచేతనంటే వారేమో బట్టలకు పట్టిన మురికిని పోగొట్టడానికి ఉతుకుతూ వుంటారు. మేము యేమో మంత్రుల మురికిని. అవినీతిని, యీ మురికిని ఉతుకుతూ ఉంటాము. వీరి బిజినెస్ లాభదాయకంగా లేదు. మా బిజినెస్ లాభదాయకంగా లేదు. ఇద్దరినీ ఒకటిగానే అన్యాయంగా ఉంది. మాకు అంటే చేసుకున్న పాపాన్ని చూసుకోక తప్పదని, ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తర్వాత ప్రతిపక్షంలో ఉండి మేము యీ కార్యక్రమాన్ని కొనసాగించాలి. కొనసాగిస్తునే ఉంటాము. నిరాశ చెందే పరిస్థితి లేదు. తరతరాలుగా త్రొక్కివేయబడిన రజకులు యెవరయితే ఉన్నారో వీరి కనీస కోర్కెలను సాధ్యమైనంతవరకు మనము అమలుపరచడానికి ప్రభుత్వం చొరవతీసుకోవాలని, మన సాంఘిక సంక్షేమ

re : Social boycot of Rajaka families in Pydurupadu village and State-wide Dharna by Rajaka Sangham from 19-3-1984

శాఖామంత్రిగారికి యీ బలహీనవర్గాల పట్ల అభిమానం ఉంది కాబట్టి ఆ వర్గాలనుంచి వచ్చినారు కాబట్టి వీరి సమస్యలను సానుభూతితో అర్థం చేసుకొని కాలయాపన చేయకుండా పనము చేయగలిగినన్ని పనులు వీలైనంత తొందరలో సక్రమమైన పద్ధతిలో అమలు పరచడానికి యిప్పుడయినా ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి ముఖ్యంగా సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగారికి చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

12 Noon శ్రీమతి జి. మాధవి :- అధ్యక్షా, ఈనాడు రజకులపై అత్యాచారాలు, దౌర్జన్య కాండలు అనేక చోట్ల జరుగుచున్నట్లు. సాంఘికంగా బహిష్కరించడం వంటి అక్రమాలు చాలా వున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్రము మొత్తము మీద 40 లక్షల రజకులున్నారు. వాళ్లకు సామాజికంగా అన్యాయము జరగకుండా ఆర్థికంగా వెనుకబడిన వాళ్లకు రక్షణ కల్పించవలసిన అవసరము ఎంతయినా వుంది. వాళ్లను షెడ్యూల్డు క్యాస్ట్ క్రింద చేర్చవలెనని చాలా కాలము నుండి ప్రయత్నము చేస్తున్నారు. వారొక మెమొరాండము కూడా యివ్వడం జరిగింది. వాళ్ళు ఈ సందర్భంగా మొన్న 19-వ తేదీన ప్రొసెషన్ కూడా చేశారు. మిగతా రాష్ట్రాలలో రజకులను ఎస్. సి. ల క్రింద చేర్పించి వాళ్లకు వచ్చే సౌకర్యాలన్నీ యివ్వడం జరగవలెనని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి గట్టి సిఫారసు చేయవలెనని వారు మెమొరాండములో కోరినారు, గ్రామీణ ప్రాంతాలలో. పట్టణ ప్రాంతాలలో వాళ్లకు దోబీ ఘాట్లు ఏర్పాటు చేయవలసిన అవసరము ఎంతయినా వుంది. కార్పొరేషన్స్ ఇందుకు అవసరమైన డబ్బు కేటాయించేటట్లు ప్రభుత్వము ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వాలి. వారి కోరికలు కొంతవరకు సమంజసంగా వున్నాయి. కాబట్టి పరిష్కరించడానికి జాప్యము చేయకుండా, వాళ్లకు ముఖ్యంగా సబ్సిడీ గాని, ఋణసౌకర్యం గాని బి. సి. కార్పొరేషన్స్ నుండి వచ్చే నిధులను మంజూరు చేసి. వారి సమస్యను పరిష్కరించవలెనని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా, వెంకయ్యనాయుడు గారు మాట్లాడుతూ రజకులపని ఏవిధంగానైతే బట్టలమురికిని తీసివేయడం వుంటున్నదో, అదేవిధంగా ప్రతిపక్ష సభ్యులకు కూడా మంత్రుల అవినీతిని. మురికిని తీసి శుభ్రపరచే పని ఏర్పడుతున్నదని అన్నారు. అసలు ఇక్కడి మంత్రులకు మురికి లేనపుడు వారికి మంత్రుల మురికినితీసి శుభ్రపరచే పనే లేదు. కాని 40 లక్షల మంది రజకులకు మాత్రం బట్టల మురికి తీసే బాధ్యత వుంది, యుగయుగాలుగా. తరతరాలుగా అసహ్యకరమైన మన బట్టల మురికిని తీసి శుభ్రపరస్తున్నారు. రజకుల కోరికలు సమంజసమైనవి. మన సమాజంలో వెనకబడిన వర్గమది. వారి కనీస సౌకర్యాలు కల్పించడం మన ప్రభుత్వము యొక్క నైతిక బాధ్యత. దోబీఘాట్స్ కట్టడానికి పంచాయితీ వారి యొక్క వాటా యివ్వాలని అడుగుతున్నారు, పంచాయితీలదగ్గర డబ్బులు లేవని అంటున్నారు. అందువల్ల మొత్తము

ప్రభుత్వమే భరించి దోబీ ఘాట్స్ వెంటనే కట్టించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. వారి జీవన పరిస్థితులను మెరుగు పరచుటకు ప్రత్యేకంగా వారికి అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

( శ్రీ ఇ. వాసుదేవరావు గారు అధ్యక్ష స్థానములో వున్నారు )

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, రజకుల వృత్తి నానాటికి దిగజారిపోతున్నది పతనమై పోతున్నది. ఇస్త్రీ చేయడం చాలా మంది నేర్చుకున్న తరువాత వారి పని తగ్గి పోయింది. జనరల్‌గా కొన్ని కుటుంబాలు పనిలేక నిరుద్యోగులుగా అయి, వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. డబ్బులు కేటాయించామని అంటారు. పోయిన సంవత్స రము వారొకసారి ఇక్కడకు వచ్చి మంత్రి గారిని కలిశారు. ప్రభుత్వము కూడా ఘనంగా దోబీ ఘాట్స్‌కు డబ్బు కేటాయిస్తామని చెప్పారు. పంచాయితీ యింత కట్టాలి, మేము ఇంత కడుతామంటే పంచాయితీ దగ్గర మాత్రం డబ్బులు లేవు. సమాజంలో ఒక భాగంగా వున్న సమస్య ఇది. వారిలో నిరుద్యోగులైన వారికి వేరే పని కల్పించే దానికి ఆలోచన చేయాలి. గ్రామాలలో ఓపెన్ వెల్స్ లేవు. బోర్ వెల్స్ దగ్గరకు రావడం జరుగుచున్నది. ప్రభుత్వము దోబీ ఘాట్స్‌కు నీరు సప్లయి చేయుటకు గాను బోర్స్ అయినా ఏర్పాటుచేసి, అందుకు ఎక్కువ డబ్బు కేటాయించి, ఈ సమస్యను పరిష్కరించవలెనని మనవి చేస్తున్నాను. రజకుల పిల్లల చదువునకు గాను ప్రత్యేక శ్రద్ధ చూపి. ప్రత్యేక సదుపాయాలను కల్పించాలి.

శ్రీ ఎం. జగన్నాధం :- అధ్యక్షా. రజకులు యిచ్చిన వినతి పత్రమును తమ రికి పంపుతున్నాను. రజకుల సమస్య అందరికి అవసరమైంది. అసలు ఆరోగ్యశాఖకు మీరు ఎంతయితే ఖర్చు చేస్తున్నారో. ఆ ఖర్చును ఎక్కువ చేయకుండా రజకులు మన బట్టలను శుభ్రపరచి మన ఆరోగ్యాన్ని కొంతవరకు కాపాడి మందుల అవసరము లేకుండా తోడ్పడుతూ, మన సమాజానికి, సంఘానికి పరోక్షంగా సహాయపడుతున్నారు. గత ప్రభుత్వము వారి ఆందోళనను అంగీకరించి, రు. 50 లక్షలు కేటాయించి దోబీ ఘాట్స్ నిర్మాణానికి డిజైన్స్‌కూడా వేశారు, దోబీ ఘాట్‌కు రు.25 వేలో, 50 వేలో అయితే. 50 పర్సెంటు రజకులను కట్టాలని అంటున్నారు. వారిదగ్గరనుండి అంతడబ్బులు ఎక్కడినుండి వస్తాయి ? రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు తరచుగా అనావృష్టికి గురవుతున్నాయి. నీటి ఎద్దడి ఏర్పడుతున్నది. రజకులు డబ్బు కట్టే పరిస్థితిలో లేరు. కనుక ప్రభుత్వమే దశలవారిగానైనా దోబీఘాట్స్‌ను నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవది ఉత్తర దేశములో రజకులను షెడ్యూల్ కులాల క్రిందకు చేర్చినారు. మన ప్రభుత్వము కూడా క్యాబినెట్‌లో ఈ విషయముపై తక్షణమే ఎస్. సి. లో చేర్చేలా నిర్ణయం తీసుకొని కేంద్రానికి సిఫారసు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. జైళ్లలో. ఆసుపత్రులలో

బట్టలుతికే అవసరముంది. అక్కడ ఆ పనులకు తప్పకుండా రజకులనే ఎపాయింట్ చేయాలి, వారి వృత్తిని వారికే యివ్వాలి. కాని కొందరు ఇతర కులంవారు వచ్చి, ఈ పనులకు ఎప్పాయింట్ చేయబడుతున్నారు. అటువంటిది జరగకుండా రజకులకే యిచ్చే ట్లుగా చూడాలని కోరుతున్నాను.

40 లక్షల రజకులకు రాజకీయంగా ప్రాధాన్యత యివ్వడం కూడా అవసరము. ఎందుకంటే, వాళ్లలో ఇంతవరకు ఎం ఎల్, ఎ గా గాని ఎం. పి,గా గాని రావడం జర గలేదు. ఈ శాసన సభలో రజకులకు కూడా శాసన సభ్యులుగా వచ్చేటందుకు తగిన అవకాశము కల్పించాలని కోరుతున్నాను. ఈ మెమొరాండం కాపిని తమకి పంపు తున్నాను.

(ప్రతిని అధ్యక్షస్థానంలో వున్న శ్రీ వాసుదేవరావు గారికి పంపగా, వారు మంత్రిగారికి పంపిరి)

శ్రీమతి కె. ప్రతిభా భారతి - అధ్యక్షా, 29-1-1984 తేదీన కృష్ణా జిల్లా విజయవాడ తాలూకా పైడూరుపాదు గ్రామంలో ఒక వెలమ కుటుంబం యింటివద్ద వివాహం జరిగింది. ఆ గ్రామంలో రజకులను విందు అయిన తరువాత విస్తర్లు తీసి వేయాలని కోరడం జరిగింది. రజకులకు చెల్లించవలసిన పారితోషకం ఉగాదికి బదులు సంక్రాంతికి చెల్లించాలని కోరి ఉండిరి. ఆ కోరికను గ్రామ పెద్దలు తిరస్కరించిరి. మరియు రజకులు కోరిన భత్యము పెంచడానికి కూడా తిరస్కరించిరి. వివాహము అయిన తరువాత ఆ గ్రామంలోని వారు రజకులను వేధించడానికి ప్రయత్నం చేసారు, ఈ సమాచారం అందిన వెంటనే విజయవాడ సబ్ కలెక్టరు గారు, తహశిల్దారు గారిని గ్రామానికి వెళ్లి గ్రామస్థులకు రజకుల మధ్య సర్దుబాటు చేసి సయోధ్య కుదర్చవల సిందిగా ఆదేశించడం జరిగింది. మొదలు రెండు వైపుల వారు సయోధ్యకు ఒప్పుకో లేదు. తదుపరి కలెక్టరుగారు యిచ్చిన తీర్పు ఒప్పుకోవడానికి సన్నద్ధులైరి. అదే విధంగా ఆ ఇరువర్గాల వారిని విజయవాడకు పిలిపించి జీతభత్యాలు హెచ్చించడం లోనూ ముందుగానే అనగా ఉగాదికి బదులు సంక్రాంతికి పారితోషికం చెల్లించేట్లుగానూ పరిష్కా రము చేసిరి. ఇరుపక్షాల వారికి సంబంధించిన 5 మంది పెద్ద మనుషుల చేత సయోధ్య పత్రముపై సంతకము చేయించి సమాధాన పడి వారివురు గ్రామానికి వెళ్లిరి. అందువల్ల రజకులను వెలివేయుట అన్నది ఉత్పన్నం కాలేదు. శాంతిభద్రతల సమస్య కూడా ఏమీ ఏర్పడలేదు. ఆ గ్రామంలో పరిస్థితి చాలా ప్రశాంతంగా ఉంది. విజయ వాడ తాలూకా మెజిస్ట్రేటు వారి పరిస్థితిని గమనించడం జరుగుతోంది తరువాత ఆంధ్ర ప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ 19-3-1984 తేదీన తమ సమస్యలను పరిష్కరించడానికి గాను శాసన సభకు ఊరేగింపుగా వచ్చి వినతి పత్రాన్ని యిచ్చారు. పై సంస్థ

11 కోర్కెలు కోరారు. అయితే ముఖ్యమంత్రిగారు యీ విషయంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారితోనూ, వెనుకబడిన శాఖ ప్రభుత్వ కార్యదర్శితోనూ యీ రోజు సాయంత్రము 3 గంటలకు రజకుల కోర్కెల పరిశీలన విషయంలో సమావేశము ఏర్పాటుచేయడం జరిగింది. గౌరవనీయులైన సభ్యులు వారి సూచనలు యీ విషయంలో యివ్వడం జరిగింది. అవన్నీ నోట్ చేసుకున్నాము, దీనిమీద చర్చ జరిగినపుడు అన్ని విషయాలు చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- మీటింగు పెట్టిన తరువాత ఏఏ విషయాలపైన ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుందో సభలో సోషల్ వెల్ఫేర్ డిమాండు పద్దులు చర్చకు వచ్చినపుడు సమాధానంలో మంత్రిగారు ప్రకటన చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- తప్పకుండా నా డిమాండ్సుకు సంబంధించిన చర్చలకు సమాధానంలో ఆ ప్రకటన చేస్తాను.

## Re : STRIKE BY THE WORKERS OF THE AJAM JAHI MILLS, WARANGAL from 14-3-1984.

శ్రీ ఎం. జగన్నాధం :- అధ్యక్షా, ఇపుడు ముఖ్యంగా తెలంగాణా జిల్లాలో ఉన్న ఒకే పరిశ్రమ యీ అజంజాహి మిల్లు 5,000 మంది వర్కర్సుతో నడుస్తున్నది. అక్కడ 13వ తేదీ నుంచి స్ట్రైయిక్ జరుగుతూ ఉంటే మేనేజిమెంటువారు తమంతట తామే ఆ మిల్లు బందు ప్రకటిస్తే ప్రభుత్వానికి గాని, లేబర్ డిపార్టుమెంటుకు గాని మంత్రిగారికి గాని చీమకుట్టినట్లు కూడా లేదు. పైపెచ్చు 144 సెక్షను విధించారు. మిల్లు బయటే కాకుండా మిల్లులో కూడా 144 సెక్షనును విధించారు. అక్కడ ఏ విధమైన ఘర్షణ కాని కోట్లాటలు గాని ఏమీ లేవు. వాస్తవంగా అక్కడ బాయిలర్ సెక్షనులో ఉన్న 500 మంది కార్మికులు ఏమి అడుగుతున్నారంటే అరగంట లంచ్ టైములో కూడా వారికి జీతం కట్టి యివ్వాలని రెండు సంవత్సరాలనుంచి ఆందోళన చేస్తున్నారు. దానికి మేనేజిమెంటు నిర్లక్ష్య వైఖరివల్ల సమ్మె చేస్తామని నోటీసు కూడా యిచ్చారు. అంత మాత్రం చేతనే యాజమాన్యమువారు దీనిని స్ట్రైయిక్‌గా చిత్రీకరించి స్ట్రైయిక్ మీద ఏలాంటి పరిస్థితి కలిగింది ప్రభుత్వానికి వారు తెలియపరచకుండా, ప్రభుత్వ ప్రతినిధులు రావడం గాని, కమీషనర్ ఆఫ్ లేబరు యూనియన్ నాయకులతో సమావేశము కానీ జరప లేదు. స్ట్రైయిక్ జరిగినా అక్కడ రాజీగా చేయడానికి ఏమీ చర్యలు తీసుకోలేదు. వరంగల్ పట్టణంలో వేలాదిమంది ఉన్న మిల్లు కార్మికులు ఒక అడుగు ముందు వేసి ఉంటే అక్కడ లాఠీ చార్జీ వంటి పరిస్థితులు ఏర్పడతాయి. కాని యూనియన్ వారు సామర్ధ్యముతో, అధికారులకు, ప్రభుత్వానికి పట్టింపు లేకపోయినా వరంగల్ పట్టణంలో ఎటువంటి దుస్థితి రాకుండా కాపాడారు. ఇపుడు ప్రభుత్వం, లేబరు డిపార్టుమెంటువారు యీ కార్మికుల సంక్షేమం, బోనస్ విషయంలో ప్రభుత్వం తనంతట తానుగా ముందుకు

Re : Strike by the working of the Azam Jahi Mills, Warangal from 14-3-1984

వచ్చి సమస్యను పరిష్కారం చేయవలసిందిగా అధ్యక్షులవారి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :- వరంగల్ చాలా ప్రధానమైన పట్టణం. అక్కడ ఉన్న పరిశ్రమ ఒక అజం జాహి మిల్లు ఒక్కటే. అక్కడ జరిగిన ఆ మిల్లు లే ఆఫ్ కు సంబంధించి ముఖ్యంగా వర్కర్సు స్ట్రయిక్ సంబంధించి అక్కడ వున్న యూనియన్స్‌లో కొంత అవ్యవస్థ పరిస్థితివున్నట్లు కనిపిస్తున్నది. అయితే యూనియన్ ఎలక్షన్స్ అక్టోబరు 30వ తేదీ నాటికి పూర్తికావాలి. కాని అక్టోబరు తరువాత ఫిబ్రవరి అన్నారు. తరువాత మార్చిలో ఎలక్షన్స్‌జరుపుతామని మరల ఏప్రిల్ అని యీ విధంగా ఎలక్షన్స్ పోస్టుపోను జరిగినట్లుసమాచారం ఉంది. తర్వాత ఈ ఒపీనియన్ పోల్ కండక్టుచేద్దామని అక్కడవున్న కాంటీన్ లోపల కార్మికులు బారులు తీర్చి నిలబడినపుడు, ఆ ఒపీనియన్ పోల్ జరగకుండా ఆ మిల్లు ప్రెమిసెస్‌లో ఏమీ సంఘటనలు జరగకుండా 144 సెక్షను లోపలనే విధించారు. మిల్లు బయట 144 సెక్షను విధించవచ్చును గాని మిల్లులోపల 144 సెక్షను విధించి ఒపీనియన్ పోల్ జరగకుండా మేనేజిమెంటువారు ఎందుకు చేసినట్లు ? ఆ మిల్లులోని బాయిలర్ డిపార్టుమెంటులో ఉన్న వారు లంచ్ అవర్ లేకుండా కంటిన్యువస్‌గా పనిచేస్తున్నందువల్ల వారికి అదనంగా జీతం యివ్వాలని కోరారు. అందుకు వారు 12 వ తేదీనుంచి స్ట్రయిక్ చేసారు. బాయిలర్ డిపార్టుమెంటువారు స్ట్రయిక్ చేస్తే మొత్తం మిల్లును ఆపివేయవలసిన అవసరం ఏమి వచ్చింది ? బాయిలర్ డిపార్టుమెంటువారు పని ఆపినా పవర్‌తో మిల్లును నడిపించవచ్చును. ఈ సంఘటనలవల్ల కార్మికులలో నిరాశ, నిస్పృహలతో యీ స్ట్రయిక్ చేసినపుడు ప్రభుత్వం వారి కోర్కెలను పరిశీలించి వారి సంక్షేమం దృష్టిలో పెట్టుకుని వారి కోర్కెలలో సబబైనవి తీర్చడానికి ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఒపీనియన్ పోల్ పెట్టడం దానిని కాన్సిల్ చేయడం. ఎలక్షన్స్ పోస్టుపోన్ చేయడం ఇవంతా అవ్యవస్థ పరిస్థితికి దారి తీసింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని స్ట్రయిక్ మానేయడానికి, కార్మికుల కోరికలను తీర్చడానికి, యాజమాన్యం సరైన విధంగా మిల్స్ నడపడానికి ఆదేశాలు ఇచ్చి, కార్మికులను వెంటనే పనిలోకి రప్పించే ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

శ్రీ బి. నాగభూషణ రావు (వరంగల్) అధ్యక్షా, అజంజాహి మిల్స్‌లో సమ్మె మానేశారు. కానీ దీని గురించి కొంత చెప్పాల్సింది ఉంది. బాయిలర్ కార్మికులు కాకుండా మిగతా కార్మికులు కూడా నెల నుంచీ లే ఆఫ్ ఇవ్వడం వల్ల అసంతృప్తితో ఉండి, మానేజిమెంటు. ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదనే విషయం పైన ఈ సమ్మెను బలపరిచారు. కరెంటు కొరత ఇక్కడ 60 శాతం వరకూ ఉంది అయిదు లక్షల రూపాయలు మానేజిమెంటు ప్రభుత్వానికి కడితే కరెంటు ఇస్తామన్నారు.

మానేజిమెంటు తన అశక్తతను తెలియచేశారు. కిస్తులు ఇవ్వమని అడిగారు. ప్రభుత్వం కిస్తులు మంజూరు చేయనందున కార్మికులు సగం జీతాలు తీసుకుంటూ, ఎంతో బాధపడు తున్నారు. ఇదే సమయంలో లంచ్ ఇంటర్వెల్ అలవెన్సు ఇవ్వలేదని. బాయిలర్ కార్మికులు లేబర్ డిపార్టుమెంటును అడిగింది. వేజ్ బోర్డు ఇవ్వవలసిన మేరకు ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదు. క్రొత్తగా వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు చేయబడినా. అది కూడా ఏమీ చేయలేదు ప్రభుత్వం నుండి ఆరు నెలలలో కార్మికుల ఇబ్బందులను తీర్చాలని నోటి ఫికేషన్ ఇచ్చినా కూడా ఒక్క సమావేశం కూడా సక్రమంగా జరపక, ఎప్పటికప్పుడు పోస్టుపోన్ చేస్తూ వచ్చారు. దీని వలనే కార్మికులందరూ వెంటనే ఏదో సాకుతో ప్రభుత్వ దృష్టికి తేవడానికి మాత్రమే సమ్మె చేశారు. మరుసటి రోజు ప్రభుత్వాన్ని, లేబర్ కమీషనర్ జోక్యం చేసుకుని, పరిష్కారం చేస్తారని ఆశించినా అది జరగలేదు. ముఖ్యమంత్రిగారు కూడా ఆర్డర్ వేసినట్లు తెలిసింది. దానితో నిన్నటికి నిన్నే ఒక సమావేశం ఏర్పాటు చేశారు. సమస్యలు తెలిస్తే పని చేస్తామన్నారు. అయిదు లక్షలు మానేజిమెంటుతో కట్టించడమో, వాయిదాలు యిప్పించడమో, లంచ్ ఇంటర్వెల్ అల వెన్సు యిప్పించడమూ చేయాలి. ఎలక్షన్స్‌తో సంబంధం లేదు. నమ్మయ్యగారు కొంతవరకూ చెప్పారు. జనరల్ కౌన్సిల్ సుప్రీం బాడీ. అది ఏప్రిల్ 20 న ఎన్నికలు పెట్టాలని తీర్మానం చేసి లేబర్ డిపార్టుమెంటుకు తెలియజేసింది. 20 న ఎన్నికలు జరుగుతాయి. లేబర్ డిపార్టుమెంటును పర్యవేక్షణకు రావలసిందిగా వ్రాయడం జరి గింది. కార్మికుల యిబ్బందులను వెంటనే తీర్చాలనీ, లేఆఫ్ యివ్వడం వల్ల సమ్మెకు పోవడం. మానేజిమెంటు అసమర్థత వల్ల జరిగింది కనుక యీ సమ్మెను సక్రమంగా పరిగణించవలెనని కోరుతూ, శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. జగన్నాధం :- అధ్యక్షా, యీ సమ్మె 13 న మొదలైంది. కానీ 20 న మీటింగు పెట్టడం అంటే ప్రభుత్వ నిర్లక్ష్యం, లేబర్ డిపార్టుమెంటు నిర్లక్ష్యం ఎంతో అర్థం అవుతోంది తెలంగాణాలో ఒకే ఒక్క భారీ పరిశ్రమ అజంజాహీ మిల్స్. హైదరాబాదు నుండి మూడు గంటలలో మంత్రిగారైనా కమీషనర్ గారైనా ఎవరైనా వెళ్లవచ్చును. ఎందుకు యింత నిర్లక్ష్యం చేసినట్లు? నాగభూషణం గారు యీ సమ్మె కరెంటు ప్రాబ్లంవల్ల వచ్చిందన్నారు. లో ఓల్టేజి వల్ల లక్షలాది మోటార్లు కాలిపోయాయి. అది పరిష్కారం చేయకపోగా. నిజంగా కరెంటు యిస్తున్నట్లే బిల్లు వస్తుంటే, వాటికి వాయిదాలు అడిగారు. దానితో సంబంధంలేదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారు మంత్రి గారుకూడా అక్కడకు వెళ్లి చూసి, సమస్య తీర్చడమే కాక, సమ్మె న్యాయసమ్మత మైనదని ప్రకటించాలి. సమ్మె కాలంలో కార్మికులకు జీతాలు యివ్వాలి.

శ్రీ సి. హెచ్. [illegible]మ జోగయ్య :- అధ్యక్షా. 13, 14 తేదీలలో సమ్మె చేసిన వెంటనే [redacted]నర్ లెవెల్‌లో చర్చలు జరిగాయి, కానీ

ఒప్పందం కుదరలేదు. కమీషనర్‌కు రెఫర్ చేయడం జరిగింది. వారు అఫిషియల్‌గా 20-3-1984 న జోక్యం చేసుకుని వాయిదా వేయించారు. గవర్నమెంటు లెవెల్‌లో కన్‌సీలియేషన్ పెండింగులో వున్నందున, ఆ నిర్ణయం తెలిసిన తరువాత ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ ఎం. జగన్నాథం :- అక్కడ ఆ సంఘటన జరిగిందని 144 సెక్షన్ పెట్టారు. కార్మికులే కనుక తొందర పడితే ఏమి జరిగి ఉందేది ?

శ్రీ సి. హెచ్. వెంకట రామ జోగయ్య :- ప్రివెంటివ్ మెజర్‌గా పెట్టబడింది.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ సమ్మెకు మానేజిమెంటు నిర్లక్ష్య ధోరణి అనే తెలుస్తోంది. వాళ్ల సమస్యలను ఎప్పటికప్పుడు న్యాయమైనవని తోచగానే పరిష్కరించి ఉంటే ఇది జరిగేదికాదు. ఈ సమ్మె వల్ల కార్మికులు నష్టపడుతున్నారు. కనుక సమ్మె కాలంలో జీతాలు ఇచ్చే ఏర్పాటు చేస్తారా ? పవర్ మంత్రి గారు కూడా సభలో ఉన్నారు, కరెంటు విషయం ఉంది కనుక వారికి వాయిదాలు ఇచ్చే ఏర్పాటు చేస్తారా? వారా హామీ ఇవ్వగలరని ఆశిస్తున్నాను. దానితో కార్మికుల జీవితాలు ముడిపడి ఉన్నాయి.

శ్రీ సి. హెచ్. వెంకట రామ జోగయ్య :- పరిశీలిస్తాము.

శ్రీ బి. సమ్మయ్య :- పరిశీలన కాదు. ఇప్పుడు వాళ్లు .

శ్రీ సి. హెచ్. వెంకట రామ జోగయ్య :- 144 సెక్షనుకు. లేబర్ డిపార్టు మెంటుకు సంబంధము లేదు. 144 సెక్షను ఎందుకు పెట్టారంటే, ఆ రోజు జనరల్ బాడి మీటింగు జరుగుతోంది. ఎన్నికల విషయం చర్చించుకుంటున్నారు. అప్పుడే సడన్ గా సమ్మె మొదలయింది. ముందు జాగ్రత్తగా 144 సెక్షను పెట్టారు. ట్రై పార్టీ మీటింగులో విషయం కన్‌సీలియేషన్‌లో ఉంది కనుక కార్మికుల జీతాల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, ఏమైనా కమిషనర్‌తో మాత్రం తప్పనిసరిగా చెబుతాము.

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లెం తీర్చాలి. మానేజి మెంటు ఒకేసారి తీర్చలేని పరిస్థితిలో వుంది. వాయిదాలు యివ్వాలి. లేకపోతే వారు లే ఆఫ్ ప్రకటిస్తారు. వర్కర్స్ యిబ్బంది పడతారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటుంది ?

శ్రీ ఎం. జగన్నాథం :- వర్కర్స్ అంతా నాదెండ్ల భాస్కరరావు గారి వద్దకు అసెంబ్లీకి వస్తారు.

శ్రీ సి. హెచ్. వెంకటరామ జోగయ్య :- పవర్ మినిష్టర్ గారితో కూడా మాట్లాడి, పరిశీలించమని తప్పని సరిగా కోరుతాను.

Re - Strike by the workers of the Azam Jahi Mills, Warangal from 14-3-1984

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా: ఇప్పుడు యిది ఏమంత కష్టతరమైన 12-30 p.m.
సమస్య ? వాళ్ల ఇన్‌స్టాల్‌మెంటు మీద పేమెంటు చేస్తామన్నారు. ఎలక్ట్రిసిటీ మినిస్టరు గారు యిక్కడే వున్నారు. విషయం వర్కర్సుకు సంబంధించినవి. వేల మంది వర్కర్లు నిరాశ్రయులుగా వుండే అవకాశం వుంది. వాళ్లు మాకు ఎలక్ట్రిసిటీ రాలేదు, మేము లే ఆఫ్ చేస్తాము అంటున్నారు. అందుకోసం ఎలక్ట్రిసిటీ మినిస్టరు గారిని చెప్పమనండి.

చైర్మన్ :- ఇవన్నీ కన్సియలేషన్‌లో వున్నాయి అంటున్నారు కదా ?

శ్రీ బి. సమ్మయ్య :- దీనికి సంబంధించిన మంత్రిగారు ఎలక్ట్రిసిటీ మంత్రిగారితో మాట్లాడిన తరువాత చెబుతాము అంటున్నారు. అందుకని పవర్ మినిస్టర్ గారితో మాట్లాడి చెపితే సరిపోతుంది.

శ్రీ సి.హెచ్. వెంకటరామ జోగయ్య :- నిమిషాల మీద అస్యూరెన్సు ఇవ్వమంటే ఎలా ? పరిశీలన చేయాలి.

శ్రీ .బి. హెచ్. నాగభూషణరావు: - ఈ కార్మికుల సమస్య ఇంతటితో ఆగేట్లుగా లేదు. సమ్మెకు పోయేటట్లు వున్నారు. దానికన్నా ముందు ప్రివెంటివ్‌గా మనం వుంటే పవర్ మినిష్టరు గారు యిక్కడే వున్నారు కాబట్టి, వాళ్లు అయిదు లక్షల రూపాయలు ఒక్కసారి కట్టలేము ఇన్‌స్టాల్‌మెంట్సుగా కడతాము అని ఉత్తరాలు వ్రాసారు కాబట్టి, డిపార్టుమెంటు వారు దీనిని ఆలోచించినట్లయితే యికముందు యిలాంటి యిబ్బందులు జరగకుండా వుంటాయి. లేకపోతే ప్రతి కార్మికుడు రోజుకు 15 రూపాయలు కోల్పోతున్నాడు. 4 వేల మంది కార్మికులకు సంబంధించినది కనుక పరిశీలన చేయాలని, పవర్ మినిష్టర్ గారు తప్పకుండా సమాధానం యివ్వాలని నేను కోరుతున్నాను.

చైర్మన్ :- పవర్ మంత్రిగారు ఏమయినా చెబుతారా ?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :- ఇప్పటికిప్పుడు చెప్పమంటే ఎలా ? ఎందుకు బాకీ వున్నారో పరీక్ష చేయాలి. ప్రతి వాళ్లు ఖజానానుంచి కావాలి అంటే ఎలా ?

శ్రీ బి. సమ్మయ్య :- ఆ బాకీ ఎందుకు పడినా, బాకీ బాకీగానే వుంది. ఒక్కసారిగా తీర్చలేము, ఇన్‌స్టాల్‌మెంటు మీద తీరుస్తాము అంటున్నారు. దానిలో పరిశీలించేది ఏముంది ? ప్రత్యేకంగా మానేజిమెంటు వాళ్లకోసమే కాదు, దీనిలో లేబర్స్ జీవితాలు కూడా ముడిపడి వున్నాయి. కాబట్టి చెప్పవలసిన బాధ్యత ఉన్నది. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :- ఈ మానేజ్‌మెంటు తరఫున మనం అడిగి వాళ్లకు కన్సెషన్ ఇవ్వడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మానేజ్‌మెంటుకు

డబ్బులు లేవా ? ఆర్థికంగా దివాళా తీసినదా ? మానేజ్‌మెంటు యొక్క బ్యాలెన్స్ షీట్ ఏమిటి ? వాళ్ల చేసిన పాపానికి వర్కర్సును బలి చేసి, మళ్లీ వర్కర్స్ ద్వారా డబ్బు కట్టించుకుంటున్నారు. ఈ మానేజ్‌మెంటు తప్పనిసరిగా ఫ్యాక్టరీని కొనసాగించాలి.

Therefore, give direction to the management and see that the workers are paid their wages.

కార్మికులు బాధ పడుతున్నారనే ఆందోళనతో ఇన్‌స్టాల్‌మెంట్సు యివ్వమని వారు అడుగుతున్నారు. కార్మికులు ఎన్ని రోజులు సమ్మె చేస్తారు ? వారి ఆందోళన నేను అర్థం చేసుకున్నాను. నా పాయింటు ఏమిటి అంటే మానేజ్‌మెంటు గురించి చేకప్ చేస్తున్నాము, అజంజాహి మిల్లు గురించి పంచాయతీ చేస్తున్నాము. ఆయనకు వచ్చిన కష్టానికి యివ్వాళ, శాసనసభ ద్వారా, ఆర్థికమంత్రిగారి దృష్టికో, లేకపోతే విద్యాశాఖమంత్రిగారి దృష్టికో తీసుకువస్తున్నాము. ఆయనకు ఇన్‌స్టాల్‌మెంట్సు యిస్తే పని జరుగుతుంది, యింకొక రోజు నాకు ఫైనాన్స్ లేదు, డబ్బులు లేవు అంటే మళ్లీ మేము చేస్తాము అంటే, మళ్లీ వర్కర్సు స్ట్రైయిక్ చేస్తారు. అప్పుడు మళ్లీ మనం కొత్తగా కొంత ఫైనాన్స్ యిచ్చి ఆయన ద్వారా మళ్లీ మనం తిరిగి తీసుకోవలసిన పరిస్థితి ఎందుకు ?

చైర్మన్ :- అందుకే ఎగ్జామిన్ చేస్తాము అంటున్నారు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :- అందుకే ఈ విషయాన్ని రెండు రకాలుగా చూడాలి. ఒకటి. వర్కర్సుకు వచ్చిన సమస్య ఏమిటి ? రెండు, మానేజ్‌మెంటుకు ఉండే యిబ్బంది ఏమిటి ? ఎంత మానేజ్‌మెంటు ఓర్చుకోవాలి ?

Government cannot be made responsible. Moreoever, it is not a weaker section.

అసలు యిన్ని రోజులుగా బాకీ పడితే వాళ్ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు అనే పాయింటు వస్తుంది. మామూలు రైతు కనుక కట్టకపోతే, వెంటనే డిస్‌కనెక్టు చేసి, ఫ్యూజ్ తీసుకుపోతుంటె, వారికి అన్ని రోజులు అవకాశం యివ్వడం ఏమిటి ? అటువంటి, పరిస్థితి రావడానికి గల కారణం ఏమిటి ? అందువల్ల ఈ విషయం పైన ప్రభుత్వం కూలంకషంగా చర్చించవలసిన అవసరం వుంది. ఈ విధంగా మిల్లులు ఉంటే, కార్మికులు సమ్మెకు పోవలసిన పరిస్థితి, లేదా హైదరాబాదు రావలసిన పరిస్థితి నివారించడానికి, రాష్ట్ర ప్రభుత్వం మానేజ్‌మెంటు మీద గట్టిగా వత్తిడి తీసుకువచ్చి, కార్మికులతో పని చూపించి ఫ్యాక్టరీ నడిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ? ఆ ప్రెస్నకు చర్చించమనండి.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు :- అసలు సంగతి అపోజిషను మిత్రులు, మా మిత్రులు అందరూ అర్థం చేసుకుంటే బాగుంటుంది. ఎస్.టి.సి సిక్ మిల్. వాళ్ల కొన్ని రోజులనుంచి మూసి వేస్తాము అని చాలా ఆందోళన పెడుతున్నారు కార్మికులను, దానిలో ఒక భాగంగా ఈ కరెంటు తీసుకువచ్చారు. ఈ కరెంటు కొరత వల్ల లోవోల్టేజ్ వల్ల పని పూర్తిగా యివ్వలేమని దాదాపు ఒక సంవత్సరం నుంచి ప్రతి రోజు 1500 మందిని లే ఆఫ్ చేస్తూ, యిబ్బంది పెడుతున్నారు. దాని మీద ఎన్నో సారులు ఇంటర్‌ఫియర్ అయి, మీరు డబ్బు కట్టండి అన్నాము. బాకీ మాత్రం ఏమీ లేదు. ఎక్స్‌ట్రాగా ఉపయోగించుకొని వాళ్ల ప్రతి నెల 30 వేల రూపాయలు పెనాల్టి కడుతున్నారు. కనుక ఒక్కసారిగా 5 లక్షల రూపాయలు కట్టలేక, ఇన్‌స్టాల్‌మెంట్సు అడిగారు. ఆ ఇన్‌స్టాల్‌మెంట్సు కనుక మంజూరు చేసినట్లయితే, కార్మికుల యిబ్బందులు తొలగుతాయి. ఆఫ్యాక్టరీకి సంబంధించిన ఫైలు గవర్నమెంటు ముందు వున్నది. దానిని మీరు మంత్రిగారు, పవర్ మినిష్టరు గారికి నచ్చచెప్పి ఇన్‌స్టాల్‌మెంటు యిప్పించినట్లయితే, ఫ్యాక్టరీ సక్రమంగా నడిచి, కార్మికులకు ఉపాధి కలుగుతుంది. అందుకు తప్పితే, అది బాకీ పడ్డది ఏమీ లేదు. వాళ్ల ప్రతి నెల పెనాల్టి కడుతున్నారు. పెనాల్టికి బదులు, ఇన్‌స్టాల్‌మెంట్సు యిచ్చినట్లయితే, పెనాల్టి బాధ పోతుంది. వాళ్లకు కరెంటు సక్రమంగా లభిస్తుంది. దీనిని విచారణ చేయించి మంత్రిగారు వారికి ఏదయినా సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను.

ఛైర్మన్ :- మినిష్టరు గారు నోటీసులోకి తీసుకున్నారు.

## CALLING ATTENTION MATTERS

re : Indiscriminate increase in price of Cement.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షుల వారి రూలింగు వుంది. ఏ స్టేటుమెంటు అయితే ఇంగ్లీషులో చేస్తారో, అది తెలుగు కాపీ సభ్యులకు యివ్వాలి. అసలు ప్రశ్నలకు సమాధానం కూడా ఇంగ్లీషులో చదివిన దానికి తెలుగు కాపీ యివ్వాలి. ఆ రూలింగు రూలింగుగానే వుంది. పాటించే నాథుడు లేడు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :- వివరణ తెలుగులో కూడా యిచ్చారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఎక్కడ ? ఎవరి దగ్గర ఉన్నది ?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :- టేబిల్ మీద పెట్టారు. అయినా నేను తెలుగులోనే చదువుతాను.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :- అధ్యక్షా, 28-2-1982 తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం సిమెంటు పైన పాక్షికంగా కంట్రోలును ఎత్తివేసే పద్ధతిని ప్రవేశపెట్టింది. అంతకుముందు దేశంలో సిమెంటు పూర్తి పంపిణీకి ధరపై నియంత్రణకు ఏర్పాటు

ఉండేది. పాక్షికంగా కంట్రోలు ఎత్తివేసే ప్రస్తుత పద్ధతిప్రకారం సిమెంటు ఫ్యాక్టరీల స్థాపిత ఉత్పత్తి శక్తిలో 66.6 శాతం సిమెంటును కంట్రోలు ధర పైన లెవీ సిమెంటుగా సరఫరా చేయడం జరుగుతుంది. 1-1-1982 తేదీ తరువాత ఉత్పత్తి ప్రారంభించిన కొత్త యూనిట్లు, రోయిలాపడిన యూనిట్లు తమ స్థాపిత ఉత్పత్తి శక్తిలో 50 శాతం సిమెంటును సరఫరా చేయాలి. స్థాపిత శక్తిలో మిగతా భాగం సిమెంటును అంటే 33.3 శాతం సిమెంటును, స్థాపిత శక్తికి మించి ఉత్పత్తి చేసిన సిమెంటును ఉత్పత్తిదారు బహిరంగ మార్కెటులో అమ్ముకోవచ్చును. మినీ సిమెంటు ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే సిమెంటును లెవీ సిమెంటుగా సరఫరా చేయనవసరం లేదు. మినీ సిమెంటు ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే సిమెంటు అంతా ధర పంపిణీ నియంత్రణల క్రిందకు రావు.

కేంద్ర ప్రభుత్వం సిమెంటు పైన పాక్షికంగా కంట్రోలు ఎత్తివేసినందున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1982, ఆంధ్రప్రదేశ్ లెవీ సిమెంటు (లైసెన్సింగు, క్రమబద్ధీకరణ) ఉత్తరువును జారీ చేసింది. లెవీ సిమెంటు చిల్లర ధరను 1967 సిమెంటు కంట్రోలు ఉత్తరువు 10 వ ఖండంతోపాటు 1951, పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధీకరణ చట్టం నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తుంది. అయితే, ప్యాక్ చేయని సిమెంటు మౌలిక ధర, ఎక్సైజు డ్యూటీ, ప్యాకింగు చార్జీలు ప్యాకింగు చార్జీలపైన ఎక్సైజు డ్యూటీ మున్నగువాటి ధరలను నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలియజేసే సమాచారాన్ని బట్టి ఆయా సమయాలలో రాష్ట్ర ప్రభుత్వం సిమెంటు ధరను నిర్ణయిస్తుంది. రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను, నిర్వహణ చార్జీలు, గోదాము చార్జీలు వంటి వాటిని చేర్చి ఆయా సమయాలలో లెవీ సిమెంటు చిల్లర అమ్మకం ధరను నిర్ణయిస్తుంది. 1-1-1984 నుండి బస్తా ఒక్కొంటికి లెవీ సిమెంటు ధర రూ. 46.08 పైసలు ఉంది. ఇందులో రోడ్డు రవాణా చార్జీలు చేర్చలేదు.

లెవీ క్రిందకురాని సిమెంటు ధరకు కంట్రోలు వర్తించదు. ఆయా కాలాలను బట్టి గిరాకీనిబట్టి సిమెంటు ధర పెరుగుతూ, తరుగుతూ ఉంటుంది. ఒక మార్కెటు ధర మరో మార్కెటు ధరలో తేడా ఉంటుంది. గోనె బస్తాలలో ప్యాక్ చేసిన 50 కే.జీల సిమెంటు బస్తా ఒక్కొంటికి ప్రస్తుతం, స్థానిక మార్కెటులో రూ. 69/- నుండి రూ. 71/-ల ధర ఉంది.

సిమెంటుకు సంబంధించిన అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం సిమెంటు ధరను నిర్ణయిస్తుంది కనుక, సిమెంటు ధరను నిర్ణయించడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు.

శ్రీ ఎస్. వెంకటరత్నం :- అసలు ఈ ద్వంద విధానం అంటే లెవీ, నాన్ లెవీ. లెవీ ఎందుకు విధించడం జరిగిందంటే, ఈ గవర్నమెంటల్ డెవలప్‌మెంట్ వర్క్స్‌కు సహాయం చేయడం కోసం, లేదా ఓపన్ మార్కెట్‌తో కొనుక్కోలేని సంస్థలకు గానీ, ఈ పేద ప్రజానీకమునకు అందుబాటులోవుండే వుద్దేశ్యంతోటి స్థాపించడం జరిగింది. ఇప్పుడు ఈ లెవీ విధానం సక్రమంగా జరగడం లేదు. ఇది సెంట్రల్ గవర్నమెంటు వారి చేతుల్లో పెట్టుకున్నారు. వారేమో లెవీ మీద కోటా అలాట్ చేయడం జరుగుతుంది. రీజనల్ కంట్రోలింగ్ ఆఫీసు మద్రాసులో వుంది. వాళ్ళు తతిమా స్టేట్స్‌కు అలాట్ చేయాలి. ఈ రీజనల్ ఆఫీసు మన ప్రాంతంలో లేకపోవడం వల్ల గానీ, లేకపోతే కేంద్రానికి, రాష్ట్రానికి వున్న సంబంధాల విషయంలో గానీ మనకు వచ్చే ఈ 66.6 శాతం లెవీ మనకు సరిగ్గా రావడం లేదు. అందుకు దీని వల్ల ప్రాజెక్టులు కూడా దెబ్బతింటూ వున్నాయి. సరైన కోటా గానీ, సరైన క్రమంలో గానీ ఈ లెవీ పద్ధతి రావడం లేదు. ఈ వేళ 'ఈనాడు' లో యిచ్చిన ఆర్టికల్‌నుచూస్తే చాలా దారుణమైన పరిస్థితిలో వుంది. లెవీ సిమెంటు రాకపోవడంవల్ల డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ఆగిపోతున్నవని వంశధార ప్రాజెక్టులో పని చేసే ఇంజనీర్లు స్టేట్‌మెంట్ యిచ్చారు. దానికోసం ఈ లెవీ సిమెంటు మీద అడిషినల్‌గా కొన్ని కండిషన్లు పెట్టారు. వాళ్ళకు ఈ లెవీ క్రింద కోటా సరాసరి ఫ్యాక్టరీసేలు వాళ్ళుకోవలసి వస్తుంది. ఆ ఫ్యాక్టరీ వాళ్ళే సప్లయి చేయాలి. కానీ ఫ్యాక్టరీ వాళ్ళు ఏమంటున్నారంటే, ఆ కోటాను మీరే వచ్చి తీసుకువెళ్ళాలి అనే అడిషనల్ కండిషన్ పెట్టారు. దానివల్ల వాళ్ళకు సప్లయి జరగడంలేదు. వంశధార ప్రాజెక్టు గురించి సిమెంటు పర్‌చేజ్ కోసం 16 లక్షల రూపాయలు 1983 లో డిపాజిట్ చేస్తే యింతవరకు సప్లయి కాలేదు. వంశధార ప్రాజెక్టు విషయంలోనే యింత దారుణంగా వుంటే యింక తతిమ్మా ప్రాజెక్టుల విషయంలో చెప్పడానికి వీలు లేదు. ఈ లెవీ సిమెంటు కలెక్టరుగారికి అథారిటీ యిచ్చారు. ఈ లెవీ సిమెంటు గురించి ఏ పబ్లిక్ సంస్థ అయినా సరే, ఏదయినా సరే ఆయన దగ్గరకు వస్తే ఆయన చాలా హెల్ప్‌లెస్ కండిషన్‌లో వున్నారు. ఈ విధంగా ఒక సిస్టమాటిక్ ప్లండరింగ్ ప్రకారం లెవీ మీద కండిషన్స్ వేస్తూ, దానిని రెస్ట్రిక్ట్ చేస్తూ జనాన్ని అందరిని కూడా నాన్ లెవీ మీదకు మార్కెట్‌లోకి పంపుతున్నారు. దీని వలన ఈ నాడు మార్కెట్‌లో సిమెంటు ధర రూ. 70 నుంచి రూ. 80 దాకా పెరిగిపోతున్నది. సామాన్యుడు రెండు సిమెంటు బస్తాలు కొనాలంటే చాలా ఇబ్బంది పడుతున్నాడు. లెవీ సిమెంటు ధర రూ. 40లు వుంటే, మార్కెట్‌లో రూ. 80ల దాకా అమ్ముతున్నారు. దీని మీద ఒక systematic plundering is going on. There is an understanding between manufacturers of the cement and the Central Government through the Regional Controller at Madras.

ఈ సిస్టాన్ని మన స్టేట్‌లో సరిదిద్దుకోలేక పోయేటట్లైతే మన స్టేట్ నష్టపోతుంది. ఆ విధంగానే మన స్టేట్‌లో జరిగే డెవలప్‌మెంట్ వర్క్స్ అన్నీ ఆగిపోతున్నవి. దీనికి మన స్టేట్ గవర్నమెంట్ ఏ రకమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించ వలసిన అవసరం వున్నది. విధిగా మన లెవీ కోటా సక్రమమైన కాలంలో వచ్చే టట్లు చూడాలి. ఈ రీజనల్ ఆఫీసును మద్రాసులో బదులు మన రాష్ట్రంలో పెట్టాలి. దాని మీద కంట్రోల్ మనకు వుండాలి. కేంద్రం చెప్పిన మాదిరిగా ఉత్తర్వు తీసుకరాకపోతే ఈ పరిస్థితిలో మన రాష్ట్రానికి చాలా విపరీతంగా అన్యాయం జరుగు తుంది. రెండవది యిప్పుడు ఎండాకాలం వస్తూవున్నది. ఎండాకాలంలోనే కన్‌స్ట్రక్షన్స్ పెరిగేది. రేపు వర్షాలు వస్తే కన్‌స్ట్రక్షన్స్ పని సాగదు. దీనిని అడ్వాన్ టేజ్ తీసుకుని సిమెంటు ధర విపరీతంగా పెంచుతున్నారు. ఒక కొట్టులో ఏమో రూ. 80లు, యింకో కొట్టులో ఏమో రూ. 90ల వరకు చెపుతున్నారు. ఇక్కడ ఏమో విపరీతంగా పెరిగిపోతున్నది. వాటికి కంట్రోల్ లేదు. కలెక్టరుగారిని అడి గితే ధర మీద మాకేమీ అధికారం లేదు, మాకు సంబంధం లేదు అంటున్నారు. సరే పోనీ రెండు సిమెంటు బస్తాలు కావాలి, గుడిసె కట్టుకోవాలంటే మా దగ్గర అసలు సిమెంటు లేనే లేదు అంటున్నారు. ఈ విపరీతమైన పరిస్థితిని ఏ రకంగా పరిష్కారం చేస్తారు ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- అధ్యక్షా, ఇప్పుడు నా స్టేట్‌మెంటులో గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. 66.6 శాతం లెవీ క్రింద సిమెంటు కంపెనీల దగ్గరిది అట్టే పెట్టుకోవడం జరిగింది. 33.4 శాతం ఓపెన్ మార్కెట్‌కు ప్రభుత్వం పర్మిట్ చేసింది. ఓపన్ మార్కెట్‌కు వెళ్లేదే ఎక్కువ ధరలకు వెళ్లు తుంది. కానీ లెవీ సిమెంటు మారేది కాదు. మనకు లెవీలో రావలసిన పూర్తి కోటా వచ్చేది కాకుండా మన అవసరాలకు తగ్గట్టుగా కేంద్రంలో వున్న ఇండస్ట్రీస్ మంత్రిగారికి (ఇప్పుడు 5 లక్షల టన్నులో, 4 లక్షల టన్నులో యిస్తున్నారు ) 5 లక్షల టన్నులో, 4 లక్షల టన్నులో కాకుండా యింకా ఎక్కువ యివ్వాలని చెప్పి లెటర్స్ అడ్రస్ చేయడం జరిగింది. మాకు ఎక్కువ సిమెంటు కావాలి, యిక్కడ బిల్డింగ్ యాక్టివిటీ ఎక్కువగా వుంది ; మాకు సిమెంటు చాలడం లేదని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకరావడంలో తప్పేమి లేదు. ప్రభుత్వం తప్ప కుండా కేంద్ర దృష్టికి తీసుక వస్తుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

Market depends upon conditions, seasonal fluctuations, supply and demand. So, that cannot be linked. The Central Government. has nothing to do with the State Government. The five to six lakh tons of cement allotted by the Central Government, we are distributing equitably.

శ్రీ ఎన్. వెంకటరత్నం :- అధ్యక్షా, ఇప్పుడు రేటు ఎందుకు పెరుగుతున్నదనే దానికి ఒక కారణం, మనకు రావలసిన 66.6 శాతం కోటా మనకు సక్రమంగా, సకాలంలో వచ్చేటట్లయితే యిక్కడ ఓపన్ మార్కెట్‌లో యింత ధర పెరగడానికి స్కోప్ వుండేది కాదు. ఓపెన్ ఫండమెంటల్ ఎకనమిక్స్ ప్రకారం ఈ ధర పెరగడానికి వీలు లేదు. ఈ లెవీ సిమెంటు మీద అనేక రకమైన ఆంక్షలు విధిస్తున్నారు. ఈ లెవీ సిమెంటు పంపకంలో ప్రజలను డిస్కరేజ్ చేస్తూ వాళ్లను ఓపన్ మార్కెట్ మీదకు పంపించడం వలన సిమెంటు రేటు ఎక్కువ అవుతున్నది. కాబట్టి ఈ లెవీ సిమెంటు వున్న ఆంక్షలు తీసివేసినట్లయితే ఓపెన్ మార్కెట్‌లో రేటు పెరగకుండా వుంటుంది. ఓపన్ మార్కెట్‌లో రేటు పెరగకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- అధ్యక్షా, ఓపెన్ మార్కెట్‌లో ఎవరో వ్యాపారస్థులు అమ్ముకునే సిమెంటు మీద ప్రభుత్వానికి కంట్రోలు చేసే అధికారం లేదు. లెవీ సిమెంటు అమ్మకం మాత్రమే ప్రభుత్వానికి సంబంధించినదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :- వీళ్లను పనిష్ చేసే అధికారం మనకు లేదు. అది అందరికి తెలిసినదే. లెవీ సిమెంటు మీద ఏమైనా చర్యలు తీసుకున్నట్లయితే ఓపెన్ మార్కెట్‌లో ధర పెరగకుండా వుంటుంది. దానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా ? మనకు వచ్చే కోటాను...

శ్రీ ఎన్. భాస్కరరావు :- తప్పకుండా కేంద్రానికి వ్రాసి యింకా ఎక్కువ కోటాను ఇవ్వమని చెప్పి కోరడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited. 12-50 p.m

శ్రీ ఎన్. భాస్కరరావు :- అధ్యక్షా, మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ కార్బైడ్స్ లిమిటెడ్ వారు కాల్షియం కార్బైడ్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. వారి ప్రధాన కార్యస్థానం హైదరాబాదులో ఉన్నది. ఫ్యాక్టరీ కర్నూలులో ఉన్నది. 1957 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం 1956 కేంద్ర అమ్మకం పన్ను చట్టం క్రింద 1977 సంవత్సరంలో వారు డీలర్లుగా రిజిష్టరు చేసుకున్నారు. 23-11-1983 వ తేదీన హైదరాబాదులోని మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ కార్బైడ్స్ లిమిటెడ్ వారి వ్యాపార ఆవరణను 12 వ సర్కిలుకు చెందిన వాణిజ్యపన్నుల అధికారి తనిఖీ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను, కేంద్ర అమ్మకం పన్ను చట్టాలు రెండింటిక్రింద 31-10-1983 వ తేదీ నాటికి 1981 - 82, 1982 - 83, 1983 - 84 సంవత్సరాలకు

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

గాను ఈ సంస్థ రూ. 49.67,930/—ల మేరకు అమ్మకం పన్ను చెల్లింపులను బకాయి పడి ఉన్నదని ఈ తనిఖీ ఫలితంగా దృష్టికి వచ్చింది. తనిఖీ ఫలితంగా అయిన వెంటనే వాణిజ్య పన్నుల అధికారి రూ. 10,00.370/—ల మొత్తాన్ని వసూలు చేశారు. ఆ తరువాత 12-1-1984 వ తేదీన రూ. 1.10,000/—ల మొత్తాన్ని 2-2-1984 వ తేదిన రూ. 1,20,000/—ల మొత్తాన్ని వసూలు చేయడం జరిగింది. అయితే ఇంకా ఈ నాటికి ఈ సంస్థ రూ. 37.26,395/—ల మొత్తం బాకీ పడి వున్నది దీనికి అదనంగా పైనపేర్కొన్న రెండు చట్టాల క్రింద 1983 నవంబరు నుండి 1984 ఫిబ్రవరి వరకు కంపెనీ నుండి బకాయి ఉన్న పన్నులు రూ. 12.82.605/—ల మొత్తాన్ని కూడా ఈ శాఖ వసూలు చేసింది

కంపెనీ నుండి ఈ పన్నులు వసూలు చేయడంలో విఫలమైనందుకు బాధ్యుడైన వాణిజ్య పన్నుల అధికారిని సస్పెండు చేయడమయింది. క్రిమినల్ శిక్షణా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు అనగా 1983 నవంబరు నుండి ఈ నాటి వరకు ఈ కంపెనీ సక్రమంగా రిటర్నులను దాఖలు చేయడం పన్నుల చెల్లించడం జరుగుతున్నది.

(Mr. Speaker in the chair)

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఎ. పి. కార్బైడ్స్ వారిపైన 24-11-1983 న డి.సి.టి.ఒ. సి. టి. ఒ, దాడి చేసినపుడు 42 లక్షలపైన సేల్స్ టాక్స్ కట్టకుండా, టరన్ ఓవర్ సబ్మిట్ చేయకుండా వ్యవహారం చేయడం వెనుక ఏదో కుంభకోణము. ఏదో ఆలోచన వుంది అనేది ఆలోచించాలి. ఎ. పి. కార్బైడ్స్‌కి సంబంధించి ఎంత పలుకుబడిగలిగిన వ్యక్తి కాకపోతే 3 సంవత్సరాలు రిటరన్స్ సబ్మిట్ చేయకుండా వుంటే అడిగే పరిస్థితి ఎందుకు లేదు? చిన్న ఆఫీసర్‌ను సస్పెండ్ చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ కార్బైడ్స్‌లో వున్న భాగస్వాముల పేర్లు చెబుతారా? 1957 సేల్స్ టాక్సు ఆక్టుప్రకారం సేల్స్ టాక్స్ కట్టకపోతే వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు చేసి, దాని ప్రొడక్ట్స్ అమ్మకుండా నిలువ వుంచే పరిస్థితి వుండవలసివుంటే ఇప్పటికీ ఏమీ చర్య తీసుకోకుండా వుండడానికి కారణము ఏమిటి? 45 లక్షలు సేల్స్ టాక్స్ కట్టకుండా వున్న వ్యక్తి ఇంతవరకు ఎవరైనా వున్నారా? వాటాదార్లు పేర్లు చెబుతారా?

శ్రీ ఎన్, భాస్కరరావు :- పేర్లు చెబుతాను. వ్రాసి యివ్వాలని అన్నాను. 1981-82, 82-83, 83-84 సంవత్సరాలలో ఈ సంస్థ రు. 49,67,930/—ల అమ్మకపు పన్ను బకాయి పడి వుంది. కొంత స్పష్టము చేయవలసివుంది. ఇది సెంట్రల్ సేల్స్ టాక్స్ క్రింద కొంత పే చేయవలసివుంటుంది. స్టేట్ సేల్స్ టాక్స్ ఆక్టు క్రింద కొంత పే చేయవలసివుంటుంది. ఎ.పి.జి.ఎస్.టి. ఆక్టు క్రింద ఈ కంపెనీ వారు ఈ ప్రభుత్వానికి పే చేయవలసినది 12 లక్షలయితే కేంద్రం వారు కలెక్ట్ చేయవలసినది రు. 37.26,395/—లు. మొత్తము జనరల్ సేల్స్ టాక్స్ 7,54,751

రూపాయలు. సెంట్రల్ సేల్స్ టాక్ క్రింద 41 లక్షల 93 వేల 14 రూపాయలు. మొత్తము రు. 49,67 930/—లు అని మనవిచేస్తున్నాను. దీనికి గాను సేల్స్ టాక్స్ క్రింద రాష్ట్రప్రభుత్వం 7 లక్షల 54 వేల 751 రూపాయలను యిప్పటికి కలెక్ట్ చేసినది. ఇంకా పే చేయవలసివుంది. సెంట్రల్ సేల్స్ టాక్స్ క్రింద పే చేయవలసినది రు.37,26,951లు, దీని ఓనర్స్ ఎవరు అంటే This is a joint sector company and joint venture with A. P. I. D. C. I stand for correction. General sales tax as well as Central Sales Tax are being collected by our department, but money will go to them.

శ్రీ జయభారతరెడ్డి. చైర్మన్, శ్రీ వై. ఎస్. సుధీకర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టరు. శ్రీ ఎస్. ఆర్. నాయర్. డైరెక్టరు, శ్రీ జి. ఎస్. పాండే, డైరెక్టరు. శ్రీనివాసన్. డైరెక్టరు, శ్రీ జి సుబ్బారావు, డైరెక్టరు, శ్రీ హెచ్. ఆర్. శ్రీనివాసన్. డైరెక్టరు, శ్రీ ఎం. పి. మూర్తి, డైరెక్టరు. శ్రీ వై. ఎస్. జార్జిరెడ్డి. డైరెక్టరు.

శ్రీ వి. నాగేశ్వరరావు :- రు. 45 లక్షల సేల్స్ టాక్స్ కట్టకుండా తప్పించుకొన్న పరిస్థితి ఎందుకో అర్థమైనది. మామూలువారు ఎవరైనా కట్టకుండా వుంటే 1957 సేల్స్ టాక్స్ ఆక్టు ప్రకారం రిజిస్ట్రేషను రద్దు చేసి వుండేవారు. ఇక్కడ రద్దు చేయకుండా కొనసాగించడములో అర్థము ఏమిటి? మంత్రిగారు చదివిన వారిలో శ్రీ సుధీకర రెడ్డి, శ్రీ జార్జిరెడ్డి ఎ. పి. కాంగ్రెస్ అధ్యక్షులైన డా॥ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి సోదరులు. ఇంతకాలము యీ ప్రభుత్వములో యీ రకమైన రాయితీలు అక్రమముగా సంపాదించి, ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పే చేయకుండా సామాన్య ప్రజల డబ్బు దుర్వినియోగము చేయడం, అక్రమముగా ప్రభుత్వానికి నష్టము చేస్తున్న మాట వాస్తవమా కాదా? దీని వెనుకవున్న అదృశ్య హస్తము ఏమిటనేది తెలుసుకోవలసి వుంది.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇంత మొత్తము అయ్యేవరకు, ఆఫీసర్స్ ఏమి చేశారనేది మా దృష్టికి తెలియదు. మా దృష్టికి వచ్చిన వెంటనే అక్కడ ఆఫీసరును సస్పెండ్ చేయడం జరిగింది. తరువాత 12 లక్షలు కలెక్ట్ చేశారు. మిగతా అమౌంటుకు వారు ఇన్‌స్టాల్‌మెంట్సు అడిగారు.

శ్రీ వి. నాగేశ్వరరావు :- . రిజిస్ట్రేషన్ రద్దు చేయకుండా వున్న పరిస్థితి రాష్ట్రములో ఎక్కడైనా వుందా? రాజశేఖరరెడ్డిగారి సోదరులు కనుకనే.... ఎలక్ట్రిసిటీ బోర్డుకు కూడ కట్టవలసిన విషయం వుంది. 45 లక్షలు ప్రజల డబ్బు కట్టకుండా కట్టకుండా వున్నారు అంటే వారికి వున్న పలుకుబడిని ఉపయోగించడం కాదా?

SRI N. BHASKARA RAO :- Normal registration certificate is not cancelled for non-payment of tax by a dealer or company.

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

కాన్సిల్ చేయలేదని వారికి చెప్పడానికి లేచాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- వారి ఖర్మకాలి ప్రభుత్వం మారినందువల్ల సరిపోయింది కాని లేకపోతే వారి ప్రభుత్వంలో వున్న పదవులను అడ్డుపెట్టుకొని తీసుకొన్న రాయితీలు ఎలక్ట్రిసిటీ విషయంలో కాని, యీ సేల్స్ టాక్స్ విషయంలో కాని తీసుకొన్న రాయితీలు సామాన్య వర్తకులు ఒక నెల రిటరన్ వేయకపోతే వారిపైన వెంటనే పెనాల్టీ వేస్తున్నారు. ఈ కంపెనీ జాయింట్ వెంచర్. ఎంతమంది అధికారులు సమ్మక్కవకపోతే యిన్ని లక్షలు బాకీ వుంటాయి. రిటరన్స్ వేయకుండా వుంటే అధికారులను అడ్డుపెట్టుకొని ఏ విధంగా చేశారనేది పరిశీలించవలసిన అవసరం వుంది. టాక్స్ వసూలు చేస్తున్నారు. 3 సంవత్సరాలుగా రిటరన్ వేయలేదు. దానిమీద ఏమి చర్య తీసుకొంటున్నారు ఏమి పెనాల్టీ వేయబోతున్నారు ?

శ్రీ బి. సమ్మయ్య :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. వసంత నాగేశ్వరరావు రావుగారు చెబుతూ రాజశేఖర్‌గారి పేరు చెప్పారు. He is the sitting Member. Without the prior permission of the chair...

( Interruptions )

.... ఇంటరప్షన్స్ ....

1-00 p.m. శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- సామాన్య వర్తకుడు ఏ నెలకు ఆ నెల రిటరన్స్ యివ్వకపోయినా, యాన్యువల్ రిటరన్స్ యివ్వకపోయినా పెనాల్టీలు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు చర్య తీసుకుంటారు. దీని విషయంలో మూడు సంవత్సరాల వరకు చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి ? అధికారులు వారిలో కుమ్మక్కు అయ్యారా ? ఆడిట్ రిపోర్టు ఎప్పటికప్పుడు ఎందుకు రాలేదు ? ఎలక్ట్రిసిటీ బిల్స్ చెల్లించే విషయంలో అధికారులను లోబరచుకుని వారికి సంబంధించిన వారికి కొన్ని ఏజన్సీలు యిచ్చి వారి ద్వారా బకాయిలు చెల్లించకుండా వున్న విషయం మంత్రిగారికి తెలుసా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఇతర కంపెనీలకు రాయితీలు యిస్తున్నారా అని అడిగారు. స్పెసిఫిక్‌గా యిది సిక్ ఇండస్ట్రీ కనుక రాయితీలు కావాలని అప్లికేషన్ పెట్టుకున్నారు. అధ్యక్షా, ఇప్పుడే వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం నిన్న, మొన్నటి వరకూ వసూలు అయిన మొత్తం 25 లక్షల 24 వేల 141 రూపాయలు. మిగిలింది ఇన్‌స్టాల్‌మెంట్స్ యిస్తారా అని అడిగారు. వారు అడిగింది పెండింగులో వుంది. ఇంకా గ్రాంటు చేయలేదు. కరెంటు విషయం కోర్టులో పెండింగ్‌లో వుంది. కోర్టు డైరక్షన్ ప్రకారం కనెక్ట్ చేశాము కాని డెసిషన్‌కు వ్యతిరేకంగా కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :- ఎ. పి. కార్బైడ్స్ దాదాపు 45 లక్షలు గవర్నమెంటుకు కట్టవలసి వుంది. మూడు సంవత్సరాల నుండి రిటరన్స్ ఫయిల్ చేయలేదు. ప్రజల

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

ముందుకు వెళ్లి మేము న్యాయపులం. ప్రజాస్వామ్యం మీద మాకు నమ్మకం వుంది అని చెప్పి యిలా ప్రజలను పెడదారి పట్టించి, ప్రజల డబ్బును యిలా దుర్వినియోగం చేస్తున్నప్పుడు రిజిస్ట్రేషన్ ఎందుకు కాన్సిల్ చేయలేదు ? ఏమి చర్య తీసుకున్నారు ?

SRI N. BHASKARA RAO :- It is quasi-judicial function. They are quasi judicial functions. Penalties to be levied will be examined and considered by assessing authority. Even the Minister cannot directly interfere in such matters, because authority empowered is different.

డి. సి. కి ఫలానా పవర్స్ వుంటే వారే ఎగ్జామిన్ చేయాలి. ఏ. సి. కి ఫలానా పవర్స్ వుంటే ఏ. సి. యే ఎగ్జామిన్ చేయాలి, అలాంటి పవర్స్ యాక్టు ప్రకారం యిచ్చారు.

But assessments are still pending of this company.

శ్రీ టి. బుచ్చయ్య చౌదరి :- మూడు సంవత్సరాల నుండి ఎందుకు చూడ లేదు ? దానికి బాధ్యులైన అధికారులపై ఎందుకు చర్య తీసుకోలేదు ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- చర్య తీసుకోవడం జరిగింది, సస్పెండ్ చేశామని చెప్పాను.

శ్రీ వి. రామభూపాల చౌదరి :- సుధీకర్ రెడ్డి, జార్జిరెడ్డి అనేవారు రాజ శేఖర రెడ్డిగారి సోదరులు అవునా. కాదా ?

( ఇంటరప్షన్స్ )

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, అనేకసార్లు ఈ సభలో ముఖ్యమంత్రి అల్లుడు అనే ప్రస్తావన రాగానే అధికారపక్ష సభ్యులు అలా ప్రస్తావించటానికి వీలులేదని ఎదుర్కొన్నారు. ఈ రోజు వారు రాజశేఖరరెడ్డిగారి సోదరులు అవునా కాదా అని ప్రశ్నిస్తున్నారు.... ఇంటరప్షన్స్....

శ్రీ వసంత నాగేశ్వరరావు :- మూడు సంవత్సరాలు రిటరన్స్ ఫయిల్ చేయని ఈ విషయాన్ని లోకాయుక్తకు అప్పగించటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా ? లేక పోతే ఇక్కడ ఒక గంట చర్చకు అవకాశం ఇవ్వండి లోకాయుక్తకు రిఫర్ చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- వారిబంధువులా, సోదరులా అనేది అఫిషియల్ ఇన్ఫర్మేషన్ నా వద్ద లేదు. సభ్యులు చెబుతున్నారు కనుక ఐ టేక్ నోట్ ఆఫ్ ఇట్.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- మంత్రిగారి దగ్గర వున్న ఇన్ఫర్మేషన్ వారు ఇవ్వాలి కాని మంత్రిగారిని వారి అల్లుళ్లా, కొడుకులా, అని ప్రశ్నించటానికి వీలులేదు, వారు సమాధానం చెప్పటానికి వీల్లేదు....

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

MR. SPEAKER : It is not relevant also.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- సుధీకర్ రెడ్డి, జార్జిరెడ్డి రాజశేఖరరెడ్డిగారి స్వంత తమ్ముళ్లు. కుటుంబ సభ్యులు. అవిభక్త కుటుంబం అది. నేను ఛాలెంజికి సిద్ధపడతాను. 3 సంవత్సరాల నుండి రిటరన్స్ ఫయిల్ చేయకుండా ఎలక్ట్రిసిటి బిల్స్ చెల్లించవలసింది అక్రమ సంపాదన చేస్తున్నారు అనేది నిర్వివాదాంశము. ఈ కేసును లోకాయుక్తకు అప్పగిస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- నాకు తెలిసినంతవరకూ. నాకు లా తెలిసినంత వరకూ లోకాయుక్త పరిధికి మంత్రులు, శాసనసభ్యులు, సెక్రటరీలు అలాంటి వారు బొరబాట్లు చేస్తే వస్తారు. మాజీ మంత్రులు, ఎవరు ఆరు సంవత్సరాలు మంత్రిగా వుంటారో వారు వస్తారు. ఇట్ ఈజ్ సబ్జెక్టు టు కరెక్షన్, గంట చర్చించాలంటే నాకు అభ్యంతరం లేదు. లోకాయుక్తకు రిఫర్ చేయాలంటే ఆ విషయం గురించి ఆఫీసర్స్‌లో ఆలోచించాలి. లా డిపార్టుమెంటుతో చర్చించాలి.

శ్రీ ఎమ్. సంజీవరెడ్డి (నంద్యాల) :- మూడు సంవత్సరాల నుండి చెల్లించలేదు, డిలే చేశారు కనుక పెనాల్టి వేస్తున్నారా ?

SRI P. RAMACHANDRA REDDY : Most propably this may be A. P. I. D. C. joint venture 51% of A. P. I. D. C. share are there. It is a company. Original owner was different. It is under company's law. Company properties are responsible. Rajasekhara Reddy may be a Member or P. C. C. President is irrelevant. Let us not go on that. Let us stop it. It is a company. Company's properties are there which is responsible for payment. It is almost a Government company with major shares. Let us not waste time on that. Let us stop at that.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ఎ. పి. కార్బైడ్స్ 45 లక్షల సేల్స్ టాక్స్ కట్టకుండా, రిటరన్స్ ఫయిల్ చేయకుండా వున్న పరిస్థితి వుందంటే ఎంతో అండ వెనక వుంటే కాని అది సాధ్యం కాదు. దాని వెనుక బలీయమైన శక్తులు వుండి యీ కార్యక్రమం జరిపించాయి. : : ఇంటరప్షన్స్ : :

దీనిపై ఒక గంట చర్చకు అనుమతి యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మీరు నోటీసు యివ్వండి.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :- ఈ ఇండస్ట్రీ ఎప్పుడు పెట్టారు ? ఫస్ట్ ఓనర్స్ ఎవరు ? తరువాత కొత్త డైరెక్టర్ ఎప్పుడు వచ్చారు ? సిక్ ఇండస్ట్రీగా ఎప్పుడు డిక్లేర్ చేశారు .... ఇంటరప్షన్స్ :

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

శ్రీ టి శీతారాం :- అధ్యక్షా, 329 క్రింద నోటీసు యిచ్చిన సభ్యులు....

(interruptions)

శ్రీ కె. నాగార్జునరెడ్డి :- అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చి....

మిస్టర్ స్పీకర్ :- గంట చర్చ జరిగినప్పుడు మీరు మాట్లాడవచ్చు.

SRI N. BHASKARA RAO : I will clarify the position. Since the hon'ble Speaker has already given time for one hour discussion I will get all the information from the inception of the company.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- పేర్లు యిచ్చిన వారికి అవకాశం యిస్తున్నామంటుంటే యిప్పుడు మాట్లాడిన వారి పేర్లు ఎక్కడ వున్నాయి. ఎజెండాలో అయిదు పేర్లే వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- రూల్ ప్రకారం అయిదు పేర్లే వ్రాస్తాము. మిగిలిన పేర్లు నా వద్ద వున్నాయి. అందులో మీ పేరు లేదు. గంట చర్చ జరిగినప్పుడు మీరు మాట్లాడవచ్చు. డోంట్ ప్రొలాంగ్ ఇట్.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- నేను అడిగిన దానికి తరువాత సమాధానం చెప్పమనండి మంత్రిగారిని. వన్ అవర్ డిస్కషన్ సందర్భముతో సమాధానం చెప్పవచ్చు.

మిస్టరు స్పీకరు :- మీకు టైము యిస్తే మిగతా వారికి టైము యివ్వవద్దా, అదేమిటి ?

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- వారికి యిచ్చారుగదా.

మిస్టరు స్పీకరు :- వారు సిగ్నెటరీస్. నో ప్లీజ్, దయచేసి కూర్చోండి.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- ఎందుకు ? గంట సేపు ఎలా చేసిన తరువాత నాకు ఎందుకు అవకాశం యివ్వరు ?

MR. SPEAKER : I am very sorry. You must follow the procedure. Only signatories are allowed. That is all.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- సిగ్నెటరీస్ ఎవరు ?

MR. SPEAKER : I know who are the signatories. You cannot question me.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- There are only five signatories.

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

ఎక్కడ వుంది.

మిస్టరు స్పీకరు :- ఉంది.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- ఎవరు మాట్లాడితే వారి పేరు వ్రాసుకుంటారు.

MR. SPEAKER : Nothing doing. Please sit down. No please. You are not the signatory. I am very sorry.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- మీరు ఎలా చేశారు. అది సిక్ ఇండస్ట్రియా కాదా. అది క్లారిఫికేషను యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- మీకు టైము యిస్తే అందరికి యివ్వాలి, అది సాధ్యం కాదు. దయచేసి కూర్చోండి.

SRI K. NAGARJUNA REDDY: Have you given me permission or not ?

మిస్టరు స్పీకరు :- ఇస్తే తీసుకోడానికి నాకు అధికారం వుంది.

How can you question me.

యిచ్చిన తరువాత విత్‌డ్రా చేసుకోవచ్చు, ఆ అధికారం నాకు వుంది. పర్మిషను యివ్వడానికి అధికారం వుంది తీసుకోడానికి అధికారం వుంది. వారంతా సిగ్నేటరీస్, మీరు నోటీసు యివ్వండి, మీకు యిస్తాను. They are signatories.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- నో నో.

మిస్టరు స్పీకరు :- నో నో అని మీరు చెబితే ఎట్లా ?

You must follow the procedure.

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, మీరు వారికి పర్మిషను యిచ్చారు.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- ఇక్కడ 5 పేర్లు వ్రాశారు. తరువాత వారివి వ్రాసుకున్నారు కాదు....

మిస్టరు స్పీకరు :- కాదంటే, మీకు తెలియదు బహుశః తెలుసుకోకుండా మాట్లాడకండి. బి. ఎ. సి. లో ఒప్పుకున్నాము. ఎంత మంది యిచ్చినా కాల్ఎటెన్షన్‌లో 5 పేర్లు వ్రాస్తాము, చెప్పాము, దాని ప్రకారం షాలో అవుతున్నాము. మిగతా వారికి క్లారిఫికేషన్సుకు అవకాశం యిస్తామని చెప్పాము. మీరు సిగ్నేటరీ కాదు, మీరు ఎలా వస్తారు ? యు

You are not the signatory.

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limited.

అందుచేత మాట్లాడకూడదు. ప్రొసీజరు ఫాలో కండి.

( ఇంటరప్షన్స్ )

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, నేను పర్సనల్ ఎక్స్‌ప్లేనేషను యిచ్చుకోవాలి.

మిస్టరు స్పీకరు :- Nothing is said against you.

కావాలంటే ప్రొసీడింగ్స్ చూడండి. If you still feel, I will give an opportunity for a personal explanation.

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- రాజశేఖరరెడ్డి గారి పేరు వచ్చిందా లేదా ?

మిస్టరు స్పీకరు :- అయన తమ్ముళ్లు డైరెక్టర్స్ కాదా అని అడిగారు.

Even then I said it is irrelevant. What is it?

దయచేసి కూర్చోండి. మీరు ప్రొసీడింగ్స్ చూడండి.

If you still feel that you require an opportunity for personal explanation, I will give.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్ :- రాజశేఖర రెడ్డిగారు, What had happened.

మీరు చూడండి. If you still feel the necessity for a personal explanation

నాకు నోటీసు యివ్వండి. ఇస్తాను.

SRI A. MADAN MOHAN : Speaker Sir, what is your ruling?

మిస్టర్ స్పీకర్ :- మీరు ఆ ప్రొసీడింగ్స్ చూడండి. ఆ ప్రొసీడింగ్స్ చూచిన తరువాత మీరు పర్సనల్ ఎక్స్‌ప్లేనేషను యిచ్చుకోవలసిన అవసరం వుందను కుంటే నాకు నోటీసు యివ్వండి. ఇస్తాను తప్పకుండా.

SRI A. MADAN MOHAN : There are many Members who are saying that his name has been mentioned.

MR. SPEAKER : In what connection.

ఇష్యూ ఏమంటే. యిద్దరు డైరక్టర్లు వున్నారు. వారి తమ్ముళ్లా అని అడిగారు.

Then I held that it is irrelevant.

అదికూడ వారు చెప్పలేదు. తమ్ముళ్లా కాదా వారు చెప్పలేదు. మీరు ప్రొసీడింగ్స్

చూడండి, Proceedings are there. If you feel you want to give personal explanation...

కావాలంటే నోటీసు యివ్వండి. ఇస్తాను, తప్పు ఏమీ లేదు.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- అట్లా కాదు.

మిస్టర్ స్పీకర్ :- అట్లా కాదంటారేమిటి, దట్ యీజ్ ది ప్రొసీజరు. కాదంటే ఎట్లా ? మీరు చూచి పర్సనల్ ఎక్స్‌ప్లెనేషను యిచ్చుకోవలసిన అవసరం వుందనుకుంటే నోటీసు యివ్వండి, యిస్తాను అని చెప్పాను గదా.

I promise to give you an opportunity if you feel for a personal explanation.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- హౌస్‌లో ఏమి జరిగిందనేది, మా బ్రదర్స్ పేర్లు వచ్చాయనే విషయం మెంబర్సు నాతో చెప్పడం జరిగింది.

Unfortunately at that time I was not in the House.

దాని తరువాత మీరు వచ్చిన విషయం వాస్తవమే అన్నారు. అంతవరకు అది వాస్తవం అయినందు పర్సనల్ క్లారిఫికేషను యివ్వాలి. ఎంటైర్ ఎపిసోడ్ మీద యిచ్చుకోవడం యీ రోజు సరిగా అవసరం అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఎపిసోడ్‌లో సంబంధంలేదు. ది ఓన్లి యాస్పెక్ట్ ఏమంటే, ఆ యిద్దరు డైరక్టర్సు మీ బ్రదర్స్ అవునా కాదా అనేది వచ్చింది, మీరు అవును కాదు అనేది యిచ్చుకోవాలి గాని అంతకంటే ఏమీ లేదు. మిగరాది మీకు సంబంధం లేదు.

డా. వై ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, దయచేసి తప్పుగా అర్థం చేసుకోకండి. మా బ్రదర్స్‌కు సంబంధించిన సమస్య అనేది వచ్చింది.

Somehow or the other it has come up.

అది నేను రికార్డు అంతా పెరూజ్ చేసి పర్సనల్ ఎక్స్‌ప్లెనేషను యివ్వడం అవసరమా లేదా అనే దానిగురించి రేపో ఎల్లుండో మాట్లాడితే దానికి డామేజ్ జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :- పర్సనల్ ఎక్స్‌ప్లెనేషను అవసరం లేదు.

Nothing is said against you.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :, ఎప్పుడైతే పర్సనల్ ఎక్స్‌ప్లెనేషను యిచ్చుకోవాలనుకుంటున్నానో

I may be allowed to give that personal explanation right now.

మిస్టర్ స్పీకర్ :- ఏమి జరిగిందో మీకు తెలియకుండా ఏమి ఎక్స్‌ప్లెనేషను యిస్తారు ?

re : Irregularities in submitting Annual Returns by the management of Andhra Pradesh Carbides Limi-ed.

You must go through it,

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- వారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :- వారెవరు చెప్పడానికి ? You must go through it. ఇప్పుడు యివ్వను. ఏమి జరిగిందో మీకు తెలియదు. దేనిమీద యిస్తారు ఎక్స్ప్లేనేషను?

డా వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- నేను విన్నాను.

మిస్టరు స్పీకరు :- ఏమి విన్నారు. I request you to go through the proceedings and if you still feel like offering personal explanation you can offer it. You give notice. I will give a chance. యిస్తానని చెప్పానుగదా. Not, now.

You go through it. In fact, it does not require any personal explanation from you.

శ్రీ ఎ. మదన్ మోహన్ :- అధ్యక్షా. నేను ఏమంటున్నానంటే.

Unfortunately I was not in the House.

వచ్చిన తరువాత మాకు వచ్చిన సమాచారం ఏమంటే ఒక గౌరవసభ్యులు దీనిలో రాజశేఖరరెడ్డిగారి అదృశ్య హస్తం వుందా లేక వున్నట్లుగా వుందని అన్నారని విన్నాము.

మిస్టరు స్పీకరు :- అన లేదు. నో. ఎవరైనా పెద్ద రాజకీయ వేత్త, పెద్దవారి హస్తం వుందా అన్నారు గాని పేరు పెట్టలేదు. ఎందుకు లేనిపోనివి ఎటిర్బ్యూట్ చేసుకుంటారు? పుచ్చకాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం మీకు ఎందుకు ?

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఆ గుమ్మడికాయల దొంగ ఎవరు ఏమిటీ అనేది చెప్పాలి,

By name it has been mentioned in this House.

(interruptions)

SRI A. MADAN MOHAN: Are you prepared to expunge. Suppose it is said...

రేపు ప్రొద్దున పత్రికలలో వచ్చిన తరువాత ఎల్లుండి ఎక్స్ప్లేనేషను అంటే దానికి ఏమి ఎఫెక్ట్ వుంటుంది ? పర్సనల్ ఎక్స్ప్లేనేషనుకు అవకాశం యివ్వండి,

MR. SPEAKER If you feel for a Personal explanation I will give a chance. You give notice.

శ్రీ ఎ. మదన్ మోహన్ :- ఈ మాట ఏదైతే రాజశేఖర రెడ్డిగారి అదృశ్య హస్తం వుందని చెప్పారో....

మిస్టర్ స్పీకర్ :. అదృశ్య హస్తం వుందని చెప్పలేదు. పేర్లు ఎవరివి అన్నారు. వారి తమ్ముళ్లవా అని అడిగారు. అది అఫిషియల్‌గా యిప్పర్మేషను లేదని మంత్రిగారు అన్నారు. ఇది రికార్డు కాదని నేను చెప్పాను. That is why you give a notice on what points you want to explain

SRI A. MADAN MOHAN· Till such time you hear the taperecorder, you ask the Press not to quote anything about it.

MR. SPEAKER: If there is something objectionable, then I can say.

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె. నాగార్జున రెడ్డి :- ముఖ్యమంత్రిగారి అల్లుడు గారి మీద వచ్చినప్పుడు క్లారిఫికేషను యివ్వడానికి దమ్ములేకపోయింది.

( ఇంటరప్షన్స్ )

re : Non-reaching of benefits of the subsidy given under D. R. D. A. loans to the real beneficiaries.

(పంచాయతీరాజ్ శాఖ మంత్రి) శ్రీ కె. రామచంద్రరావు :- సన్నకారు రైతులు పేద రైతులు వ్యవసాయ వ్యవసాయేతర ఖారీలు పేద వర్గాలకు చెందిన గ్రామీణ చేతి వృత్తుల వారు చేసిన పెట్టుబడి వ్యయాలపై జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీలు సబ్సిడీ యిస్తాయి. సన్నకారు రైతులకు 25 శాతం చొప్పున ఇతర పేద వర్గాల వారికి 33⅓ శాతం చొప్పున సబ్సిడీ సమకూరుస్తాయి. అయితే గిరిజనులకు సామాజిక వనులకు 50 శాతం సబ్సిడీ ఏర్పాటు చేస్తాయి. ఈ రేట్లు ఒక్కొక్కరికి ఇచ్చే సబ్సిడీ రూ. 3,000 ల నుండి రూ. 5.000 ల వరకు గరిష్ట పరిమితికి లోబడి ఉంటాయి....

(interruptions)

(పలువురు ప్రతిపక్ష సభ్యులు మంత్రిగారు స్టేట్‌మెంటు చదవడానికి వీలులేదని బల్లలు గుద్దుతూ ఆటంకం కల్గించిరి )

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, మాకు మంత్రిగారు స్టేటుమెంటు వినపడడంలేదు.

(interruptions)

MR. SPEAKER: I adjourned the House to meet again at 8-30 A.M. to-morrow.

(The House then adjourned to meet again at 8-30 A. M. on Thursday the 22 nd March, 1984)